16-09Pg1exHMNWJQEKV.qxd:16-09Pg1exHMNWJQEKV.qxd 1/1/02 7:34 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
16-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 226 పేజీలు: 16 వెల: 6.50

భారీ ఎన్‌కౌంటర్: మావోయిస్టు అగ్రనేత సహా ముగ్గురు హతం 2లో

సుంకాలు పెంచితే అమెరికాపై ప్రతిచర్య: చైనా 5లో

# యూరియాతో కేన్సర్



## రైతుల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేయండి

విజన్ డాక్యుమెంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్

సరైన వ్యక్తి సరైన చోట ఉండేలా నియామకాలు

2029కి రూ.29లక్షల జిఎస్డీపి లక్ష్యం

తలసరి ఆదాయం రూ.4.67లక్షలు పైనే

రెండురోజుల కలెక్టర్ల సదస్సు ప్రారంభ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ-2047 స్వర్ణాంధ్ర విజన్ అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్‌ను కూడా అగ్రస్థానానికి నిలిపేందుకు పాలనా యంత్రాంగం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే సేవలన్నింటిలోనూ సంతృప్తి స్థాయే కొలమానం అవుతుందని తేల్చిచెప్పారు.కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది..సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగు తున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, కెబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్ర స్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగు >>2



## వక్ఫ్ సవరణలపై పూర్తి స్టే ఇవ్వలేం

●కొన్ని నిబంధనలకే వర్తింపు ●ఐదేళ్లు ఇస్లామ్‌ను అనుసరించాలనే నిబంధన సహా స్టేలో పలు అంశాలు ● వక్ఫ్ మండళ్లలో ముస్లిమేతరుల సంఖ్య 3కు తగ్గింపు: సుప్రీం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశవ్యాప్త ఆందోళనలకు కారణమైన వక్ఫ్ చట్టం అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రాజ్యాంగబద్ధత ఉన్నందున మొత్తం చట్టంపై స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. అయితే వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనల అమలుపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌ను రూపొందించగలరనే నిబంధన కూడా స్టే ఇచ్చిన జాబితాలో ఉంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు సోమవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. వక్ఫ్ చట్టంలోని అన్ని సెక్షన్లను సవాలు చేస్తూ దాఖలైన ప్రాథమిక అభియోగాలపై తాము >>2



పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్

రూ.10లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం

క్షేత్రస్థాయిలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## ప్రతి మంగళవారం 'ఇండస్ట్రీ డే'

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్ డే లాగానే ప్రతి మంగళవారం ఇండస్ట్రీడే కార్యక్రమం నిర్వహించాలని పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పారిశ్రామిక రంగానికి సంబంధించి ఆయన సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర జీఎస్డీపీలో 44 శాతం వాటా పారిశ్రామిక రంగమే అందిస్తోందన్నారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలతో జిల్లా కలెక్టర్లు స్వయంగా సంప్రదింపులు జరిపి క్షేత్ర స్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ విషయంలో జిల్లా కలెక్టర్లు సంక్లిష్టంగా కాకుండా కొంత సరళీకృతంగా పనిచేయాలన్నారు. జిల్లా ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేవి ఎంఎస్ఎంఈలేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక జూన్ 2024నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.10,06,799 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి 122ప్రాజెక్టులకుప్రభుత్వం అనుమతులిచ్చిందని వెల్లడించారు.

## లిక్కర్ స్కాంలో మరో అనుబంధ ఛార్జిషీటు

చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్, నవీన్ కృష్ణ ప్రమేయంపై అభియోగాలు దాఖలు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మరో అనుబంధ అభియోగపత్రాన్ని సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేశారు. ముడుపుల రవాణాలో కీలకంగా వ్యవహరించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అతని మిత్రుడు వెంకటేశ్‌నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణ ప్రమేయంపై ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచినట్లు సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు రెండో అనుబంధ అభియోగపత్రాన్ని సిట్ దాఖలు చేసింది. జగన్‌కు అత్యంత సన్నిహితుడు మద్యం కేసులో 38వ నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, 34వ నిందితుడిగా ఉన్న అతని స్నేహితుడు వెంకటేశ్‌నాయుడు, 35వ నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి ప్రధాన అనుచరుడు బాలాజీకుమార్ యాదవ్, 36వ నింది తుడిగా ఉన్న వ్యక్తిగత సహాయకుడు నవీన్‌కృష్ణల ప్రమేయం, పాత్రపై దర్యాప్తులో వెల్లడైన అంశాల్ని తాజా అభియోగపత్రంలో పూర్తి వివరాలతో పొందుపరిచినట్లు సమాచారం.మద్యం సరఫరా కంపెనీల నుంచి తీసుకున్న ముడుపుల సొమ్ములో కొంత మొత్తాన్ని గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించినట్లు సిట్ దర్యాప్తులో తేల్చింది. ముడుపుల సొమ్ము తరలింపు, కలెక్షన్ పాయింట్‌లకు చేరవేయడంలో చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేశ్‌నాయుడు కీలకంగా ఉన్నట్లు, బాలాజీ, నవీన్‌కృష్ణలు వారికి సహకరించినట్లు సిట్ గుర్తించింది. దీని కోసం తుడా వాహనాలు వినియోగించినట్లు తేల్చింది. ఈ సమాచారంతో పాటు ఆ నిధులు ఎవరెవరికి చేర్చారో ఈ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు సమాచారం. కాల్ డీటెయిల్ రికార్డులు, సెల్ టవర్ లొకేషన్లు, టవర్ డంప్‌లు, డివైస్ యాక్టివిటీ, టోల్ ప్లాజాల దగ్గర వాహనాల కదలికల సమాచారం, ఫోరెన్సిక్ నివేదికల్ని ఈ అభియోగపత్రంతో పాటు కోర్టుకు సమర్పించినట్లు తెలుస్తోంది. మద్యం ముడుపుల ద్వారా కొల్లగొట్టిన నల్లధనంలో కొంత మొత్తాన్ని వైట్‌లోకి మార్చుకునేందుకు చెవిరెడ్డి తన బినామీల పేరిట పలుడొల్ల కంపెనీలు ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున భూముల లావాదేవీల నిర్వహించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. తిరుపతి జిల్లా >>2

## మహిళా సాధికారతతోనే దేశ పురోభివృద్ధి

సదస్సు తీర్మానాలు కొత్త ఆత్మవిశ్వాసానికి శ్రీకారం

మహిళలకు డిజిటల్ విద్యను ప్రోత్సహించాలి

జాతీయ మహిళా సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



సోమవారం మహిళా సదస్సులో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**తిరుపతిరూరల్,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** మహిళా సాధికారతతోనే దేశ పురోభివృద్ధి సుసాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తొలి మహిళా సాధికారతపై పార్లమెంట్, శాసనసభ కమిటీల జాతీయ సదస్సు విజయవంతంగా పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేసారు. మహిళా సాధికారత సదస్సులో చేసిన తీర్మానాలు కొత్త ఆత్మ విశ్వసానికి శ్రీకారం చుట్టాయన్నారు. మహిళల సమాన హక్కులు, రాజకీయాలలో మరింత ప్రాతినిధ్యం విద్య, ఉపాధి, ఆర్థిక రంగాలలో అవకాశాలు, సురక్షిత సమాజ నిర్మాణం, ఇవన్నీ కేవలం నినాదాలు కావని, మనం సాధించాల్సిన లక్ష్యాలని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళా సాధికారతకు పునాది వేసిన దార్శనికులు అల్లూరి సీతారామరాజు అని, ఆ దారిలో ముందుకు బలపరిచిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని తెలిపారు. మహిళా శక్తి మనకు ప్రగతిశక్తి అని, ఆ శక్తిని సద్వినియోగం చేసుకున్న దిశలో వినియోగించకలిగితే మన దేశం మరింత బలపడుతుందన్నారు. ఈ సదస్సులో తీసుకున్న ఆలోచనలు, తీర్మానాలు కేవలం కాగితాలలోనే కాకుండా ప్రజల జీవితాలలో మార్పులు తీసుకురావటానికి ఉపయోగపడాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా మనం కేవలం హాజరుకావడం కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించే మార్గాలను కనుగొని, వాటటిని అమలు చేయడమే ప్రధాన బాధ్యత ఉండాలన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కావాలంటే మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమగ్ర భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు. చంద్రయాన్-3లో మహిళా శాస్త్రవేత్తల విజయాలు, ఎన్‌డిఎలో 17 మహిళా కెడెట్స్ తొలిసారిగా పట్టభద్రులుగా అవతరించడం, చెనాబ్ వంతెన ప్రాజెక్టు ప్రొఫెసర్ జి.మాధవీలత 17వ సంవత్సరాల కృషి అని గుర్తు చేసారు. మహిళా సాధికారతపై శాసనసభ కమిటీ స్థాపన >>2



## గజపతినగరంలో రోడ్డెక్కిన రైతులు

యూరియా కోసం ఆందోళన

పోలీసులు రంగప్రవేశం

**గజపతినగరం (విజయనగరం జిల్లా), సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లాలోని గజపతినగరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యూరియా తమకు కావలసిన వారికి మాత్రమే అందజేస్తున్నారన్న ఆరోపణల నడుమ రైతులు ఆందోళనకు దిగారు. అప్పటివరకు యూరియా కోసం అధికారులు అందజేసిన స్లిప్పులతో భారీగా క్యూ కట్టిన రైతులు, ఒక్కసారిగా కట్లు తెంచుకు వచ్చి ఆగ్రహంతో కార్యాలయంలో ప్రవేశించి అధికారులతో తీవ్ర వాగ్వివాదంకు దిగారు. అనంతరం జాతీయ రహదారి రోడ్డుపై అడ్డంగా ట్రాక్టర్లు పెట్టి ఆందోళనకు దిగారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడం >>2

## కొత్త ఆరోగ్య బీమా అదనంగా 185 వైద్యసేవలు



ప్రభుత్వాసుపత్రుల ద్వారా మొత్తం 324 అదనపు సేవలు

3257కు పెరిగిన మొత్తం సేవలు

197 సేవలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చెల్లింపులు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన మిశ్రమ(హైబ్రిడ్) విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం అమల్లో ప్రభుత్వాసుపత్రుల పాత్రను పెంచారు. ఈ దిశగా 155 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ప్రభుత్వాసుపత్రులకు ప్రస్తుతం రిజర్వ్ చేసిన 169 రకాల సేవలతో నూతన విధానంలో మొత్తం 324 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రజలకు లభిస్తాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్లుల సదస్సులో ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అందించబడుతూ అత్యంత అరుదుగా లబ్ధిదారులు వాడుకుంటున్న 197 రకాల వైద్యసేవలకు ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలందించబడతాయి. ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్యసేవ కింద లబ్ధిదారులకు ఉచితంగా అందించబడుతున్న వైద్యసేవలు, కొత్త మిశ్రమ(హైబ్రిడ్) విధానం కింద వాటిని క్రమబద్ధీకరించిన వైనాన్ని వైద్యారోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ సమీక్షించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రజలకు అందించబడే వైద్యసేవలను పెంచిచూపటానికి, చికిత్సలో సారూప్యతతో పాటు ఒకేరకం ప్యాకేజీ విలువ కలిగిన పలురకాల వైద్యసేవలను విడివిడిగా చూపటంతో మొత్తం సేవల సంఖ్య 3,257 కు పెరిగినట్లు అధికారులు వివరించారు. అటువంటి సారూప్యత కలిగిన సేవలను వివిధ విస్తృత కేటగిరీలుగా వర్గీకరించటంతో సేవల సంఖ్య 186 మేరకు తగ్గినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రులకు కేటాయించిన 324 సేవలు, అరుదుగా వాడుకోబడుతున్న 197 సేవలు మినహాయించగా మిగిలిన 2,736 సేవలను 2,550 సేవలుగా క్రమబద్ధీకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ 2,550 సేవలకు నూతన పథకం అమలుకు ఎంపిక కానున్న ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు జరుగుతాయి. ఈ రీతిన ప్రస్తుతం ప్రజలకు అందించబడుతున్న 3,257 వైద్య సేవలను నూతన బీమా పథకంలో లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.ఆరోగ్య శ్రీ పథకంలో అందించబడిన వైద్యసేవల సంఖ్యను ఎక్కువగా చేసి చూపటానికి గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని వైద్యులు మంత్రికి వివరించారు. డెంగీ,టైఫాయిడ్ మరియు పారా టైఫాయిడ్ జ్వరాల చికిత్స విధానం మరియు ప్యాకేజీ విలువలు ఒకటే అయినా గత ప్రభుత్వం వాటిని విడివిడిగా చూపించింది. దీనికి బదులుగా వాటిని జ్వరాలు అన్న కేటగిరీలో చేర్చడం జరిగింది. >>2

## విజయవాడలో పెరుగుతున్న డయేరియా

350 దాటిన బాధితులు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ లోని కొత్త రాజరాజేశ్వరీపేటలో డయేరియా కేసులు పెరుగుతుండటం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. గత కొన్ని రోజులు నుంచి ఈ వ్యాధి కేసులు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం భాధితుల సంఖ్య 350 దాటింది. అయితే,గత రాత్రి మరో 15 మంది డయేరియా లక్షణాలతో ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తుంది. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో,వారిని వెంటనే ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. ప్రస్తుతం వివిధ ఆస్పత్రుల్లో డయేరియాతో భాధపడుతున్న రోగులు ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. న్యూ రాజరాజేశ్వరీపేటలో కొత్తగా డయేరియా కేసులు నమోదయ్యాయి. డయేరియా భాధితులు నివాసం ఉండే ప్రాంతం >>2

## మెగా డిఎస్సీ తుది జాబితా

భర్తీగాని 406 ఖాళీలు

సెకండ్ లిస్ట్ ఉండదన్న అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితాను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. ఎంపికైన వారి వివరాలను మెగా డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక జాబితాను జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లోనూ అందుబాటులో ఉంచనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటనను ఏప్రిల్ 20న విడుదల చేసింది. 3,36,300 మంది అభ్యర్థులు 5,77,675 ధరఖాస్తులను సమర్పించారు. జూన్ 6 నుంచి జులై 2 వరకు రెండు విడతలుగా ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు. జులై 5న ప్రాథమిక కీ, ఆగస్టు 1న తుది కీ విడుదల చేశారు. టెట్‌కు 20% వెయిటేజీ ఇచ్చారు. ఏడు విడతలుగా అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనను అధికారులు పూర్తి చేశారు.ఎంతో పారదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను కేవలం 150రోజుల్లో పూర్తిచేసి, సెలెక్టెడ్ అభ్యర్థుల తుది జాబితాను నేను జారీ చేయడం జరిగిందని రాష్ట్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర >>2



సోమవారం తిరుమలకు విచ్చేసిన గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్

# శ్రీవారి సేవకు గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,సెప్టెంబరు 15(ప్రభాతవార్తప్రతినిధి):** తిరుపతిపర్యటన ముగించుకుని సోమవారం సాయంత్రం రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తిరుమలకు చేరుకున్నారు. రచన విశ్రాంతి భవనం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# మహిళా సాధికారతతోనే దేశ పురోభివృద్ధి

>> మహిళా సాధికారతపై శాసనసభ కమిటీ స్థాపన 1987లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభమైందని భారత పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ ద్వైవర్షిక సదస్సులో పురందేశ్వరి తెలిపారు. 1997లో మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీ స్థాపనైంది. కీలకమైన లక్ష్యంతో ఏసికోకిత వచ్చిందన్నారు. డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా భారతదేశం యొక్క డిజిటల్ పరివర్తన కోసం కృషి చేస్తూ, ఆర్థిక వృద్ధి, పాలన, ఉపాధిని పునర్నిర్మించడానికి ఈ చొరవలను భాగస్వామ్యం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు డిజిటల్ విద్యను ప్రోత్సహించడం ద్వారా డిజిటల్ అంతరాన్ని తగ్గించి, డిజిటల్ ప్రదేశంలో సమానత్వం వైపు ముందుకు వెళ్లేలా చేస్తామన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మహిళలలో గణితంను ప్రోత్సహించడానికి, సైబర్ నేరాలు, మోసాలు గురించి మహిళలలో అవగాహన కల్పిస్తామన్నారు. సమాజంలో ముఖ్య పాత్రధారులు మహిళలే అని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తెలిపారు. ఉపనిషత్తులు, పురాణాలు, మైత్రేయి గారి వంటి ప్రాచీన తత్వజ్ఞానుల శిక్షణల ఆధారంగా మహిళా సాధికారతపై ఇచ్చిన ప్రసంగాలను ప్రశంసించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా రిమోట్ ద్వారా అభినందనలతో భారతదేశంలో లింగ సమానతా ర్యాంక్, మెరుగుదల అవసరం ఉందన్నారు. 1997 ఏప్రిల్ 29న 11వ లోకసభలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కమిటీ దేశంలో మహిళా సాధికారత ఇక ప్రధాన మైలురాయిగా నిలిచిందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాంలో మరో అనుబంధ ఛార్జిషీటు

>> గూడూరు సమీపంలో 6 కోట్ల రూపాయలు నగదు రూపంలో వెల్లించి 260 ఎకరాల భూమి కొనుగోలు చేసి రెండు నెలల్లోనే దాన్ని 26 కోట్లకు విక్రయించి, ఆ సొమ్ముతో వైట్‌గా మార్చుకున్నట్లు సిట్ గుర్తించింది. తిరుచానూరులో ఆలయ ప్రధాన అర్చకుడి భార్య పేరిట ఉన్న 2.93 ఎకరాల భూమిని నల్లధనంతో కొనుగోలు చేసేందుకు 8 బినామీ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది. మద్యం ముడుపుల సొత్తుతో టాంజానియాలో ఇనుప ఖనిజ కర్మాగారం నిర్మాణానికి చెవిరెడ్డి యత్నించినట్లు తేలింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, వెంకటేశ్‌నాయుడు ఈ ఏడాది జనవరిలో ఆ దేశానికి వెళ్లినట్లు సిట్ గుర్తించింది. తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో ఏర్పాటు చేసుకున్న మద్యం ముడుపుల డెన్‌కు హ్యాండ్లర్‌గా వ్యవహరించిన ప్రజోయ్ ప్రకాశ్‌తో చెవిరెడ్డి భేటీ అయినట్లు సిట్‌కు ఆధారాలు లభ్యమయ్యాయి. గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో గరికపాడు చెక్‌పోస్టు వద్ద పట్టుబడ్డ 8 కోట్ల 94 లక్షల మద్యం ముడుపుల సొమ్ముతో చెవిరెడ్డికి ఉన్న సంబంధాల గుట్టును సిట్ రట్టు చేసింది. ఈ వివరాలన్నీ సమగ్రంగా తాజా అభియోగపత్రంలో పొందుపరిచినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ జులై 19న ప్రధాన అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఆగస్టు 11న మొదటి అనుబంధ అభియోగపత్రం వేసింది. నేడు రెండో అనుబంధ అభియోగపత్రాన్ని వేసింది. ఇవాళ వేసిన దానితో కలిపి మొత్తం మూడు అభియోగపత్రాలు వేసినట్లైంది. మరిన్ని ట్రయల్ వివరాలు ఇందులో పొందుపరిచినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ ఇప్పటివరకు 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. 31వ నిందితుడిగా ధనుంజయరెడ్డి, 32వ నిందితుడిగా కృష్ణమోహన్‌రెడ్డి, 33వ నిందితుడిగా బాలాజీ గోవిందప్ప, 30వ నిందితుడిగా ఉన్న పైలా దిలీప్ బెయిల్‌పై బయటకొచ్చారు. ప్రస్తుతం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది జైల్లో ఉన్నారు. వీరిలో నలుగురిపై సిట్ తాజాగా అభియోగపత్రం వేసింది. ఇప్పటికే ఈ కేసులో సిట్ రెండు చార్జీషీట్‌లను దాఖలు చేసింది.

# కొత్త ఆరోగ్య బీమాలో అదనంగా 185 వైద్యసేవలు

>> అదే రీతిన గుండెకు సంబంధించిన రైట్ హార్ట్ కేథటరైజేషన్, లెఫ్ట్ హార్ట్ కేథటరైజేషన్ (స్టెంట్ వేయడం) ఒకే కేటగిరీ కింద నూతన బీమా పథకంలో చేర్చటారు. ఈ విధంగా సాధారణ కలిగిన 319 రకాల వైద్యసేవలను 133 రకాలుగా వర్గీకరించారు. ఉన్నత వైద్యుల బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేసి నూతన వర్గీకరణను సూచించింది. వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటు చేయబడిన మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్యనిపుణుల దృష్ట్యా పెట్టుకుని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే దిశగా 155 రకాల వైద్యసేవలను నూతన పథకం క్రింద ప్రభుత్వాసుపత్రులకు కేటాయించడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో జరిగే గర్భాశయ తొలగింపు, ఎపెండిక్స్ తొలగింపు, ఇ.యన్.టి సేవలను ఈ కేటగిరీలో చేర్చారు.అత్యంత అరుదుగా అవలంబించే థైమస్ గ్లాండ్ తొలగింపు, చిన్నమెదడు మొదటి భాగం (డియోడినమ్) తొలగింపు వంటి 197 రకాల వైద్యసేవలక డా.యన్.టి.ఆర్ ట్రస్టు ద్వారా వెల్లింపులు జరుగుతాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మిశ్రమ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం క్రింద రాష్ట్రంలో 1.63 కోట్ల లబ్ధిదారుల కుటుంబాలకు సంవత్సరానికి రూ.2.5లక్షల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బీమా కల్పిస్తారు. ఇందులో మొదటిసారిగా పేదరిక రేఖ(Poverty line)కు పైనున్న 20 లక్షల ఏ.పి.యల్ కుటుంబాలకు కూడా ఆరోగ్య బీమా లభిస్తుంది. ఉద్యోగస్తులకు, పాత్రికేయులకు ప్రత్యేక ఆరోగ్యసేవల పథకాలు అమల్లో ఉన్నాయి.ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్యసేవ కింద ఉచితంగా వైద్యం పొందుతున్న 1.43కోట్ల కుటుంబాలకు రూ.2.5 లక్షలు దాటి రూ.25 లక్షల వరకు అయ్యే ఖర్చును డా.ఎన్‌టి.ఆర్.వైద్య ట్రస్టు ద్వారా ప్రభుత్వమే భరిస్తుంది.

# మన డ్వాక్రా సంఘాలు దేశంలోనే నం-1

## రుణాల ఎగవేత 0.02శాతమే, రాష్ట్రంలో 875 మిల్లెట్

## కేఫ్‌ల ఏర్పాటు: సెర్ప్ కార్యదర్శి వి.కరుణ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 15(ప్రభాతవార్తప్రతినిధి):** రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ.20,739 కోట్ల పొదుపు చేశాని, ఇందులో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి. కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ.40,424 కోట్లతో క్రెడిట్, ఉన్నతి బ్యాంకు లింకేజ్ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13 శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగం కొరకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందన్నారు. ఏదైనా యువతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మూడు నాలుగు సంఘాల్లో కనీసం ఒక యువతి అయినా సభ్యురాలిగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని పొదుపు సంఘాల్లోని మహిళలు ఎక్కువగా పాడి పరిశ్రమ పట్ల ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. 6,84,876 పాడి జీవాల కొరకు రుణాలు కావాలని కోరుతున్నారని, ఈ రుణాల విలువ రూ.8,989 కోట్లు ఉందన్నారు. టీటిలో ఇప్పటికే 3,39,820 మందికి రూ.4,415 కోట్లు రుణాలు అందించామన్నారు. మిగిలిన రుణాలు కూడా త్వరితగతిన పొందేలా జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.

**డ్వాక్రా సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు:**
పొదుపు సంఘాల్లోని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించడానికి చొరవ చూపుతున్నారని చెప్పారు. ఇప్పటికే 3 వేల మంది పొదుపు సంఘాల మహిళలు ప్రోత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఈ సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తం 875 మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు 12 జిల్లాల్లో 200 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇవి విజయవంతంగా నడుస్తున్నాయని వెల్లడించారు. అలాగే బాంబూ మిషన్ ప్రాజెక్టు కింద మహిళలు వెదురు సాగుకు ప్రోత్సహిస్తున్నామన్నారు.




సోమవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రులు

# యూరియాతో కేన్సర్

>> ఇంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశామని సీఎం తెలిపారు. సంస్కరణలు వద్దన్న చాలా రాజకీయ పార్టీలు మనుగడలో లేకుండా పోయాయని గుర్తు చేశారు.

**వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నాం:** ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవల్ని ఉపయోగించుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించకపోతే ఇబ్బందులు వస్తాయి సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నాం ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి.ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తామని ముఖ్యమంత్రి వివరించారు.వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలి. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. యూరియా ఎక్కువ వాడకం వల్ల క్యాన్సర్ వస్తుందనే విషయమై రైతుల్లో చైతన్యం తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీలో క్యాన్సర్ టాప్ ఫైవ్ రోగాల జాబితాలో ఉందని వెల్లడించారు. ఉల్లి పంట కొనుగోలు విషయంలో ప్రతిపక్షం డ్రామాలు ఆడుతోంది. ప్రస్తుతం క్వింటాను రూ.1200తో కొనుగోలు చేస్తున్నాం. ఎలా చేస్తే రైతులకు లాభం వస్తుందో అధ్యయనం చేసి ఆయా మార్గాలు అనుసరించాలి.గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకంగా ఉంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుంది. దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే వారికి మంచి ఆదాయం వచ్చేలా చేయగలం.అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇవ్వాలని సిఎం అన్నారు. అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలి. సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపకపోతే... ఆ భూమిని పరిశ్రమలకు కేటాయించండి. సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్దిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త ఉచిత ఇళ్ల పట్టాల పథకంలో చోటు కల్పించండి. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉంది. రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్‌నాన్ జోన్ కింద విభజించారు. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రూ. 1.50కు యూనిట్ విద్యుత్ అందివ్వాలి. ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ కంపల్సరీ. ఆక్వా కల్చరును ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

**నా వద్ద పనిచేసిన వారికి జాతీయ స్థాయిలో గుర్తింపు:** పరిపాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని ఇక బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని సీఎం స్పష్టం చేశారు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని తేల్చిచెప్పారు. తాను కఠినంగా ఉన్నా, తన వద్ద పనిచేసిన అధికారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని వెల్లడించారు. 3 సార్లు కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శులుగా తన వద్ద పని చేసిన అధికారులే నియమితులయ్యారని గుర్తు చేశారు. తన వద్ద ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేసిన దువ్వూరి సుబ్బారావు ఆర్బీఐ గవర్నర్ అయ్యారన్నారు.సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవల్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్ఫ్రా పెరిగిందన్నారు. ఆర్థిక అసమానతలు పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని వెల్లడించారు. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలని, ప్రతిఫలాలు అందాలని అన్నారు.

**పీపుల్స్ ఫ్రెండ్లీగా రెవెన్యూ వ్యవస్థ :** రెవెన్యూ వ్యవస్థను పీపుల్స్ ఫ్రెండ్లీగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పరిశ్రమలకు ప్రభుత్వం కేటాయించే భూముల్లో పరిశ్రమలు త్వరితగతిన ఏర్పాటు అయ్యేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదే అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ 5 ఏళ్ల అరాచక పాలనతో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిందని మండిపడ్డారు. సూపర్ 6 హామీలతో వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ 12 హామీలు అమలు చేసిందని వెల్లడించారు.

**కలెక్టర్ల సదస్సుకు హాజరుకాని పవన్,నారా లోకేష్:** మహాలయ పక్షాలను అనుసరించి పితృ కర్మ పూజలు ఉండటం వల్ల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలెక్టర్ల సదస్సుకు హాజరు కాలేదు. పితృ కర్మ పూజ ప్రక్రియ ఈ రోజునే ప్రారంభమైనందున కలెక్టర్ల సదస్సుకి రాలేకపోతున్నట్లు పవన్ కల్యాణ్ సందేశం పంపారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజున పాల్గొంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. లండన్ పర్యటనలో ఉన్నందున మంత్రి నారా లోకేశ్ కలెక్టర్ల సదస్సుకు హాజరు కాలేదు.

# వక్ఫ్‌సవరణలపై పూర్తి స్టే ఇవ్వలేం

>> విచారణ జరిపామని, ఆ మొత్తం చట్టంపై స్టే విధించేంతగా పరిస్థితేం కనిపించలేదన్నారు. ఎందుకంటే పిటిషనర్ల ప్రధాన ఆందోళన, అభ్యంతరం అనేది 3(ఆర్), 3సీ, 14, వంటి పలు సెక్షన్లపైనే ఉందని పేర్కొన్నారు. ముస్లిమేతర వ్యక్తులకూ వక్ఫ్ బోర్డ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా అవకాశం ఇవ్వొచ్చంటూ చట్టంలో చేసిన సవరణపై స్టే ఇవ్వలేమని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. వీలైనంత మేరకు ముస్లిం వర్గానికే ఆ పదవిని కేటాయించేందుకు ప్రయత్నించాలని నిర్దేశించింది. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ మండళ్లలో ముస్లిమేతరుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గిస్తున్నట్లు పేర్కొంది. కనీసం ఐదేళ్లుగా ఇస్లామ్ మతాన్ని అనుసరిస్తున్న వారు మాత్రమే వక్ఫ్‌ను క్రియేట్ చేయగలరనే నిబంధనపై సుప్రీంకోర్టు స్టే విధించింది. వక్ఫ్‌ను ఎవరు రూపొందిచవచ్చు తప్పకుండా ఇస్లామ్‌ను అనుసరిస్తున్న వారే దీన్ని రూపొందించాలా అనే దానిపై కొత్త రూల్స్ సిద్ధమయ్యే వరకు, ప్రస్తుత నిబంధనపై స్టే అమల్లో ఉంటుందని పేర్కొంది. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వక్ఫ్ ఆస్తిలో కలుపుకుంటే, వివాదం పరిష్కారానికి ప్రభుత్వం ఒక అధికారిని నియమిస్తుందనే నిబంధన వక్ఫ్ చట్టంలో ఉంది. దీనిపై స్టే విధించింది. ఏదైనా ఆస్తి వక్ఫ్‌దా ప్రభుత్వానిదా అనే అంశాన్ని తేల్చి, ఆదేశాలిచ్చే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు కల్పిస్తూ చేసిన సవరణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. న్యాయమూర్తుల్లా జిల్లాల కలెక్టర్లు దేశ పౌరుల హక్కులపై నిర్ణయాలు తీసుకోలేరని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వారు అలా చేయాల్సి వస్తే, అధికారాల విభజన సూత్రానికి విఘాతం కలుగుతుందన్నారు. వక్ఫ్ ఆస్తుల హక్కుదారులు ఎవరు అనేది కోర్టు తీర్పులతోనే నిర్ణయం అవుతుందని సీజేఐ చెప్పారు. కోర్టు కేసుల్లో తీర్పులు వచ్చేదాకా, ఆయా వివాదాస్పద ఆస్తులపై ఎవరికీ హక్కులను బదిలీ చేయకూడదని అడ్వకేట్ అన్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోని పలు నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఐదేళ్లుగా ఇస్లామ్‌ను అనుసరిస్తున్న వారికే వక్ఫ్‌ను రూపొందించే హక్కు ఉంటుందనే నిబంధనపై స్టే విధించారు. ఎవరైనా వ్యక్తి ఐదేళ్లుగా ఇస్లామ్‌ను అనుసరిస్తున్నాడా? లేదా? అనేది నిర్ధరించడానికి నిర్దిష్టమైన వ్యవస్థ ఏదీ లేకపోవడం వల్లే సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ బోర్డుల్లో నియమించే ముస్లిమేతరుల సంఖ్యను 4 నుంచి 3కు తగ్గించారు. వక్ఫ్ ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నిబంధనపై స్టే విధించలేదు. కానీ అందుకు నిర్దేశించిన గడువును పొడిగించింది" అని వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన అడ్వకేట్ అనస్ తన్వీర్ తెలిపారు. చాలావరకు మా వాదనలను సుప్రీంకోర్టు బెంచ్ పరిగణనలోకి తీసుకుంది. వాటితో సమ్మతించింది. చాలాకాలంగా ముస్లిం మతపరమైన అవసరాల కోసం వినియోగిస్తున్న భూమి లేదా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించాలనే మా వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. ముస్లింల రక్షిత కట్టడాల విషయంలోనూ మా వాదనకు దేశ సర్వోన్నత న్యాయస్థానం అంగీకారం తెలిపింది. అలాంటి కట్టడాలను థర్డ్ పార్టీ ఏదీ క్లెయిమ్ చేసుకోకూడదని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలు, విచారణపై మేం సంతృప్తితో ఉన్నామని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సభ్యుడు సయ్యద్ ఖాసిం రసూల్ ఇలియాస్ చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్ర వ్యవహారం బహిర్గతమైంది. వక్ఫ్‌కు భూములను దానం చేసిన వాళ్లు భయపడ్డారు. తాము ఇచ్చిన భూములను ప్రభుత్వం కబ్జా చేస్తుందేమోనని కలవరపడ్డారు. కానీ వారికి ఊరటనిచ్చేలా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. పలు వివాదాస్పద నిబంధనలపై స్టే విధించింది. ఐదేళ్లుగా ఇస్లామ్‌ను పాటిస్తున్న వాళ్లను కేంద్ర ప్రభుత్వం ఎలా గుర్తిస్తుంది? ఇది విశ్వాసానికి సంబంధించిన విషయం. ప్రభుత్వం ఇలాంటి అన్ని అంశాలను నిశితంగా పరిశీలించాకే చట్టాలు చేయాలి. మేం మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌ఘరీ తెలిపారు. నేను తమిళనాడులోని తిరుచెందురై గ్రామానికి చెందిన పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తున్నాను. ఆ గ్రామం మొత్తాన్ని వక్ఫ్ పరిధిలోకి తీసుకున్నారు. ఇటువంటి వివాదాస్పద అంశాలతో ముడిపడిన వక్ఫ్ చట్టపు సెక్షన్లపై స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నాను. ఆయా సెక్షన్లపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పునస్సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఆదేశాలు పారదర్శకంగా, సమతూకంతో ఉన్నాయి. చాలాకాలంగా ముస్లిం మతపరమైన అవసరాల కోసం వినియోగిస్తున్న భూమి లేదా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించాలనే వక్ఫ్ బై యూజర్ నిబంధన దేశానికి అనుకూలమైంది కాదని సుప్రీంకోర్టు బెంచ్ అభిప్రాయపడిందని అడ్వకేట్ ప్రియదర్శిని రాహుల్ తెలిపారు. మొత్తం వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు స్టే విధించలేదు. కానీ పిటిషనర్ల అభ్యంతరాలు,

ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని, వారికి అనుకూలంగా మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. కొన్ని సెక్షన్ల అమలుపై స్టే విధించింది. వక్ఫ్ ఆస్తుల యాజమాన్య నిర్ధారణ, కేటాయింపునకు చట్టపరమైన మార్గాలనే అనుసరించాలని పిటిషనర్లు వాదిస్తున్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోనూ ఇదే విధమైన నిబంధనలు ఉన్నాయి. ఈ అంశాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఏదైనా వక్ఫ్ ఆస్తిని ప్రభుత్వం తీసుకుంటే, ట్రిబ్యునల్, హైకోర్టు ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని కూడా సవరణ చట్టంలో ఉంది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తర్వాతే, ప్రభుత్వ నిర్ణయం అమల్లోకి వస్తుందని రూల్స్ చెబుతున్నాయని సీనియర్ అడ్వకేట్ బరుణ్ సింగ్ చెప్పారు. వక్ఫ్ బోర్డులలో ముగ్గురికి మించి ముస్లిమేతరులను నియమించకూడదని సుప్రీంకోర్టు చెప్పింది. వక్ఫ్ ఆస్తిని గుర్తించే, నిర్ధారించే ప్రక్రియపై వక్ఫ్ సవరణ చట్టంలో పొందుపర్చిన నిబంధనపై న్యాయస్థానం స్టే విధించింది. దీనివల్ల వక్ఫ్ ఆస్తులకు రక్షణ లభిస్తుంది. మొత్తం మీద ఈ ఆదేశాలు బాగున్నాయి. మేం దీన్ని స్వాగతిస్తున్నామని అడ్వకేట్ ఎంఆర్ శంషాద్ చెప్పారు.

# మెగా డిఎస్సీ తుది జాబితా

>> సచివాలయం ప్రచార విభాగంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామ రాజుతో కలసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు చాలా శుభదినం అని, ఉపాధ్యాయులుగా ఎంపికైన అయిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్ సెలెక్షన్ లిస్ట్ అందరికీ అందుబాటులో ఉందని చెప్పారు. అభ్యర్థుల నుండి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఏప్రిల్ 20 మరియు మే 15, 2025 మధ్య కాలంలో 3,36,300 అభ్యర్థుల నుండి 5,77,675 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ముఖ్యంగా 87 అభ్యర్థులు వారి మొదటి ప్రాధాన్యత పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6 నుండి జులై 2, 2025 వరకు రెండు షిఫ్టుల్లో పటిష్టమైన భద్రతా చర్యలతో నిర్వహించామని తెలిపారు. ప్రాథమిక సమాధానాల కీ జులై 5న విడుదల చేసి, జులై 12 వరకు అభ్యంతరాలు స్వీకరించి, నిపుణుల సమీక్ష తర్వాత ఆగస్టు 1న ఫైనల్ కీ ప్రచురించామని వివరించారు.పెద్ద సంఖ్యలో అభ్యర్థులు మరియు కొన్ని కేటగిరీలకు షిఫ్టుల కారణంగా (69 కేటగిరీలలో 9 కేటగిరీలకు), జాతీయంగా గుర్తించబడిన నార్మలైజేషన్ పద్ధతిని ఈ 9 కేటగిరీ పోస్టులకు అవలంబించామని చెప్పారు. అన్నిసెషన్లలో న్యాయబద్ధతను నిర్ధారించడానికి మెరిట్ జాబితాలను టెట్ స్కోర్ల నుండి 20 వెయిటేజ్.డీఎస్సీ స్కోర్‌ల నుండి 80 వెయిటేజ్‌తో తయారు చేశామని వివరించారు. మెగా డీఎస్సీ 2025 అనేక చారిత్రాత్మక మైలురాళ్లను సృష్టించిందని, ఇది సబ్ క్లాసిఫికేషన్‌ను అమలు చేసిన మొదటి నియామకం, కొత్త 3 కోటా కింద 372 పోస్టులను స్పోర్ట్స్ పర్సన్స్‌తో భర్తీ చేసిన మొదటిది, మరియు మహిళలు, శిజూడ్బీ, మాజీ సైనికులు మరియు మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌తో సహా అన్ని కేటగిరీలలో వర్టికల్ మరియు హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేసిన మొదటిదని వివరించారు. మైక్రో వెరిఫికేషన్ ప్రక్రియ తర్వాత 15,941 అభ్యర్థులతో ఫైనల్ సెలెక్షన్ లిస్టులను తయారు చేశామని చెప్పారు. మిగిలిన 406 ఖాళీలు సంబంధితకమ్యూనిటీలో అర్హతపొందిన అభ్యర్థుల అందుబాటులేక పోవడంతో భర్తీ కాలేదని, ఈ ఖాళీలను తదుపరి డీఎస్సీ నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని వివరించారు. సెలెక్ట్ అయిన 15,941 మందిలో 7,955 మహిళలు మరియు 7,986పురుషులు ఉన్నారని, అంటే 49.9 మహిళలు, 50.1 పురుషులు అని వివరించారు. మహిళలకు దాదాపు 50 సాధించడం హర్షనీయ విషయమని చెప్పారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ లిస్ట్‌కు వెయిటింగ్ లిస్ట్ కానీ సెకండ్ లిస్ట్ కానీ ఉండదని స్పష్టం చేశారు.అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,ఈ క్రిందిఫోన్‌నంబర్లు(8125046997, 9398810958, 7995649286, 7995789286) ద్వారా సహాయం అందుబాటులో ఉందని వివరించారు.

## వారం - వర్జ్యం

16-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
దశమి రా.12.25
ఆరుద్ర ఉ.6.46
వర్జ్యం : సా.6.36-8.11
దు.ఉ.8.24-9.13, 2)రా.11.04-11.53
శుభసమయం:ఉ.6.30-7.20, సా.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పోరాడి దూరప్రాంత అవకాశములను సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృషభం:** ఉద్యోగములో స్థాయి పరపతి పెంచుకొనే యత్నములకు గాను విశేషంగా కృషి చేస్తారు.

**మిథునం:** మీ మీద నిందారోపణలు చేసే వ్యక్తుల విషయంలో జాగ్రత్తలు పాటించండి.

**కర్కాటకం :**కుటుంబ ఐకమత్యకు విఘాతమేర్పడకుండా సంయమనం పాటించండి.

**సింహం:**మీ మాటకు మంచితనమునకు గాను సమాజములో మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందాయి.

**కన్య :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతాయి. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:**పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**ధనుస్సు:** రాజకీయ, సినీ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వాహనసౌఖ్యం.

**మకరం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శత్రువులు సైతం పాత్రులుగా మారి సహాయం అందిస్తారు.

**కుంభం:**ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రోడ్డెక్కిన రైతులు

>> తో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని సద్దుమణిగించే దిశగా ప్రయత్నాలు చేశారు. అయినా ప్రయత్నాలు ఫలించకపోవడంతో యూరియా పంపిణీ నిలిపివేశారు. ఈ విషయమై వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్‌ను ప్రశ్నించగా, పిఎసిఎస్‌కు సోమవారం 260 బస్తాలు యూరియా రాగా, రైతులందరికీ పిఎసిఎస్ అధికారులు తమ సమక్షంలో స్లిప్పులు అందజేశారని, 50 బస్తాలు పంపిణీ జరిగిన తర్వాత పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పంపిణీ నిలిపి వేశామన్నారు.

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగు రోజులుగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీపై దృష్టిపెట్టిన చంద్రబాబు సర్కార్ సోమవారం మరి కొంతమంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న పి.ధాత్రిరెడ్డిని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లాజాయింట్ కలెక్టర్‌గా ఉన్న గీతాంజలి శర్మను ఏపీ ఫైబర్ నెట్ ఎండీగా నియమించారు. ఇక పాడేరు సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న శౌర్యమాన్ పటేల్‌ను మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ఎండీగా బదిలీ చేసింది.

# పెరుగుతున్న డయేరియా

>> లో తీసుకున్న నీటి శాంపిల్స్‌కు సంబంధించిన రిపోర్ట్స్ ఇంకా రాలేదు.ఇప్పటికే రెండు కిలోమీటర్ల పరిధిలో షాపులను ఫుడ్ కంట్రోల్ అధికారులు మూయించారు. ఇంటింటికి మంచి నీటి కాన్లను, శానిటైజేషన్ కిట్లను అధికారులు అందచేస్తున్నారు.

# హజారిబాగ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేత సహా ముగ్గురు హతం

**హజారిబాగ్, సెప్టెంబరు 15:** జార్ఖండ్‌లో మావోయిస్టులకు గాలింపు చర్యలు ముమ్మరం కావడంతో ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇందులోభాగంగానే రాష్ట్రంలోని హజారీబాగ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. హజారీబాగ్ జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనాయకుడు సహా మరో ఇద్దరు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున హజారీబాగ్ జిల్లాలోని గిర్ది బొకారో సరిహద్దుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కోబ్రా బెటాలియన్, స్థానిక పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 6 గంటల సమయంలో కరండి గ్రామ సమీపంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు.దీంతో అక్కడి నుంచి తప్పించుకునే క్రమంలోపోలీసు బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ప్రతిగా భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ లీడర్ సహదేవ్ సోరెన్,జోనల్ కమిటీసభ్యుడు బిర్సేన్ గంఝూ అలియాస్‌రామ్‌ఖేలవాన్, బీహార్‌జార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీసభ్యుడు రఘునాథ్ హెమ్బ్రామ్ అలియాస్‌చంచల్‌మరణించారని పోలీసులు తెలిపారు.

16-09Pg3exHMNWJQERLT.qxdO/P:16-09Pg3exHMNWJQERLT.qxd 1/1/02 7:12 AM Page 1



# సంక్షేమం అంటే దానం కాదు సాధికారతకు మార్గం

## - అక్టోబరు 1న 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం: సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ, సెప్టెంబర్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు... వారి అభివృద్ధికి, సాధికారతకు మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమం - అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం. మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం అందరికీ అందించాం. లబ్దిదారులకు సాయం అందే విషయంలో తలెత్తే చిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి. మెగా డీఎస్సీ ద్వారా యువతకు 16,347 ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పటికే 6 వేలకు పైగా పోలీసు విభాగంలో ఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో3ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. దీనిపై ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి విజయవంతమైంది. ఈవీ బస్సులతో ఖర్చు తగ్గుతుంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1వ తేదీన 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం చేస్తాం." అని చంద్రబాబు పేర్కొన్నారు. వడ్డెర్లకు క్వారీల్లో రిజర్వేషన్లు పెట్టడంతో పాటు సీనరేజీలో మినహాయింపు ఇస్తాం. ఇమామ్, మోజన్లకు కూడా గౌరవవేతనం ఇస్తున్నాం. విజయవాడలో హాజ్‌హౌస్ త్వరలోనే పూర్తి అవుతుంది. హాజ్ యాత్రికులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తున్నాం. మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. అన్ని దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లోనూ బ్రాహ్మణులకు చోటు కల్పించాం. నిర్మాణ రంగంలో వర్కర్ల సంక్షేమం కోసం కూడా బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. శాశ్వత కుల ధృవీకరణ పత్రం కూడా త్వరలోనే జారీ చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్ పోర్టుకు పెడతాం. కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించాం. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలపై విచారణకు ఆదేశించాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరక్కుండా ఎస్సీ వర్గీకరణను కూడా విజయవంతంగా పూర్తి చేశాం. డ్రైవర్ల సాధికారిక సంస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నాం. అర్చకులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాం. వేద విద్యార్థులకు రూ.3 వేలు ఇస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆదుకునేందుకు కార్యా చరణ చేపట్టాం. రజకులకు దోబీ ఘాట్లు, షెడ్లు, ఇస్త్రీ చేయడానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలి. 200 యూనిట్లు హ్యాండ్లూమ్‌కు, 500 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం.



## రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపునకు తీసుకువెళుతున్నాం

### - మంత్రి అనగాని సత్య ప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపుకు తీసుకుని వెళ్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఆయన రెండురోజుల కలెక్టర్ల సదస్సులో ప్రారంభోపన్యాసం ఇస్తూ గత ఐదేళ్లలో అన్ని రంగాల్లో నష్టపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశకత్వంలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళే ఇందుకు ఈకూటమి ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని చెప్పారు. ఎపి బ్రాండ్‌ను తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ హామీలు ఇచ్చి సూపర్ 12 అమలు చేశామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అన్ని పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు మంత్రి సత్య ప్రసాద్ స్పష్టం చేశారు. జిల్లాల్లో కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతినిధులని ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పబ్లిక్ గ్రీవియోన్స్ రిడ్రస్సల్ సిస్టం ద్వారా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చామన్నారు. తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆస్తుల పరిరక్షణకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని కూడా రద్దు చేశామన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు జరగకుండా నివారించేందుకు శాఖలో అనేక మార్పులు తీసుకు వచ్చామని తెలిపారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములను పటిష్టంగా క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని చెప్పారు. అన్ని రెవెన్యూ రికార్డులు డిజిటలైజేషన్ చేయడం ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నామ న్నారు.

## క్రికెట్,హాకీ టీంలకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ సిఎం చంద్రబాబు భారత పురుషుల క్రికెట్ జట్టు, మహిళల హాకీ జట్టుకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. ఆసియా కప్ 2025లో రజత పతకం గెలిచిన మహిళల హాకీ జట్టును అభినందించారు. వారు దేశం గర్వపడేలా చేశారని పేర్కొన్నారు. టీమ్ వర్క్, పోరాట స్ఫూర్తిని చూపారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆసియా కప్ 2025లో భాగంగా నిర్వహించిన టీ 20 క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిచిన భారత్ పురుషుల జట్టుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. గొప్ప విజయం సాధించారని కొనియాడారు.

## 'సజీవ చరిత్ర' పుష్కకావిష్కరణ

### - హాజరుకానున్న చంద్రబాబు, వెంకయ్య నాయుడు, ఇంద్రసేనారెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అథ్వర్యంలో రూపొందించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని విజయవాడ పోరంకి లోని మురళీ రిసార్ట్సులో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఆవిష్కరించనున్నట్లు కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ తదితరులు హాజరవు తారన్నారు. పాత్రికేయుడు విక్రమ్ పూల రచించిన ఈ పుస్తకంలో 1984లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ కుట్రలను ఛేధించి ఎన్టీఆర్ మళ్ళీ సిఎం అయిన తీరుతెన్నులను వివరించినట్లు తెలిపారు.

## దీర్ఘకాల వ్యాధులకు దివ్య ఔషధం ఆయుర్వేదం

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాత వార్తప్రతి నిధి:** సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానమే ఆయుర్వేద ఔషద సేవనమని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా జ్యోతి బాయి అన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవంను పురష్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ నగర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రన్సిపాల్ నిర్మలా జ్యోతి బాయి మాట్లాడుతూ నేటి స్పీడ్ యుగంలో ముఖ్యంగా యువత విపరీతమైన వత్తిడికి గురవుతున్నారని, వారి వత్తిడిని సహజ పద్ధతిలో తొలగించి ప్రశాంత జీవనం సాగించే వైద్యం ఆయుర్వేదంలో ఉందన్నారు. తక్కువ ఖర్చుతో ప్రాణాంతకమైన, దీర్ఘకాల వ్యాధులను సైతం సులువుగా తగ్గించే విధానం ఆయుర్వేద వైద్య ప్రత్యేకత అని తెలిపారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వన మూలికల తో వ్యాధులను నయం చేసే ప్రక్రియే ఆయుర్వేదమని అన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 23న జాతీయ ఆయుర్వేద దినోత్సవం ను ఘనంగా జరుపుకుంటామని వివరించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవంలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 23 వరకు రోజూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ఆయుర్వేద చికిత్సపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం కృష్ణ లంకలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నామని, కళాశాల ఆవరణలో ఆయుర్వేదంపై అవగాహన పెంచేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తామన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మహిళా సాధికారిక కమిటి సభ్యులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సోమవారం భారత దేశంలోని సుమారు 50 ప్రాంతాలకు చెందిన మహిళా ఎంఎల్‌ఏలు, ఎంపిలు పాల్గొన్నారు. అతిధి దేవోభవా అన్నట్లు ఏర్పాట్లు చ ఏసారు. ఉదయం నుంచి వారికి స్వాగతం పలకటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు పర్యవేక్షించారు. అయితే ఇక్కడ ఏర్పాట్లను అట్టహాసంగా నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా చేపట్టని రీతిలో ఏర్పాట్లు చేసారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. సన్నిధివీధి రోడ్డు (మూడవ గోపురం నుంచి నాల్గవ గోపురం వరకు) దిగ్బంధం చేయటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేకువ జాము నుంచి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఎలాంటి ఇబ్బంది లేకుండా అతిధులకు చర్యలు తీసుకున్నారు. మహిళా ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. తిరుపతిలో జరిగిన మహిళా సాధికారిక సదస్సుకు హాజరైన ఎంఎల్‌ఏలు, ఎంపిలు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. వారి దర్శన ఏర్పాట్లుకు 15రోజుల నుంచి ఇక్కడ రాష్ట్ర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. మహిళా సాధికారిక సదస్సుకు హాజరైన ఎంఎల్‌సి గ్రీష్మ మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన మహిళా సాధికారిక సదస్సులో పలు కీలక నిర్ణయాలు తీసుకోవటానికి దోహదపడిందన్నారు. జాతీయ స్థాయిలో మహిళలు హాజరై తాము పరిపాలనలో ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘ చ ర్చ జరిగిందన్నారు. పలు ప్రాంతాల్లో మహిళల పేరుతో మగవారు పెత్తనంపై సుదీర్ఘ చర్చలు జరిగాయన్నారు. రాబోవు రోజుల్లో రాజ్యాంగ పరంగా ఇస్తున్న ఆధికారాలను సద్వినియోగంపై పలు కోణాల్లో చర్చలు జరిగాయన్నారు. మహిళలను చైతన్యపరచుటకు సధస్సులు ఎంతో దోహదపడతాయన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో రోజువారీగా 2లక్షల మంది భక్తులకు వాహనసేవలు

### - జిల్లా యంత్రాంగంతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రోజుకు 2లక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉంటారని, వారిందరికీ సకల సౌకర్యాలు కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. భద్రత పరంగా, గ్యాలరీల్లోకి ప్రవేశించే సమయంలో ఇంకా పలు ప్రాంతాల్లో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రియల్‌టైమ్‌మానిటరింగ్ చేయాలని సూచించారు. వీలైనంతవరకు యాత్రికులకు సురక్షితమైన ప్రజారవాణావ్యవస్థను వినియోగించుకోవాలని భక్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీని క్రమబద్ధీకరించడం, పార్కింగ్ అంశాలపై సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసు అధికారులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. మాఢవీదుల్లోని గ్యాలరీల్లో 1.80లక్షలమంది నుండి 2లక్షలమంది వరకు భక్తులు వేచివుంటారన్నారు. వారందరికీ కూర్చునే సదుపాయం ఉందని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనసేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు ఇఒ వెల్లడించారు. 4,200మంది పోలీసులు, 1,500మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా రద్దీనియంత్రణ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తిరుమలకు ఆర్టీసి 435 బస్సులు నడస్తున్నాయని, దీనిద్వారా 1.60లక్షలమంది భక్తులను తిరుమలకు తీసుకువచ్చి తిరిగి తిరుపతికి చేర్చడం జరుగుతుందన్నారు. 23 పార్కింగ్‌ప్రాంతాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్దంచేస్తున్నట్లు తెలిపారు.

## ఉన్నత స్థితిలో ఉన్నా సాధారణ జీవితం ఆయన ప్రత్యేకత

### - మారిషస్ ప్రధానిని ప్రశంసించిన బ్రమ్మాశ్రీ గురూజీ




**తిరుపతి,సెప్టెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** ఉన్నతస్థితిలో ఉన్నా సాధారణ జీవితం సాగించడం మారిషస్‌ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగులం ప్రత్యేకత అని తిరుపతి నగరం సమీపంలోని సి.రామాపురంలో ఉన్న బ్రమ్మరిగురూజీ సిద్దేశ్వర తీర్థ ఆశ్రమం స్వామి బ్రహ్మర్షిగురూజీ తెలిపారు. డాక్టర్ నవీన్‌చంద్రరాంగులం తండ్రి శివశంకర్ రాంగులం మారిషస్ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం వల్లే మారిషస్‌పితామహుడుగా పేరుగాంచారన్నారు. నవీన్‌చంద్ర చేపట్టిన ప్రజాసేవకు గుర్తింపుగా ఇప్పటికే నాలుగు పర్యాయాలు ప్రధానమంత్రిగా ఎంపికయ్యారని తెలిపారు. మరింత దీర్ఘకాలం నవీన్‌చంద్ర రాంగులం ఉన్నత పదవిలో ఉండగలరని గురూజీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగానవీన్‌చంద్రరాంగులం దంపతులను లక్ష్మీనారాయణులుగా గురూజీ పేర్కొన్నారు. ప్రతి హిందువుగా బ్రహ్మర్షి ఆశ్రమానికి రావడం తన పూర్వజన్మసుకృతంగా నవీన్‌చంద్ర భావించారు. ఈ సందర్భంగా గురూజీ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. మారిషస్ ప్రధాని వెంట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, తిరుపతి జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్ ఉన్నారు.

## రాష్ట్రానికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్

**రాజంపేట, సెప్టెంబర్15 ప్రభాతవార్త** రాష్ట్రానికి ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ చైనా 2800 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో రాష్ట్రంలో 26 మున్సిపాలిటీలలో మంచినీరు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా టెండర్లు పిలిచింది . ఈ పనులను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లై అండ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ పరిధిలోని పబ్లిక్ హెల్త్ సర్కిల్స్ వారిగా ఎస్.ఇ.లు తాజాగా టెండర్లు పిలిచారు. 2014 19 తెలుగుదేశం హయాంలో చైనా బ్యాంకు రాష్ట్రానికి ఈ నిధులను విడుదల చేసింది. అప్పట్లోనే పనులను చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. కొన్ని పనులకు టెండర్లు కూడా పిలిచి పనులు చేపట్టారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఈ పనులు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ పనులను మరలా చేపట్టేందుకు సోమవారం టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాలో ఎర్రగుంట్ల ,అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, గుత్తి, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, పుట్టపర్తి ,కర్నూలు జిల్లాలో గూడూరు మున్సిపాలిటీలలో మంచినీటి వ్యవస్థ అభివృద్ధికి మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి 885.35 కోట్లతో టెండర్లు పిలిచారు. మడకశిర మున్సిపాలిటీలో 5 ఎం ఎల్ డి వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, తిరువూరు మున్సిపాలిటీలలో, కృష్ణాజిల్లాలో ఉయ్యూరు, పెడన, గుంటూరు జిల్లాలో అద్దంకి ,బాపట్ల మున్సిపాలిటీలలో 646.51 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే ప్రకాశం జిల్లాలో చీమకుర్తి ,కనిగిరి, గిద్దలూరు మున్సిపాలిటీలలో 474.95 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. కనిగిరి మున్సిపాలిటీలో 6 యం ఎల్ డి వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తారు. అలాగే కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, గొల్లప్రోలు, కోనసీమ జిల్లాలో ముమ్మడివరం ,తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు ఏలూరు జిల్లాలో జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో 386.20 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో ఇచ్చాపురం, ఆముదాల వలస, మన్యం జిల్లాలో పాలకొండ ,సాలూరు మున్సిపాలిటీలలో, విజయనగరం జిల్లాలో నెలిమర్ల ,వైజాగ్ జిల్లాలో ఎలమంచిలి మున్సిపాలిటిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 405.52 కోట్లతో టెండర్లు పిలిచారు. మంచి నీటి పథకాల ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలపై కీలక నిర్ణయం

### - వేదపండితుల నియామకంపై చర్చ - నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి ఏర్పాటైన తరువాత జరగనున్న తొలి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలపై బోర్డు చర్చించనుంది. ఈ ఏడాది ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈనెల 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో విచ్చేసే అశేషసంఖ్య భక్తులకు వసతి, వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం కల్పించడం, గరుడసేవరోజు అదనంగా భక్తులకు గరుడసేవ వీక్షణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన నిర్ణయాలను చర్చించనున్నారు. భారీసంఖ్యలో వేదపండితులు నియామకానికి సంబంధించి తుదిదశ ఆమోదం తెలిపే సూచనలు ఉన్నాయి.

మంగళవారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించి ఆదమోదించనున్నారు. ఇప్పటికే టిటిడిపై అసత్యప్రచారాలు, సామాజికమాధ్యమాల్లో ప్రచారాలు ఎక్కువవడంతో ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించేలా, సైబర్‌నేరాల కట్టడిపై తీసుకోవాల్సిన చర్యలుపై బోర్డులో చర్చించనున్నారు. అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటు, ఏఐతో సామాన్యభక్తులకు దర్శనాలు కల్పించే అంశంపై కూడా చర్చించనున్నారు. 24వతేదీ సిఎం చంద్రబాబునాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకురానుండటం, ఆయనచేత పిఎసి 5ప్రారంభం, ఇంకా మరికొన్ని అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయించాలనే అంశం పరిశీలిస్తున్నారు.

## దేవదేవుని దర్శనం మహద్భాగ్యం

### శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం మహద్భాగ్యమని, తనకెంతో అనుభూతికలిగించిందని మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగులం, వీణా రాంగులం తెలిపారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న వారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగులం ,వీణా రాంగులం దంపతులు సాయంత్రం నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద ఆంధ్రప్రదేశ్‌మంత్రి రాంనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల భక్తులతో కరచాలనం చేసి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. స్వామివారి దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. శ్రీవారి దర్శనార్థం సాయంత్రం తిరుమలకు వచ్చిన మారిషస్ ప్రధాని రాంగులం దంపతులకు పద్మావతి విశ్రాంతి గృహాల సముదాయం వద్ద ఆంధ్రప్రదేశ్‌మంత్రి రాంనారాయణరెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

## శ్రీవారి దర్శనంతో సకల శుభాలు - ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటే సకల శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో టీమిండియా క్రికెటర్ రవీంద్రజడేజా సతీమణి గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి దంపతులు, ఎంపి రవిచంద్ర, ఎంఎల్‌సి కల్యాణి తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం ,శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు, ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిలను దాతలు విరాళమిచ్చారు. సోమవారం ఉదయం మంగళగిరికి మన్నెం శ్రీనివాసరావు కుమార్తె మన్నెం హారిక పేరున ఎస్వీఅన్నప్రసాదంకు 10,00,116రూపాయలు, మరో కుమార్తె మన్నెం హరిత పేరున ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు 10,00,116 రూపాయలు డిడిలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు జానకిదేవి పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు

### - పలువురు మహిళా ప్రజాప్రతినిధులు

**తిరుమల,సెప్టెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబునాయుడు ఇద్దరూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలుచేస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధించాలనే సిఎం చంద్రబాబు ఆశయమన్నారు. ప్రతి ఇంట్లో మహిళ ఆర్థికంగా అభివృద్ధిచెందితే ఆ గ్రామం అన్ని విధాలా బాగుంటుందని ఆశయంతో పనిచేస్తున్నారన్నారు. తిరుపతిలో జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సులో హాజరైన దేశంలోని పలు రాష్ట్రాల నుండి వచ్చిన మహిళా ఎంపిలు, ఎమ్మెల్యేలు పలువురు సోమవారం ఉదయం తిరుమలకు వచ్చారు. తెలంగాణ ఎంపి డికె ఆరుణ, ఏపి ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, భూమా అఖిలప్రియ, గ్రీష్మ, బండారు శ్రావణి, మహువామజ్లి, లక్ష్మీకాంత్‌బాజ్‌పేయి తదితరులు విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ సూపరింటెండెంట్ సస్పెన్షన్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ సూపరింటెండెంట్ విజయ సారధిని సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులుజారి చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో దీర్ఘకాలంగా పని చేస్తున్న విజయసారధి స్కిట్ కళాశాలను పర్యవేక్షించే వారు. ఈ కాలంలో ఆయన ఆలయ ఇఓ, దేవాదాయశాఖ కమిషనర్‌కు సంబంధించి కోర్టు కేసుల విషయంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన సూపరింటెండెంట్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని వివరణ ఇచ్చిన డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి అన్నారు. సూపరింటెండెంట్ నిర్లక్ష్యం బాధ్యతా రాహిత్యంతో కోర్టు ధిక్కారణ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విజయసారధిని సస్పెండ్ చేసినట్లు వివరణ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్లకు రూ.1,435 కోట్ల చెల్లింపులు

## గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.1,435 కోట్లను లబ్ధిదారులకు అందచేసినట్లు గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.15 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, 1.29 లక్షల ఇళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, వాటిలో సుమారు 20 వేల ఇళ్ల గోడలు, 8633 ఇళ్ల రూఫ్ పూర్తి అయ్యాయని ఎండి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన ఇళ్లకు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతిని బట్టి, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఆధార్ నెంబర్ ఆధారంగా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా సోమవారం 13,841 మంది లబ్ధిదారులకు రూ. 146.30 కోట్లను విడుదల చేశామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైద్యవిద్యార్థుల సమస్యలను తీర్చడంలో ముందుంటాం

## నీట్స్ పేరంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణచారి

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** వైద్య విద్యార్థుల సమస్యలను తీర్చడంలో ముందంజలో ఉంటామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చారి అన్నారు.సోమవారం నాగోల్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. సత్యనారాయణ చారి మాట్లాడుతూ పేరెంట్స్ అసోసియేషన్ భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాల గూర్చి కులం కుశంగా చర్చించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ చారి మాట్లాడుతూ..ఈ అసోసియేషన్ అతి త్వరలో రిజిస్ట్రేషన్ చేయాలనుకుంటున్నామన్నారు. వైద్య విద్యార్థుల అడ్మిషన్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన సంప్రదించడానికి ప్రతి జిల్లాలో సైతం మన సభ్యులు ఉంటారని వెల్లడించారు.గతంలో మనం చేసిన ఉద్యమం ద్వారా నాలుగు నుంచి ఐదు వందల మందికి స్థానిక విద్యార్థులకు మెడికల్ సీట్లు కల్పించడంలో ఈ ఉద్యమం తోడ్పడిందని ఆయన వెల్లడించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి రమేష్ మాట్లాడుతూ జీవో 33 అమలు కోసం ప్రారంభమైన మన పోరాటం జీవో 150 గా ప్రభుత్వ మార్చడం దానిని పకడ్బందీగా అమలు చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. యూనివర్సిటీ వెల్లడించిన మెరిట్ లిస్టులో దాదాపు 1,000 మందికి పైగా స్థానికేతలను గుర్తించి వారి సర్టిఫికెట్లను పరిశీలించి కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు.ఇలా చేయడం వల్ల దాదాపు 400 మంది పైగా స్థానికులకు మెడికల్ సీట్లు కల్పించడంలో ఉపయోగపడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు భవిష్యత్తులో అసోసియేషన్ చేయాల్సిన కార్యక్రమాల కోసం తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి కసరత్తు

## దక్షిణాది రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానం అమలు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే రాష్ట్రంలో అంగన్వాడీల్లో 15,274 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం నియామక విధానంలో మార్పులపై దృష్టిసారించింది. ఈ ప్రక్రియ పూర్తికాగానే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత కారణంగా పోషకాహారం పంపిణీ, పూర్వప్రాథమిక విద్య వంటి కీలక సేవలు సక్రమంగా అందడం లేదు. సహాయకులు లేకపోవడంతో పోషకాహారం అందించడంలో సమస్యలు, అలాగే టీచర్లులేని చోట విద్యార్థులకు ప్రాథమిక విద్య అందడం కష్టంగా మారుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అంగన్వాడీల్లో ఖాళీల వివరాలను సేకరించి మొత్తం 15,274 ఖాళీలు ఉన్నట్లు గుర్తించింది.

ఇందులో టీచర్లు 2,999 ఖాళీలు ఉండగా, సహాయకులు 12,275 ఖాళీలు ఉన్నాయి. దీంతో వీటి నియామక విధానంలో మార్పులపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇందులోభాగంగా అంగన్వాడీ సిబ్బంది నియామకానికి దక్షిణాది రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను శిశు సంక్షేమ శాఖ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఆయా రాష్ట్రాల్లో విద్యార్హతలు, ఎంపిక విధానంపై అధికారులు అధ్యయనం చేశారు. ఈ నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత నియామక విధానంలో మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉంది.



చిరుతను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

# ఎట్టకేలకు చిక్కిన చిరుత

## వీడిన పాలమూరు వాసుల భయాందోళన

**మహబూబ్‌గర్ బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** గత రెండు నెలలుగా మహబూబ్నగర్ పట్టణవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత ఎట్టకేలకు అధికారులకు చిక్కింది. మూడు సార్లు టీడీ గుట్ట వద్ద పెద్ద రాయిపై కూర్చుని అటు, ఇటు చూస్తున్న దృశ్యాలను వీక్షించిన ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారు. రెండు రోజుల కింద టీడీగుట్టపై మళ్లీ కనిపించడందో స్థానికులు భయాందోళన చెందారు. ఎప్పుడు తమవైపునకు వస్తుందో, ఏ రాత్రి ఇండ్లపై దాడి చేస్తుందో అని.. అయితే అధికారుల ప్రత్యేక చొరవతో డ్రోన్లు, సీసీ కెమెరాలు, బోన్ల సాయంతో, వనపర్తి జిల్లాతోపాటు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలను రప్పించి తీసుకున్న చర్యలు ఫలించాయి. మహబూబ్ నగర్ జిల్లా వీరన్నపేట, టి.డి. గుట్ట ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కనిపిస్తున్న చిరుతను సోమవారం ఉదయం విజయవంతంగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం పట్టుకున్న చిరుతను జిల్లా అటవీ అధికారి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ పరిశీలించి అటవీ సిబ్బందిని అభినందించారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ ఉదయం సుమారు 7:30 గంటలకు ట్రాప్ కేజ్లో చిక్కిన ఈ ఆడ చిరుతను, ఫీల్డ్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఉదయం 10:30 గంటలకు గుర్తించారు. వెంటనే ప్రాంతాన్ని చుట్టుముట్టి భద్రత కల్పించి, స్థానిక ప్రజల రాకపోకలు నిలిపివేసి, పోలీసుల సహకారంతో ప్రాంతాన్ని సురక్షితం చేశారు. వెటర్నరీ వైద్యుడిని పిలిపించి చిరుతను పరిశీలించగా, కేజ్లో తన్నుకోవడం వలన స్వల్ప గాయాలు ఉన్నట్లు గుర్తించారు.ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో కేజ్ ను కొండపై నుంచి కిందికి తీసుకువచ్చి, మధ్యాహ్నం 2:30 గంటలకు డీసీఎం వాహనంలో ఎక్కించి నెహ్రూ జూలాజికల్ పార్క్, హైదరాబాద్కు సురక్షితంగా తరలించారని తెలిపారు. అక్కడ చిరుతకు వైద్య చికిత్స కల్పించి దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతను వదిలి వేస్తారని ఆయన వెల్లడించారు.

# పోలీసు సంస్కరణల ప్రాజెక్టుకు సైబరాబాద్, సంగారెడ్డి ఎంపిక

## రెండుచోట్ల పైలట్ ప్రాజెక్టుగా 30 పోలీసుస్టేషన్లలో అమలు

## ఐపిఎఫ్‌తో టి.పోలీసు ఎంఒయు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో పోలీసు సంస్కరణల అమలుకు సైబరాబాద్, సంగారెడ్డి జిల్లాలో 30 పోలీసు స్టేషన్లను ఎంపిక చేశారు. ఇందుకుగానూ ఇండియన్ పోలీసు ఫౌండేషన్ (ఐపిఎఫ్) ప్రతినిధులతో డిజిపి జితేందర్ సోమవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు గత ఆగస్టు నెలలో సర్కారు ఆమోదం తెలపగా దీనిని సోమవారం అధికారికంగా ఆమోదముద్ర వేశారు. ఐపిఎఫ్‌ను ఢిల్లీలో 2014లో మేఘాలయ మాజీ డిజిపి రామచంద్రన్ స్థాపించగా ఆ తరువాత దేశ వ్యాప్తంగా దీని విస్తరణ జరిగిందని డిజిపి జితేందర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో పోలీసు సంస్కరణలను వేగంగా అమలు చేయడంతో పాటు, ప్రజలతో పోలీసు శాఖ మమేకం అవడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించడం, దీని లక్ష్యమని ఆయన తెలిపారు.

ఐపిఎఫ్‌లో విశ్రాంత సీనియర్ ఐపిఎస్ అధికారులతో పాటు విద్యావేత్తలు, పరిశోధ కులు, బ్యూరోక్రాట్లు వుంటారని, వీరంతా ఒక బోర్డు కింద పనిచేస్తారని డిజిపి తెలిపారు. పోలీసు సంస్కరణల అమలు ద్వారా ప్రజలకు పోలీసుల పై మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే అమలవుతున్న మీ సేవ, క్యూఆర్ కోడ్ వ్యవస్థ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మహిళల కోసం టి.సేఫ్ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని ఆయన అన్నారు. పోలీసు సంస్కరణలకుగానూ సైబరాబాద్, సంగారెడ్డిలో 30 పోలీసు స్టేషన్లను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. ఐపిఎఫ్ అధ్యక్షుడు విశ్రాంత డిజి ఓం ప్రకాష్ మాట్లాడుతూ పరి శోధన, సామర్థ్యాభివృద్ధి, విధాన రూపకల్పన ద్వారా పోలీసింగ్‌ను మెరుగు పరచడం తమ లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే ఐపిఎఫ్ హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, కేరళ, ఉత్తరప్రదేశ్‌లలో విభాగాలను ఏర్పాటు చేసిందని ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటవుతుందని ఆయన తెలిపారు. ఐపిఎ ఫ్ ఉపాధ్యక్షుడు, ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఈష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా పౌరుల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడం, మహిళల భద్రత, ప్రజలు కోరుకున్నట్లుగా పోలీసింగ్ ఏర్పాటడం, పోలీసుల కోసం మంచి వాతావరణ కల్పించడం ముఖ్యంగా వున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏడాది పాటు నిర్వహించిన తరువాత స్వతంత్ర సంస్థ ద్వారా పరిశీలన చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలు కోసం పోలీసులకు శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, ఐపిఎఫ్ ప్రతినిధులు కోడె దుర్గా ప్రసాద్. శరత్ కుమార్, ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# మరో రూ.35 వేల కోట్ల రుణం

## రిజర్వ్ బ్యాంక్ అనుమతి కోసం సర్కార్

## రూ.2,34,500 కోట్లకు చేరిన అప్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రుణాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమైంది. ఇందు కోసం రూ.35వేల కోట్ల మేర రుణాలను తీసుకోవాలని నిర్ణయించింది. ఈ రుణం నిమిత్తం రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పెట్టి వాటికి అందుకు అనుమతి కోరింది. ఈ రుణంలో యంగ్ ఇండియా స్కూల్స్ కోసం 35వేల కోట్లు ఖర్చు చేయనుంది. వెయ్యి కోట్లను సాధారణ ఖర్చుల కోసం, మూసీ సుందరీకరణ కోసం 4వేల 100 కోట్లు కావాలని ఈ ప్రతిపాదనల్లో పేర్కొంది. అలాగే యంగ్ ఇండియా స్కూల్స్ కోసం 30వేల కోట్లు కావాలని ఆర్బీఐ దృష్టికి తీసుకెళ్లింది. ఈ కొత్త అప్పుతో ఇప్పటివరకు కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పు 2లక్షల 34వేల 500 కోట్లకు చేరింది. రేవంత్ సర్కార్ 21 నెలల్లోనే అప్పు ఇంతకు చేరుతోంది. జూలై 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు రూ.24,669.88 కోట్లుగా ఉండగా, వార్షిక అంచనా బడ్జెట్‌లో మొత్తం రూ.54 వేల కోట్లు సేకరించనున్నట్లు పేర్కొంది. కాగా రోజు రోజుకు సర్కార్ ఖజానాకు ఆదాయం తగ్గుతూ వస్తోంది. రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరులైన జీఎస్టీ, ల్యాండ్ రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, సేల్ టాక్స్, ఎక్సైజ్ ఆదాయం గడిచిన నాలుగు నెలల్లో పెరగకపోగా తగ్గుతూ వస్తుండటం సర్కార్‌కు మరింత గుదిబండగా మారింది.

గతేడాది కంటే ఈ ఏడాది జీఎస్టీలో 3శాతం, సేల్స్ ట్యాక్స్‌లో 2శాతం, స్టేట్ ఎక్సైజ్ పన్నులో 2.50 శాతం, ల్యాండ్ రెవెన్యూ ఆదాయం 2.3 శాతం తగ్గింది. మరోవైపు అప్పులు మాత్రం ఈ నాలుగు నెలల్లో 45 శాతం రుణాలు చేసింది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలలకు రాష్ట్ర ఖజానాకు 74,955 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రుణాలు రూ.24,670 కోట్లు తీసుకుంది. ఇక రుణాల నిమిత్తం వడ్డీ చెల్లింపుల కింద రూ.9,355 కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వం జూలై నాటికి రూ.68,823 కోట్లు లేదా వార్షిక కేటాయింపులో 26.1 శాతం ఖర్చు చేసింది. రెవెన్యూ వ్యయం ఒక్కటే రూ.62,835 కోట్లు ఖర్చయింది.

జీతాలు, పెన్షన్లు, సబ్సిడీలు మరియు వడ్డీ చెల్లింపుల ద్వారా ఇది జరిగింది. రూ.36,504.45 కోట్ల వార్షిక లక్ష్యంలో 16.4 శాతం అంటే రూ.5,988 కోట్ల మాత్రమే ఉన్న పేలవమైన మూలధన వ్యయం ఆందోళనకరంగానే ఉంది. గత ఏడాది ఇదే కాలానికి 22.77 శాతంగా ఉన్న రాష్ట్రం, ఇప్పటివరకు రుణాలు మరియు అప్పులు వార్షిక రుణ పరిమితిలో 45.7 శాతానికి చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి పనుల కోసం మరో 35 వేల కోట్ల రూపాయల మేర రుణం చేయాల్సిన తప్పనిసరి పరిస్థితులు ఏర్పాడ్డాయి.

# ‘సెప్టెంబర్17’ పై బిజెపి కల్లబొల్లి మాటలు కట్టిపెట్టాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ గవర్నర్ బిజెపికి చప్రాసి మాదిరిగా వ్యవహరిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో సెప్టెంబర్ 17న బిజెపి సర్కార్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారి కంగా జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 17 గురించి తెలంగాణ ప్రజలకు బిజెపి నేతలు వక్ర భాష్యం చెబుతున్నారని మండిపడ్డారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో రాజాకార్లకు వ్యతిరేకంగా ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడింది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు.రాష్ట్ర బిజెపినేతలు ఏది చెబితే రాష్ట్ర గవర్నర్ అందుకు తలాడిస్తున్నాడని నారాయణ కామెంట్ చేశారు.ప్రతి ఏటా సెప్టెంబర్ 17 రాగానే హడావుడి చేయడం వారికి పరిపాటిగా మారిందన్నారు.ఏనాడైనా ప్రజలకు అండగా ఉండి పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు.1925లో సీపీఐ పార్టీ, ఆర్ఎస్ఎస్ పుట్టాయని..భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ ఒక్క ఆర్ఎస్ఎస్ కార్యకర్త పాల్గొనలేదన్నారు. బ్రిటీష్ లాఠీ,బుల్లెట్ దెబ్బలు వారికి తగలేదని అన్నారు. 4,500 మంది కమ్యూనిస్టులు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించారని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నేతలు సెప్టెంబర్ 17పై కల్లబొల్లి మాటలు బంద్ చేయాలని నారాయణ హితవు పలికారు.



# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

## అక్రెడిటేషన్ విధానంపై కార్యాచరణ ప్రణాళిక

## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవిగుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్ఒ జి.మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రెడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్‌పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాతూ జర్న లిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీచర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఒ జారీ చేసిందని, తెలంగాణ ఏర్పడ్డాక ఆ ఊసే ఎత్తలేదన్నారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించా మని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రెడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు.

జర్నలిస్టులకు అవార్డులను పునరు ద్ధరించాలన్న ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 21 యేళ్ల జైలు

## నల్గొండ న్యాయస్థానం సంచలన తీర్పు!

## బాలికకు రూ.10 లక్షల పరిహారం

**చిట్యాల రూరల్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు దోమల రాములుకు 21 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ నల్గొండ జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి సోమవారం తీర్పు చెప్పారు. పరిహారం కింద బాలికకు రూ.10 లక్షలు చెల్లించా లంటూ న్యాయమూర్తి తన తీర్పులో ఆదేశించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన దోమల రాములు 2018 ఫిబ్రవరి 1న మద్యం మత్తులో ఆగ్రామంలోని ఓ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఇంట్లో ఒంటరిగా ఉండి టీవీ చూస్తున్న ఎనిమిదేళ్ల బాలికను బెదిరించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పగా తండ్రి ఫిబ్రవరి 11న చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాములుపై పోక్సో కేసు నమోదు చేసి కె. భాస్కర్ రెడ్డి, డి. సైదాబాబు, కె. పాండురంగారెడ్డి దర్యాప్తు చేపట్టి న్యాయస్థానంలో నేరారోపణ పత్రాన్ని దాఖలు చేశారు. ఈకేసు ఎనిమిదేళ్లుగా నల్గొండ జిల్లా పోక్సో న్యాయస్థానంలో విచారణ కొనసాగింది. సుదీర్ఘ విచారణ అనంతరం 2025 సెప్టెంబర్ 15న (నేడు సోమవారం) నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితుడికి పైవిధంగా శిక్ష విధించింది. ప్రాసిక్యూషన్ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదించారు. న్యాయ సలహాదారుగా భరోసా కేంద్రం లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన వ్యవహరించారు.

# గోదావరి నదీపరీవాహక ప్రాంతం మూడు భాగాలుగా అధ్యయనం

## డబ్ల్యుఐఐ డీన్ రుచిబదోలా

**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** గోదావరి పరివాహక ప్రాంతాన్ని మూడు భాగాలుగా అధ్యయనం చేశామని మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణలో గోదావరి తక్కువ కాలుష్యానికి గురైందని డబ్ల్యుఐఐ (వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా) డీన్ డాక్టర్ రుచిబదోలా అన్నారు. సోమవారం వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఐఐ) ఆధ్వర్యంలో ఒక ప్రైవేట్ హోటల్లో సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ భారతదేశంలోని నదుల పర్యావరణ పరిస్థితులను అంచనా వేసి వాటి సంరక్షణ కోసం సరైన ప్రణాళికలు అమలు చేయడానికి మొత్తం 7 నదులను ఎంపిక చేసినట్ల తెలిపారు.నదుల్లో ఇసుక క్వారీల నియంత్రణ సరైన విధంగా అమలు కావడంలేదని, మితిమీరిన ఇసుక తవ్వకాల వల్ల భవిష్యత్తులో ఆనకట్టలు, వంతెనలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు.అలాగే, నదీ జలాల పక్కన నీటిని శుద్ధి చేసి చెట్లు, గడ్డి జాతుల మొక్కలు నాటాలని సూచించారు. సుమారు 25 ఏళ్ల క్రితం భారతదేశంలోని నదులు, చెరువుల్లో విదేశీ జాతుల చేప పిల్లలను (ప్రధానంగా ఆఫ్రికన్ జాతి) విడిచారని, ప్రస్తుతం అవి స్థానిక భారతీయ చేపల కంటే ఎక్కువగా విస్తరించినట్లు గుర్తించామని తెలిపారు.ముఖ్యంగా కార్ప్ టిలాపియా అనే చేపలు దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు.

వలల వాడకం విషయంలో కూడా ప్రత్యేక దృష్టి అవసరమని నిపుణులు సూచించారు. చిన్నవల్ల చేపలను కూడా పట్టే విధంగా వలలను ఉపయోగించడం వల్ల స్థానిక జాతుల పెంపకం దెబ్బతింటుందని, ఇది భవిష్యత్తులో చేపల జనాభా తగ్గిపోవడానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అందువల్ల మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతిలో వలలను వాడాలని, చిన్న చేపలకు పెరుగుదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.గోదావరి పరివాహక ప్రాంతంలోని పర్యావరణ పరిస్థితులను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా మాత్రమే నది జీవవ్యవస్థను కాపాడగలమని,రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతోసమన్వయం చేసుకొని సంరక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అటవీ దళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డాక్టర్ సువర్ణ జియోలాజిక్ సర్వే ఆఫ్ ఇండియా సైంటిస్ట్ పాండి,పిసిబి నుంచి డాక్టర్ ప్రసాద్,గోదావరి రివర్ మేనేజింగ్ బోర్డ్ మెంబెర్(టెక్నికల్) ఇరిగేషన్, సిసిఎంబి చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఉమాపతి, సిసిఎంబి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కార్తికేయన్, బయో డైవర్సిటీ నుంచి శిల్పి శర్మ తదితరులు పాల్గొన్నారు.




జూబ్లీహిల్స్ నియోజక వర్గం వెంగళరావునగర్ డివిజన్ బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కెటిఆర్

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలి: మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు బూత్ స్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో దివంగత ఎమ్మెల్యే సతీమణి మాగంటి సునీత గోపినాథ్‌తో పాటు ఎల్బీనగర్ ఎమ్మెల్యే వెంగళరావునగర్ నగర్ డివిజన్ ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ జూబ్లిహిల్స్ విజయంతోనే గోపినాథ్‌కు ఘన నివాళి అన్నారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దే అని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంటు విషయంలో విద్యార్థులను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అధికారంలోకి రాగానే 20వేలకోట్ల ఫీజు రియింబర్సుమెంటు అందించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలకు ఉద్యోగ జీతాలకు డబ్బులు పూర్తిగా ఖర్చు అవుతున్నాయని ఫీజు రియింబర్సుమెంటుకు డబ్బులు లేవని ఉపముఖ్యమంత్రి చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అందుకు నిదర్శనగా మిరియాలగూడ ఎమ్మెల్యే గన్‌మాన్ ఏకంగా లారీ యూరియాను అక్రమంగా ఎత్తుకెళ్ళిపోయాడని గన్‌మానే యూరియా ఎత్తుకుపోతే ఎమ్మెల్యే ఎంత ఎత్తుకుని పోయాడో అన్నారు. దోపిడీలకు బ్రాండ్ అంబాజిడర్‌గా కాంంగ్రెస్ పనిచేస్తుందన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## ప్రైవేటు కళాశాలల మేనేజ్‌మెంట్ నిర్ణయానికి మద్దతు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్లు కాలేజీలు బంద్‌కు బిజెపి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాలేజీలకు భారీగా బకాయిలు పెరగడంతో, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదురయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలు తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితికి వచ్చాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ చర్య వల్ల ఏర్పడిన పరిస్థితి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు పైగా ఉన్నప్పటికీ, రెండేళ్లుగా ఒక్క పైసా కూడా విడుదల చేయడం లేదని, ఫీజు రీయింబర్స్ మెంట్ లేకపోవ డంతో ప్రైవేట్ కాలేజీలు ప్రొఫెసర్లు, లెక్చరర్స్, టీచర్లకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం గత ఆరు నెలలుగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో మాట్లా డుతూ మేమ త్వరలో పరిష్కారం చేస్తాం" అని చెప్పినా, ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం గానీ పెండింగ్ బకాయిలు విడుదల చేయలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డులు ఇస్తామని వాగ్దానం చేసింది. కానీ ఈ వాగ్దానం ఇప్పటి వరకు అమలుకావడం లేదన్నారు. విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీదే ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మరింత కూలిపోయే పరిస్థితికి లోనవుతుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1000 కోట్లు నిధులు ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ రాష్ట్రంలో పరిస్థితి రిటైర్డ్ టీచర్లకు పెన్షన్లు కూడా ఇవ్వని పరిస్థితి దాపురించింది. భారతీయ జనతా పార్టీ ప్రైవేట్ మేనేజ్మెంట్స్ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా మద్దతు పలుకుతుందన్నారు. కొత్త యూనివర్సిటీలకు కనీసం భవన నిర్మాణాలు చేయకపోవడం సబబుకాదు. ఇప్పటికైనా అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు.

# సుంకాలు పెంచితే అమెరికాపై ప్రతిచర్య



## తీవ్రంగా హెచ్చరించిన చైనా

## భయపెట్టడం, ఒత్తిడి చేయడంతో సమస్యలు పరిష్కారం కావని హితవు

**బీజింగ్, సెప్టెంబరు 15:** తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో, జి-7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై చైనా తీవ్రంగా స్పందించింది. కేవలం ఏకపక్షంగా వేధించేందుకు ఆర్థిక బలప్రదర్శనకు ఇటువంటి చర్యలు చేపడతామని తీవ్రంగా ఆరోపించింది. వాషింగ్టన్ చెప్పినట్లు చేస్తే మాత్రం తాము ప్రతి చర్యలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించింది. ఓ పక్క స్పెయిన్ మాడ్రిడ్‌లో సోమవారం నుంచి ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ ప్రతిస్పందన రావడం గమనార్హం. రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ ప్రపంచంలోని ఇతర దేశాల వలే రష్యాతో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. 'అమెరికా చర్యల ఏకపక్ష వేధింపులు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనం. ఇవి తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయి. అంతేకాదుప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుంది. భయపెట్టడం, ఒత్తిడి చేయడం వంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైంది. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటే. కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కారం మార్గం లభిస్తుంది' అని పేర్కొన్నారు. ఏకపక్ష ఆంక్షలను చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఐరోపా, అమెరికా ఇప్పటికే రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయని గుర్తు చేశారు. ఇక తమ, రష్యా సంస్థల మధ్య సహకారం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందన్నారు.

నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా ట్రంప్ సంకేతం పంపారు. భారీ స్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.



చట్టవిరుద్ధ పద్ధతులుంటే

# బీహార్ 'సర్' రద్దుచేస్తాం

## సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) అనుసరిస్తున్న పద్ధతుల్లో ఏదైనా చట్టవిరుద్ధం అని తేలితే, బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను రద్దు చేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బీహార్‌లో చేపట్టిన సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాలపై సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. ఈ సందర్భంగా సర్ నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ చట్టాలను, తప్పనిసరి నిబంధనలను పాటించిందని తాము భావిస్తున్న సుప్రీం ధర్మాసనం పేర్కొంది. సర్ పరంగా తాము ఇచ్చే తుది తీర్పు బీహార్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి వర్తిస్తుందని స్పష్టం చేసింది. బీహార్ సర్ ఎక్సర్‌సైజ్‌పై తుది వాదనలు అక్టోబర్ 7న వింటామని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇంతకు ముందు, నిర్ణీత కాల వ్యవధుల్లో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయితే తమ ప్రత్యేక అధికార పరిధికి విఘాతం కలుగుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కు సంబంధించిన విధానంపై పూర్తి విచక్షణతో స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే అధికారం తమకు ఉందని పేర్కొంది. ఈ విషయంలో ఇతర సంస్థలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వేచ్ఛ తమకు ఉందని ఈసీ చెప్పింది. ఈ మేరకు వాదనలతో సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్‌ను ఎన్నికల సంఘం దాఖలు చేసింది. బీహార్‌లో చేపట్టిన సర్ కోసం 11 గుర్తింపు కార్డులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంది. అయితే వీటిలో ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున ఆందోళన చేశాయి. ఆధార్‌ను గుర్తింపు పత్రంగా పరిగణించాలని కోరుతూ, సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. దీనితో ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా పరిగణించాలని ఈనెల 8న సర్వోన్నత న్యాయస్థానం ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ అనేది వ్యక్తుల గుర్తింపునకు, నివాసానికి చట్టబద్ధమైన రుజువుగా మాత్రమే ఉంటుందని, అది పౌరసత్వాన్ని సూచించదని స్పష్టం చేసింది. ఈసీ బీహార్‌లో ఎస్ఐఆర్ చేపట్టి, సరైన ధ్రువీకరణ లేకుండా లక్షలాది మంది నిజమైన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తోందని విపక్షాలు విమర్శలు గుప్పించాయి.



## మహారాష్ట్ర గవర్నర్‌గా దేవవ్రత్ ప్రమాణం

**ముంబయి, సెప్టెంబరు 15:** మహారాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం ముంబైలోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా హాజరయ్యారు. కాగా, ఇటీవలే జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఆయన మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగారు.

# నెతన్యాహు జాగ్రత్త.. ఖతార్ మా మిత్రదేశం

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** గత వారం గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు దోహాలో సమావేశమైన హమాస్ నేతలపై 'సమ్మిట్ ఆఫ్ ఫైర్' పేరుతో ఇజ్రాయెల్ విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖతార్ తమకు చాలా ముఖ్యమైన మిత్ర దేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలని ఆ దేశ ప్రధాని నెతన్యాహును హెచ్చరించారు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ హమాస్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ ఖతార్ జోలికి మాత్రం వెళ్లొద్దని అన్నారు.

కాల్పుల విరమణకు సంబంధించి యుఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. మధ్యవర్తిత్వ సూత్రంపై జరిగిన దాడిగా అభివర్ణించింది. కాగా భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి. మరోవైపు- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. గాజా సమస్యకు పరిష్కారం ఏమిటనేది ఇజ్రాయెల్ అధికారుల్ని అడిగేందుకు ఆయన అక్కడికి వెళ్లినట్లు సమాచారం. అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం తాము చేసిన దాడులను సమర్థించుకున్నారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. ఆయన ఓ విడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ నాడు యుఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడులకు కారణమైన ఉగ్రవాదులు ఏదేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా ఏ విధంగా చెప్పిందో ప్రస్తుతం తాము కూడా అదే చేశామని అన్నారు.

# విదేశీ ఉద్యోగులను నియమించుకోండి

## దక్షిణ కొరియా దెబ్బకు దిగొచ్చిన డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** అమెరికా పరిశ్రమల్లో విదేశీ ఉద్యోగుల అవసరం ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. యుఎస్‌లో పెట్టుబడుల గురించి తాము ఆలోచిస్తామంటూ దక్షిణ కొరియా నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో అధ్యక్షుడు దెబ్బకు దిగొచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి అక్రమ వలసల విషయంలో కఠినవైఖరి అవలంబిస్తు న్నారు. వారిని గుర్తించి, వెనక్కి పంపిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల జార్జియాలో 475 మంది అక్రమ వల సదార్లను నిర్బంధినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకటించింది. జార్జి యాలో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ కంపెనీ ప్లాంట్‌లో దక్షిణ కొరియా వాసులు అక్రమంగా పనిచేస్తున్నారన్న సమాచారం ఆధా రంగా ఈ రైడ్ జరిగింది. ఇక్కడ అదుపులోకి తీసుకున్న వారిలో ఆ దేశవాసులే ఎక్కువగా ఉన్నారు. ఇది రెండుదేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జె మ్యూంగ్ స్పందించారు. 'ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మా వ్యాపార సంస్థలు యుఎస్‌లో పెట్టుబడులు పెట్టడానికి వెనకడతాయి' అని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'సంక్లిష్టమైన ఉత్పత్తులను తయారుచేస్తోన్న విదేశీ కంపెనీలు అమెరికాలో భారీ పెట్టుబడులు పెట్టిన సమయంలో నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరం అవుతుంటారు. కొంతకాలం నిపుణులైన కార్మికులను వారు మా దేశానికి తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. వారి నుంచి మన కార్మికులు శిక్షణ పొందాలి. లేకపోతే ఆ భారీ పెట్టుబడుల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. మేం ఆ విదేశీ సంస్థల ఉద్యోగులను స్వాగతిస్తున్నాం. మేం వారి నుంచి నేర్చుకొని, వారికంటే మెరుగ్గా రాణిస్తాం' అని ట్రంప్ రాసుకొచ్చారు.



## 30 యేళ్లుగా ఉన్నా సరైన పత్రాలులేవని పంజాబీ వృద్ధురాలి అరెస్టు

**వాషింగ్టన్, సెప్టెంబరు 15:** అక్రమ వలసలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న విదేశీయులను ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించి, వారిని జైలుకు తరలించడం లేదా స్వదేశానికి పంపించడం చేస్తున్నారు. ఈ క్రమంలో నార్తర్న్ కాలిఫోర్నియాలోని ఈస్ట్ బేలో నివాసం ఉంటున్న హర్జిత్ కౌర్ (73)ను అధికారులు గత సోమవారం అదుపులోకి తీసుకున్నారు.సరైన పత్రాలు లేవని ఆమెను జైలుకు పంపించారు. దీనిపై కౌర్ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక పం జాబీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# రాజకీయ పార్టీలకు 'పోష్' వర్తింపచేయలేం

## పార్టీలను పనిప్రదేశంగా గుర్తించలేం..

## పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ సెప్టెంబరు 15:** రాజకీయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్) కింద రక్షణ కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. రాజకీయ పార్టీలకు, కార్యకర్తలకు మధ్య యజమానిఉద్యోగి సంబంధం ఉండదని, కాబట్టి రాజకీయ పార్టీలను "పని ప్రదేశం"గా పరిగణించలేమని సోమవారం స్పష్టం చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. రాజకీయ పార్టీలను 'పోష్' చట్టంలోని 'పని ప్రదేశం' నిర్వచనం కిందకు ఎలా తీసుకురాగలమని ధర్మాసనం ప్రశ్నించింది. పార్టీకి, దాని కార్యకర్తలకు మధ్య యజమానిఉద్యోగి బంధం లేనప్పుడు, ఈ చట్టం వర్తింపజేయడం సాధ్యం కాదని అభిప్రాయపడింది. అడ్వకేట్ యోగమాయ ఎం.జి. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. 2022 మార్చిలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆమె ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. యజమానిఉద్యోగి సంబంధం లేనందున, రాజకీయ పార్టీలు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను (ఐసీసీ) ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని అప్పట్లో కేరళ హైకోర్టు తీర్పు ఇచ్చింది. కేరళ హైకోర్టు తీర్పు వల్ల రాజకీయ, సినీ, మీడియా వంటి అనధికారిక రంగాలలో పనిచేస్తున్న ఎంతో మంది మహిళలు పోష్ చట్టం రక్షణకు దూరమవుతున్నారని పిటిషనర్ వాదించారు. యజమాని, ఉద్యోగి , పని ప్రదేశం వంటి పదాలకు చట్టంలో విస్తృత అర్థం ఉందని, కానీ హైకోర్టు తీర్పు దాని స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 19(1), 21 కింద కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషన్‌లో ఆరోపించారు. గత నెలలో కూడా ఇదే తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సీజేఐ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే తిరస్కరించింది. అయితే, కేరళ హైకోర్టు తీర్పును ప్రత్యేకంగా ఎస్ఎల్‌పీ ద్వారా సవాలు చేయవచ్చని అప్పుడు సూచించింది. కాగా, గతేడాది డిసెంబర్‌లో ఇలాంటి మరో పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఈ విషయంలో ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించడం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### మాజీ ఐఎఎస్ పూజాఖేడ్కర్‌పై కిడ్నాప్ కేసు



**ముంబయి, సెప్టెంబరు 15:** మహారాష్ట్రకు చెందిన మాజీ ఐఏఎస్ ఆఫీసర్ పూజా ఖేడ్కర్ పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. తన కారును ఢీ కొట్టాడనే కోపంతో ఓ డ్రైవర్ ను తన ఇంట్లోని ఓ గదిలో బంధించిందని ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదుతో పూజా ఖేడ్కర్ పై కిడ్నాప్ కేసు పెట్టారు. నకిలీ సర్టిఫికెట్లతో ఐఏఎస్ కు ఎంపికైన పూజా ఖేడ్కర్ ను కేంద్రం ఇప్పటికే ఉద్యోగంలో నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై ఆమె న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇటీవల నవీ ముంబైలో ఓ కాంక్రీట్ మిక్సర్ ట్రక్ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. అయితే, ఆ తర్వాత మిక్సర్ ట్రక్ డ్రైవర్ కనిపించకుండా పోయాడు. డ్రైవర్ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు సదరు ప్రమాదానికి గురైన కారును పూజా ఖేడ్కర్ ఇంటి ఆవరణలో గుర్తించారు. కారును పరిశీలించి, యజమానిని ప్రశ్నించేందుకు వెళ్లిన పోలీసుల పట్ల పూజా ఖేడ్కర్ తల్లి మనోరమ ఖేడ్కర్ అనుచితంగా ప్రవర్తించారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ గేటు తీసేందుకు నిరాకరించారు. కాసేపటి తర్వాత బలవంతంగా గేటు తెరిచి లోపలికి వెళ్లిన పోలీసులు ఇంట్లోని ఓ గదిలో బంధించిన మిక్సర్ ట్రక్ డ్రైవర్ ను గుర్తించి విడిపించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో న్యూడ్‌పార్టీ!

## రూ.40వేలు ప్రవేశరుసుం..

## ఆన్‌లైన్‌లో ఆహ్వానాల చక్కర్లు

## ఆర్గనైజర్లు, అనుమానితుల అరెస్టులు



**రాయ్‌పూర్, సెప్టెంబరు 15:** ఛత్తీస్‌ఘర్ రాజధానిలో ఈనెల 21వ తేదీ న్యూడ్‌పార్టీ జరుగుతుందన్న సోషల్‌మీడియా ప్రచారంపై పోలీసులు స్పందించారు. రంగంలోకి దిగిన రాయ్‌పూర్ పోలీసులు అనుమానితులు అనేక మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆర్గనైజర్లుగా అనుమానిస్తున్న వారిని సమగ్ర విచారణజరిపి మరింతగా ముందుకు వెళతామని పోలీస్ అధికారులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలనుంచి అర్ధరాత్రి దాటేంతవరకూ కూడా ఈ న్యూడ్‌పార్టీ ఉంటుందని, ఇందుకుగానుప్రవేశ రుసుం రూ.40వేలుగా ప్రకటించారు. అంతే కాకుండా ఈమొత్తంలో ఆరాత్రి బసచేసేందుకు గదికూడా కేటాయిస్తామని ప్రచారంచేసారు. ఒక్కసారిగా నెట్‌లో ఈపోస్టులు వైరల్ అయ్యాయి. హైపర్‌క్లబ్ మేనేజర్ జేమ్స్‌బ్యాక్, సంతోష్ జెవాని, అజయ్ మహాపాత్ర, ఎస్ఎస్‌గుప్త, టినుసింగ్, దేవేంద్ర అందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తునానమని, మరి కొందరు అనుమానితులను కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్ చీఫ్ దీపక్ బైజ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి ఇలాంటి చట్టవ్యతిరేక శక్తులకు రక్షణ ఇస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వ్యవస్థలు క్షీణిస్తే ఇలాంటి న్యూడ్ పార్టీలు ప్రారంభం అవుతాయని, సోషల్‌మీడియాలో పోస్టర్లు వైరల్ అవుతున్నాయని అన్నారు. అయినా కూడా ప్రభుత్వం సైలెంట్‌గా ఉందని, బిజెపి హయాంలో చట్ట వ్యతిరేక శక్తులు మరింతగా రెచ్చిపోతున్నారని ఆయన గుర్తుచేసారు. పలుకుబడి ఉన్న వ్యక్తులు మాత్రమే ఇలాంటి పార్టీలునిర్వహిస్తారని చెప్పారు. హోంమంత్రి తన శాఖపై పట్టుకోల్పోయారని ప్రతిరోజు ఒక కొత్తకుంభకోణం వెలుగులోకి వస్తోందని, నేరగాళ్లు ప్రభుత్వాన్ని డామినేట్ చేస్తున్నారన్నారు. అయితే డిప్యూటీ సీఎం విజయ్‌శర్మ మాట్లాడుతూ ఈ సమాచారం తన దృష్టిలో లేదని, ఇలాంటి వాటిని ఎంతమాత్రం సహించబోమని, అనుమతులు ఇవ్వమని సరికదా కఠిన చర్యలు కూడా ఉంటాయని హెచ్చరించారు. ఛత్తీస్‌ఘర్ మహిళాకమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కిరణ్మయి నాయక్ రాయ్‌పూర్ ఎస్పీకి లేఖరాస్తూ 48 గంటల్లోతనకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఎస్పీతోపాటు సైబర్‌సెల్‌చీఫ్‌ను కూడా విచారణ చేయాలని, నిర్వాహకులు, ప్రాయోజితంచేసే ప్రముఖులు, ఆహ్వానాలూన్‌లైన్‌లో సర్క్యులేట్ చేసిన వారిని వెంటనే అరెస్టుచేయాలనికోరారు. రోజువారి ప్రగతిని కమిషన్‌కు నివేదించాలని కూడా మహిళాకమిషన్ ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు.

## అరుణాచల్ దిబాంగ్ నదిపై మెగా డ్యామ్‌నిర్మాణం

### చైనాకు దీటుగా భారత్ ముందడుగు

**ఇటానగర్, సెప్టెంబరు 15:** చైనాకు ధీటుగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని దిబాంగ్ నదిపై భారత్ మెగా డ్యామ్ నిర్మిస్తోంది. జల విద్యుత్ కేంద్రంతో పాటు డ్రాగన్ విడుదల చేసే వరదను తట్టుకునేలా డ్యామ్‌ను నిర్మించనుంది. భారత సరిహద్దుల్లో టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మిస్తున్న నేపథ్యంలో వ్యూహాత్మక భద్రతలో భాగంగా భారత్ కూడా మెగా డ్యాంకు శ్రీకారం చుట్టింది. అరు



ణాచల్ ప్రదేశ్‌లోని దిబాంగ్‌నదిపై 17వేల కోట్లతో మెగా డ్యాంను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ భారీ డ్యాం ద్వారా పెద్ద మొత్తంలో నీటి విడుదల చేసి భారత్‌లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదం ఉందని అనుమానాలు ఉన్నాయి. చైనా కుట్రలను తిప్పికొట్టే లక్ష్యంతో భారత్ కూడా అరుణాచల్‌లో మెగా డ్యాం నిర్మాణం చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. 2032 కల్లా ఈ మెగా డ్యాంను అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులు సాగుతున్నాయి. చైనా ప్రాజెక్టు పూర్తైతే భారత్‌లోని బ్రహ్మపుత్రకు ప్రమాదమేనని భావిస్తోంది. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా ఇటీవల భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది. దీనిపై భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేశాయి. చైనా జల విద్యుత్ ప్రాజెక్టు ప్రభావం దిగువన ఉన్న దేశాలపై పడుతుందని భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. చైనా ప్రాజెక్టు పూర్తైతే భారత్‌లోని బ్రహ్మపుత్ర నది పూర్తిగా ఎండిపోయే ప్రమాదముంది. ఈ ప్రాజెక్టును వాటర్ బాంబుగా వినియోగించుకొని, భారత్‌లో కృత్రిమ వరదలు సృష్టించే ప్రమాదముందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి.

### హిట్ అండ్ రన్ బిఎండబ్ల్యు కేసులో డ్రైవర్ అరెస్టు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశరాజధాని ఢిల్లీలో జరిగిన బీఎండబ్ల్యూ కారు హిట్ అండ్ రన్ కేసులో ఆ కారు డ్రైవర్ గగన్‌ప్రీత్‌ను అరెస్టు చేశారు. ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ నవజ్యోత్ సింగ్, ఆయన భార్య సందీప్ కౌర్ బైక్‌పై వెళ్తుండగా ఆ వాహనాన్ని బీఎండబ్ల్యూ కారు ఢీకొన్నది. ఆదివారం జరిగిన ఆ ప్రమాదంలో ఆర్థికశాఖ ఆఫీసర్ నవజ్యోత్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన భార్య తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఇదే ప్రమాదంలో గాయపడ్డ బీఎండబ్ల్యూ డ్రైవర్ గగన్‌ప్రీత్ హాస్పిటల్‌లో చికిత్స పొందింది. ఆమెను సోమవారం పోలీసులు అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. హిట్ అండ్ రన్ ఘటనలో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిరక్ష్యపూరిత డ్రైవింగ్ కింద సెక్షన్ 281, ప్రమాదభరిత ప్రవర్తన కింద 125 బీ , హత్యాయత్నం కింద 105 సెక్షన్, తప్పుడు సమాచారం ఇచ్చిన కేసులో 238 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డ్యామేజ్ చెందిన వాహనాన్ని ఎఫ్ఎస్ఎల్ బృందం తనిఖీ చేసింది. బీఎండబ్ల్యూ కారును ఓ మహిళ డ్రైవ్ చేసిందని, సెంట్రల్ వర్జ్‌ను ఢీకొన్న తర్వాత ఆ వాహనం కంట్రోల్ తప్పి, బైక్‌ను ఢీకొన్నదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

### వర్క్‌ఫ్రం హోం కాదు వర్క్‌ఫ్రం థియేటర్

**బెంగళూరు, సెప్టెంబరు 15:** సినిమా థియేటర్‌కు వెళ్లేది కాసేపు రిలాక్స్ అవ్వడానికి. కానీ, ఆ చీకట్లో వెండితెరపై సినిమా వెలుగుతుంటే, ఓ యువతి మాత్రం తన ల్యాప్‌టాప్ ఆన్ చేసుకుని ఆఫీస్ పనిలో మునిగిపోయింది. బెంగళూరులో చోటుచేసుకున్న ఈ వింత ఘటనకు సంబంధించిన ఫొటో ఇప్పుడు ఇంటర్నెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. నగరంలోని కార్పొరేట్ వర్క్ కల్చర్‌పై తీవ్రమైన చర్చకు దారితీసింది. లోక అనే సినిమా చూసేందుకు బెంగళూరులోని ఓ థియేటర్‌కు ఓ ఉద్యోగి వెళ్లాడు. తన ముందు వరుసలో కూర్చున్న ఓ యువతి ల్యాప్‌టాప్ ఓపెన్ చేసి తీవ్రంగా పనిచేస్తుండటం గమనించాడు. ఈ దృశ్యాన్ని ఫొటో తీసి రెడిట్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశాడు. బెంగళూరులో ఉద్యోగుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనం అంటూ దానికి ఓ వ్యాఖ్యను జోడించాడు. ఈ ఫొటో క్షణాల్లో వైరల్‌గా మారింది. నెటిజన్లు ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్నారు.

### కేరళలో 67కు పెరిగిన అమీబా కేసులు



**తిరువనంతపురం, సెప్టెంబరు 15:** కేరళలో మెదడు తినే అమీబా కేసుల సంఖ్య 67కు చేరింది. తాజాగా 17ఏళ్ల బాలుడికి అమీబిక్ మెనింగో ఎన్‌సెఫలిటిస్ అనే అరుదైన ఇన్ఫెక్షన్ సోకింది. స్నేహితులతో కలిసి అక్కులం టూరిస్ట్ విలేజ్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత ఆ యువకుడు ఈ వ్యాధి బారినపడినట్లు ఆరోగ్యశాఖ అధికారులు నిర్ధారించారు. దీంతో ఆ స్విమ్మింగ్ పూల్‌ను అధికారులు మూసివేశారు. నీటి నమూనాలు సేకరించి పరీక్ష కోసం పంపారు. కాగా, మెదడు తినే అమీబా వ్యాధి కారణంగా కేరళలో గతవారం ఒకే నెలలో ఐదో మరణం సంభవించింది. మలప్పురం జిల్లాలోని వండూర్‌కు చెందిన 56 ఏళ్ల శోభనకు ఈ వ్యాధి సోకింది. కోజికోడ్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె మరణించింది. అదే హాస్పిటల్‌లో చికిత్స పొందిన సుల్తాన్ బతేరీకి చెందిన 45 ఏళ్ల రతీష్ అనే మరో రోగి కూడా అదే వ్యాధితో చనిపోయాడు.

# మాదేశాన్ని మాకిచ్చేయండి

## లక్షలాదిమంది ఆందోళనలతో దద్దరిల్లిన లండన్ వీధులు

**లండన్, సెప్టెంబరు 15:** బ్రిటన్‌లో వలసదారుల సంఖ్య పెరిగిపోవడంపై స్థానికుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తమ దేశాన్ని తమకే వదిలేయాలంటూ లక్షలాది మంది లండన్ వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. "మా దేశాన్ని మాకు ఇచ్చేయండి" అనే నినాదాలతో లండన్ నగరం దద్దరిల్లింది. ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారడంతో పోలీసులతో ఘర్షణ చోటుచేసుకుంది. జాతీయవాద నేత టామీ రాబిన్సన్ నేతృత్వంలో లక్ష మందికి పైగా నిరసనకారులు యూకే జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు ఉండే వైట్‌హాల్ ప్రాంతంలోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో 26 మంది పోలీసు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పాలస్తీనా, ఇస్లామిక్ స్టేట్ జెండాలను చించివేసి తమ నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. నియంత్రణ లేని వలసలతో బ్రిటన్ వేగంగా పతనమవుతోంది. మీరు హింసను ఎంచుకోకపోయినా, హింసే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తోంది.దాన్ని ఎదుర్కోవాలి, లేదంటే ప్రాణాలు వదలాలి. ఇదే వాస్తవం అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, టామీ రాబిన్సన్ నిరసనకు వ్యతిరేకంగా పలువురు బ్రిటన్ ఎంపీలు, వామపక్ష నేతలు, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు సుమారు 5 వేల మందితో కౌంటర్ ర్యాలీ నిర్వహించారు. రాబిన్సన్ మద్దతుదారులను జాత్యహంకారులుగా, మహిళా వ్యతిరేకులుగా వారు ఆరోపించారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాల నుంచి వలసలు, శరణార్థుల సంఖ్య పెరిగిపోవడంతో తమ సంస్కృతి దెబ్బతింటోందని, నేరాలు అధికమవుతున్నాయని బ్రిటన్‌లోని జాతీయవాద వర్గాలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూకే ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2024చివరి నాటికి దేశంలో 5,15,697 మంది అధికారిక శరణార్థులు ఉన్నారు. మరో లక్షా 24 వేల మందికి పైగా ఆశ్రయం కోసం చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. చట్టవిరుద్ధంగా దేశంలో నివసిస్తున్న వారి సంఖ్య 10 నుంచి 15 లక్షల వరకు ఉండవచ్చని అంచనా.

16-09pg6exHMNWJQE.qxd:16-09pg6exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



# రాష్ట్రంలో సోలార్ విప్లవం- 2026 మార్చి నాటికి 2.93 లక్షల సౌర విద్యుత్తు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం 12,762 మెగావాట్ల పీక్ లోడ్‌ను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ సీఎస్, ఇంధన శాఖ కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. మేనిఫెస్టోలోని విద్యుత్ సబ్సిడీ పథకాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలుయ్యాయన్నారు. మార్చి 2026 నాటికి 2.93 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లను సోలార్‌గా మార్చనున్నామన్నారు. తిరుపతి జిల్లా అత్యధిక విద్యుత్ వినియోగ జిల్లాగా నిలిచింది. స్మార్ట్ గ్రిడ్ ఆధునీకరణ వేగవంతమవుతోందన్నారు. 4వ కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర విద్యుత్ రంగం పై సమగ్రమైన వివరణ ఇస్తూ పునరుత్పాదక ఇంధన విస్తరణ మరియు గ్రిడ్ ఆధునీకరణకు సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు. రాబోయే నెల్లో అనగా అక్టోబర్ 2025 నుండి మార్చి 2026 వరకు రాష్ట్రం 12,762 మెగావాట్ల అంచనా పీక్ లోడ్‌ను చేరుకునే స్థితిలో ఉందని, రోజువారీ డిమాండ్ 207 నుండి 250 గిగ్ వరకు ఉంటుందని చెప్పారు. 21,728 మెగావాట్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉన్నప్పటికీ, దాదాపు 50 పునరుత్పాదక ఇంధన వనరుల నుండి వస్తుంది, వీటి అనిశ్చిత స్వభావం వల్ల 24 గంటల డిమాండ్ తీర్చడంలో సవాళ్ళు ఎదురవుతున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 10, 2025న రాష్ట్రం 12,527 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను నమోదు చేసిందని, సెప్టెంబర్ 2025లో ఇంధన వినియోగం 2,974 మెగావాట్లకు చేరుకుందని నివేదించారు. ముఖ్యంగా, గత సంవత్సరంతో పోల్చితే నెలవారీ డిమాండ్ 15.38 పెరిగింది, ఇది రాష్ట్రంలో పెరుగుతున్న ఇంధన అవసరాలు,ఆర్థిక కార్యకలాపాలను చూపిస్తుందని వివరించారు. విద్యుత్ సబ్సిడీలకు సంబంధించిన అన్ని ప్రధాన మేనిఫెస్టో హామీలను విజయవంతంగా నెరవేర్చామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ధోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్ సరఫరా అందుతోందని, పవర్‌లూమ్‌లకు నెలకు 500 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, హ్యాండ్‌లూమ్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు లభిస్తోందని ధృవీకరించారు. హెయిర్ కటింగ్ సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా విస్తరించామని, రైతులకు రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రయోజనాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని భారీ పునరుత్పాదక ఇంధన చోదనను ప్రకటించారు. డిస్కంలు 2,93,587 వ్యవసాయ పంపసెట్ల సోలారైజేషన్‌కు టెండర్లను ఆహ్వానించామని, మొత్తం సోలార్ కెపాసిటీ దాదాపు 1,163 మెగావాట్లు ఉంటుందని వివరించారు. డెవలపర్లకు భూములను ఇస్తున్నామని, ఈ ప్రాజెక్టు మార్చి 2026 నాటికి పూర్తవుతుందని వివరించారు. అదనంగా, భారత ప్రభుత్వ కార్యక్రమంతో అనుసంధానించిన రూఫ్‌టాప్ సోలార్ కార్యక్రమం గురించి చర్చించారు. తిరుపతి జిల్లాలోని నారావారిపల్లె మరియు చిత్తూరు జిల్లాలోని నాడిమూరులో పైలట్ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేశామని, మొత్తం రూఫ్‌టాప్ సోలార్ కెపాసిటీ 393 ఘు ఉందని తెలిపారు. ప్రెజెంటేషన్‌లో 2025 వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం మరియు 2026 వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం మధ్య జిల్లా వారీ విద్యుత్ వినియోగ నమూనాలలో ఆసక్తికరమైన మార్పులను వెల్లడించారు. తిరుపతి జిల్లా 2026 వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 1,448 లీగట్ అత్యధిక విద్యుత్ వినియోగంతో జిల్లాగా నిలిచింది, మూడవ స్థానం నుండి పైకి ఎగబాకింది. అయితే విశాఖ జిల్లా 1,032 లీగట్ రెండవ స్థానానికి చేరుకుంది, గుంటూరు 923 లీగట్ మూడవ స్థానంలో ఉంది. ఈ ర్యాంకింగ్‌లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధి నమూనాలను ప్రతిబింబిస్తున్నాయని, విద్యుత్ వినియోగం ఆర్థిక కార్యకలాపాలు మరియు వృద్ధికి కీలక సూచికగా పనిచేస్తోందని తెలిపారు.



చిత్తూరులో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

## - ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం డిమాండ్

**చిత్తూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిష్కరించి ఈ రంగాలను బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఉపాధ్యాయ, విద్యారంగ ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రణభేరి ప్రచార బైక్ జాత సోమవారం పలమనేరులో ప్రారంభమై చిత్తూరుకు చేరుకుంది. ఈ జాతను ఉద్దేశించి ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగంలో చేసిన ప్రయోగాలు దుష్పరిణామాలకు దారి తీయడంతో వాటిని సరిదిద్దాలని ప్రస్తుత ప్రభుత్వంకు మొర పెట్టుకుంటే ప్రస్తుత ప్రభుత్వం సైతం నూతన విద్యా విధానం పేరుతో పాఠశాలలను పునర్వ్యవస్థీకరించడం వల్ల పాఠశాల వ్యవస్థలో 9 రకాలైన పాఠశాలలు ఆవిర్భవించాయన్నారు. దీని ఫలితంగా అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడంతో పాటు 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలి వెళ్ళడం జరిగిందన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. టీచర్లను బోధనకు పరిమితం చేయకుండా అనేక రకాల యాప్లతో ప్రభుత్వం వేధిస్తోందని, ఫలితంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం అవుతుండటం సహించరానిదన్నారు. బోధనేతర కార్యక్రమాలు తొలగిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం ఏకంగా ఉపాధ్యాయులకు సంబంధం లేని అనేక కార్యక్రమాలను ఉపాధ్యాయుల చేత చేయించడం నిత్యకృత్యంగా మారిందని ఆరోపించారు. దీని ఫలితంగా పాఠశాలల్లో బోధన కుంటుపడుతోందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియమించిన పిఆర్‌సి కమిటీ నిర్వీర్యం కావడంతో ప్రస్తుత ప్రభుత్వం వచ్చి 15 నెలలు పూర్తయినా ఇప్పటికీ పిఆర్‌సి కమిటీకి సంబంధించి ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు. ప్రభుత్వం సత్వరం పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, నివేదిక వచ్చి అమలు జరిగేలోపు 29 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, జివి రమణలు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు నాలుగు విడతల కరవు భత్యం మంజూరు కాకుండా పెండింగ్‌లో వున్నదని, ఉద్యోగ,

ఉపాధ్యాయులకు ఎలాంటి ఆర్థికపరమైన అంశాలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుత మాట విస్మరించి ఉపాధ్యాయ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు వివిధ రూపాల్లో చెల్లించాల్సిన 26 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, ఎస్.మణిగండన్‌లు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సహాధ్యక్షులు రెడ్డప్పనాయుడు, రెహానా బేగంలు, కోశాధికారి ప్రసన్నకుమార్, నాయకులు ఎస్‌పి భాషా, సిపి ప్రకాష్, కృష్ణమూర్తి, పంటపల్లి సురేష్, ఎం.పార్థసారథి, ఏకాంబరం, సరిత, బివి రమణ, పిసి బాబు, కె.శేఖర్, నిర్మల, యువరాణి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పలమనేరులో ప్రారంభమైన ఈ రణభేరి బైక్ ర్యాలీ జాత చిత్తూరు నుండి నగరి వరకు సాగి అక్కడ ముగియనుంది.

# మామిడి రైతుకు కేజీకి రూ.12 చెల్లించాలి

## - మార్కెట్ యార్డు నుండి కలెక్టరేట్ వరకు రైతుల బైక్‌ర్యాలీ - కలెక్టరేట్ ఎదుట మామిడి రైతుల నిరసన

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మామిడి సీజన్ ప్రారంభంలో మామిడి రైతుకు చెప్పినట్లు కేజీ మామిడిపై రూ.12 చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని మామిడి రైతులు డిమాండ్ చేశారు. మామిడి కేజీకి రూ.12 ధర చెల్లింపుపై సోమవారం మామిడి రైతులు కొంగారెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీజన్ ప్రారంభంలో ఇచ్చిన హామీ మేరకు మామిడి కేజీకి రూ.12 చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మామిడి రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మామిడి రైతులు మాట్లాడుతూ సీజన్ ప్రారంభంలో మామిడి కేజీపై రూ.12 చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు కేజీ మామిడిపై రూ.4 చెల్లిస్తే కేజీపై మిగిలిన రూ.8 ఫ్యాక్టరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు చెల్లించాల్సి వుందన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం చెప్పిన మేరకు మామిడి రైతులకు సబ్సిడీ ధర కేజీపై రూ.4 చెల్లించడానికి సిద్ధమైందన్నారు. ఫ్యాక్టరీలు సైతం మామిడి రైతుకు న్యాయపరమైన ధర చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీలు సైతం మామిడి కేజీపై రైతుకు రూ.8 చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఒకొక్క ఫ్యాక్టరీ ఒకొక్క ధరతో మామిడి రైతులకు చెల్లింపులు చేయడానికి సిద్ధం అవుతున్నాయన్నారు. అలా కాకుండా జిల్లాలోని ప్రతి ఒక్క ఫ్యాక్టరీ మామిడి రైతుకు కేజీపై రూ.8 కచ్చితంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలు కేజీపై రూ.8 చెల్లించకుంటే మామిడి రైతులు అక్టోబర్ నెల నుండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం మామిడి సంక్షేమ సంఘ నాయకులు జనార్ధన్, ఎ.హరిబాబుచౌదరిలు, సిమునీశ్వర్‌రెడ్డి, ఎ.రామానాయుడు, హేమలత, చిత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, మునిరత్నంనాయుడు, బెల్లంకొండ శ్రీనివాసులు, లవకుమార్‌రెడ్డి, సంజీవరెడ్డి, సందీప్, భారతి, త్యాగరాజులురెడ్డి, పెద్ద ఎత్తున మామిడి రైతులు పాల్గొన్నారు.మామిడి కేజీకి రూ.12 చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ విద్యాధరిని కలిసి వినతిపత్రం అందించడానికి వెళ్ళిన సమయంలో అక్కడ మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మామిడి రైతులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. మామిడి రైతులకు తమకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేజీ మామిడిపై రూ.12 చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరగా, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు జోక్యం చేసుకుని జిల్లాలోని మూడు ఫ్యాక్టరీలు కేజీపై రూ.6 చెల్లించడానికి సిద్ధంగా వున్నాయని చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మామిడి రైతులు జాయింట్ కలెక్టర్ ఎదుటే మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులుతో వాగ్వివాదంకు దిగారు.



## ప్రజా ప్రయోజనమే కలెక్టర్ల అంతిమ లక్ష్యం కావాలి : మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సంతృప్తి శాతం పెరిగేలా జిల్లా కలెక్టర్లు, అధికారులు పనిచేయాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు వినూత్నంగా ఉంటాయని, ఆయన ఆలోచనలు ఎంతో ముందుచూపుతో ఉంటాయన్నారు. ఆయన ఆలోచనలు, ఆకాంక్షలను ప్రజలవద్దకు చేర్చి, అవి ప్రతిఫలించేలా కృషి చేయడంలో జిల్లా కలెక్టర్లదే ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ పథకాలు జిల్లాల్లో సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా కలెక్టర్లేదనని, పథకాల అమలులో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా కృషి చేయాలన్నారు. గతంలో ప్రణాళిక శాఖ అంటే కేవలం ఏదో గణాంకా నమోదుకు మాత్రమే పరిమితమైన శాఖగా ఉండేదని, ఇప్పుడు ఆ శాఖను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆ శాఖను ఎంతో కీలకమైన శాఖగా మార్చారన్నారు.

## జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్ షిప్ 2025లో 3 బంగారు పతకాలు కైవసం చేసుకున్న నారాయణ విద్యార్థులు



**హైదరాబాద్,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక జాతీయ గ్రాప్లింగ్ (రెజ్లింగ్) ఛాంపియన్ షిప్ 2025లో నారాయణ విద్యార్థులు 3 బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయిలో సత్తాచాటారు.ఆయుష్ ఠాకూర్ , వైష్ణవి ఠాకూర్ అనే ఇద్దరు ప్రతిభావంతులైన నారాయణ విద్యార్థులు తమ నైపుణ్యం, కృషి, పట్టుదలతో జాతీయస్థాయిలో తమ విజయకేతనాన్ని ఎగురవేశారు.ఆయుష్ ఠాకూర్ యు11 విభాగంలో పోటీ పడి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఒకటి జి ఐ విభాగంలో (కిమోనో వంటి ప్రత్యేక డ్రస్‌అదే శైలి) మరియు మరొకటి న్నిబి విభాగంలో నేరుగా పట్టీలు, మార్పులతో జరిగే శైలి) వైష్ణవి ఠాకూర్, యు15 విభాగంలో బి। ఈవెంట్‌లోబంగారు పతకం సాధించారు. ఈ విజయాలు విద్యార్థుల పట్టుదలనే కాకుండా నారాయణ విద్యాసంస్థల సమగ్ర సహకారానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.చదువులో ఎటువంటి లోటు లేకుండా ఉండేందుకు, వారికి ప్రత్యేక తరగతులు, మార్గదర్శనం అందజేయడం ద్వారా నారాయణ తన బహుముఖ ప్రతిభా అభివృద్ధికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డా పి. సింధూర నారాయణ మాట్లాడుతూ "పట్టుదల, సరైన మార్గదర్శకత్వం.. అవకాశాలు కలిసి వచ్చినప్పుడు యువ ప్రతిభావంతులు ఎలాంటి సవాళ్లనైనా ధైర్యంగా ఎదుర్కొనగలరన్నారు. వైష్ణవి, ఆయుష్ విజయాలు మనకు వాటినే గుర్తు చేస్తున్నాయని వారి విజయం సహ విద్యార్థులకు ప్రేరణగా నిలిచే కాకుండా, నారాయణ నాలుగు దశాబ్దాలుగా పాటిస్తున్న విలువలు, శ్రేష్టతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు .నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ఆయుష్ ఠాకూర్, వ వైష్ణవి ఠాకూర్లకు ముందుగా అభినందనలు తెలిపారు. వారు సాధించిన ఘన విజయాలను గౌరవిస్తూ నారాయణ పాఠశాలలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వారి క్రీడాప్రతిభను ప్రోత్సహించడం, వారిని మరింత ప్రేరేపించడం, ఇతర విద్యార్థులను కూడా కలలు కనడానికి ఉత్సాహపరచడం నారాయణ విద్యాసంస్థల లక్ష్యమన్నారు. 46 ఏళ్ల విజయవంతమైన వారసత్వంతో, నారాయణ విద్యాసంస్థల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, ప్రతి విద్యార్థి క్రీడా కలలను, విద్యా లక్ష్యాలను నెరవేర్చడానికి అంకితభావంతో కొనసాగుతున్నాయి. "మీ కలలే మా కలలు" అనేది నారాయణ నినాదమన్నారు.

# టూరిజంపై 2029 నాటికి పెట్టుబడి.. 50,000 కోట్లు. 3 లక్షల ఉద్యోగాల లక్ష్యం : టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగం 2025-26 మొదటి త్రైమాసిక లక్ష్యాలను 22.14 శాతం సాధించి 10.70 వృద్ధిని కొనసాగించిందని ప్రధాన కార్యదర్శి పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్లుల సదస్సులో ఆయన మాట్లాడారు.. సేవల రంగం ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీలో అత్యధిక వాటా కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. 202526కి ..7,10,714 కోట్ల విలువైన సేవా రంగం పలు విభాగాలలో స్థిరమైన పనితీరు చూపింది. కమ్యూనికేషన్స్ 25.90 లక్ష్యాన్ని సాధించి అత్యధిక పనితీరుతో నిలిచింది, అయితే ట్రేడ్, హోటల్ మరియు రెస్టారెంట్ల రంగం ..25,702 కోట్ల జీవీఏతో 17.92 అసాధారణ వృద్ధిని నమోదు చేసింది.రూ.22,150 కోట్లుగా అంచనా వేయబడిన రవాణా రంగం 8.67శాతం స్థిరమైన వృద్ధిని చూపింది. టూరిస్టుల తాకిడి 6.89 కోట్ల నుండి 8.07 కోట్లకు (17.08 శాతం వృద్ధి), వాహనాల రిజిస్ట్రేషన్లు 25,487 నుండి 27,337కు (7.26శాతం వృద్ధి),విమాన ప్రయాణికుల సంఖ్య 13.09 లక్షల నుండి 15.85 లక్షలకు (21.1 శాతం వృద్ధి) పెరుగడం దీనికి కారణంగా వివరించారు.2029 నాటికి రూ.50,000 కోట్ల టూరిజం పెట్టుబడి మరియు 3 లక్షల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. విశాఖపట్నం నుండి పుదుచ్చేరి వరకు కార్డేలియా క్రూజ్, ట్యూడా మరియు అరకులో టెంట్ సిటీలు, విజాగ్‌లో 14 ఆకర్షణలను కవర్ చేసే హాప్‌ఆన్ హాప్‌ఆఫ్ బస్సులు, మరియు 150 క్యారవాన్లతో 25 క్యారవాన్ పార్కులువంటి కొత్త కార్యక్రమాలను విజయవంతంగా ప్రారంభించింది .. రాష్ట్రం టూరిజం శాఖకు 3,212 ఎకరాలను బదిలీ చేసింది, 750 ఎకరాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. జిల్లా కలెక్టర్లు తిరుపతిలో (120 ఎకరాలు) మరియు విశాఖపట్నంలో (50 ఎకరాలు) వ్యూహాత్మక భూమిని గుర్తించారు.

## విద్యుత్ రంగంలో సుస్థిర అభివృద్ధి కోసం ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

**విజయవాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల కాలంలో అనేక నూతన విధానాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయడం ద్వారా రాష్ట్ర విద్యుత్ రంగం విశేష ప్రగతి సాధించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడుతూ, పెట్టుబడులను ప్రోత్సహిస్తూ నాణ్యమైన, నమ్మకమైన నిరంతరాయ విద్యుత్ ను , భవిష్యత్ అవసరాలకు సరిపడేలా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం విజయవాడలోని సీఎస్ క్యాంప్ కార్యాలయంలో ఏపీ ఎస్ఈబీ ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన "ఆంధ్రప్రదేశ్ పవర్ ట్రెండ్స్" అనే న్యూస్ లెటర్ ను సీఎస్ ఆవిష్కరించారఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించారు.

# అనంతలో ఆర్డిటి లబ్ధిదారుల ఆందోళన

## - వేల సంఖ్యలో కదలి వచ్చి కలెక్టరేట్ ముట్టడి - జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)కి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ రెన్యూవల్ చేయకుండా కేంద్రం హోంశాఖ మొండికేసిందనే ఆక్రోశంతో వేల సంఖ్యలో లబ్ధిదారులు సోమవారం అనంతపురంకి తరలివచ్చారు. చిన్నా, పెద్ద, ముసలి, ముతక అన్న తేడా లేకుండా ఆర్డిటి లబ్ధిదారులు పెద్దఎత్తున చీమ పుట్టల్లా కదలి వచ్చి అనంతపురం వీధుల్లో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. సేవ్ ఆర్డిటి పేరుతో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొనడం ఒక ఎత్తైతే, పిడికలు బిగించి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఇవ్వాల్సిందే అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, అక్కడక్కడ తరలివచ్చిన వాహనాలను పోలీసులు అడ్డుకునేందుకు యత్నించగా లబ్ధిదారులు ప్రతిఘటించడంతో చేసేది లేక పోలీసులు చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదిన కూడా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. రెండవ విడుతగా సోమవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఆర్డిటి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం పొందిన లబ్ధిదారులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న కాలేజీ గ్రౌండ్‌లోకి లబ్ధిదారులంతా చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకున్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున కళాకారులు కూడా డప్పులు వాయిస్తూ తప్పెట్లు కొడుతూ, ఉరుములు వాయిస్తూ ఆందోళన కారులను ఉత్సాహ పరిచారు. గొరవయ్యలు కూడా పాల్గొన్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కలెక్టరేట్ వద్దకు చేరుకుని గంటల తరబడి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ విగ్రహం వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేసి కలెక్టరేట్ కార్యాలయంకు చేరుకున్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ పునరుద్ధరించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుకుంటే పని అవుతుందని ఎన్డీఏ ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటి ప్రజలకు సేవ చేసే విధంగా తోడ్పడాలని జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. రాయలసీమ జిల్లాలోనే కాకుండా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో వెనుకబడిన జిల్లాల్లో విస్తృతంగా సేవలు అందిస్తున్న ఆర్డిటిని రక్షించుకుంటామని పలు ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ బిసి సంఘాల నాయకులు వెల్లడించారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ నిలుపుదల చేయడంతో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోతాయని, ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా స్పందించడం లేదని, పరిస్థితి ఇలాగె కొనసాగితే ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని, జెఏసి నాయకులు హెచ్చరించారు. ఆర్డిటి సంస్థను విన్సెంట్ ఫెర్రర్ ప్రారంభించగా ఆ సంస్థ దశల వారీగా విస్తరించి లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆర్డిటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గాలకు ఎంతో న్యాయం జరిగిందని జేఏసి నాయకులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల్లో ఆణిముత్యాలను తయారు చేసేందుకు ఆర్డిటి ఎంతో కృషి చేస్తోందని, అనంతపురంలో క్రికెట్ స్టేడియం నిర్మించడంతో దేశ, విదేశాల నుంచి శిక్షకులను రప్పించి ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తోందని దేశంలో ఇతర రాష్ట్రాల క్రీడాకారులతో పోటీ పడే విధంగా ఆర్డిటి చర్యలు తీసుకుంటోందన్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న విన్సెంట్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న దృశ్యం

# బిసి యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు : మంత్రి సవిత

## సత్ఫలితాలిచ్చిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్

**విజయవాడ,సెప్టెంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** వ బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్ఫలితాలిస్తున్నాయి. వివిధ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ కోచింగ్ ను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం శిక్షణ అందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు. కూటమి ప్రభుత్వం అందజేసిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ, 241 మంది టీచర్ పోస్టులు సాధించగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ పోస్టులను కూడా బీసీ అభ్యర్థులు సాధించారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యంగా బీసీ యువతను ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డీఎస్సీ, సివిల్స్ సర్వీసెస్ కు ఉచిత కోచింగ్ అందజేసింది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ ద్వారా కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అందజేసింది. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వీసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని గొల్లపూడి బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ అందజేసింది. బీసీ యువత అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ ఎంతో దోహదం చేసింది. బీసీ స్టడీ సర్కిళ్ల ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి, ఆన్ లైన్ లో ద్వారా మరో 4,774 మందికి.. మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ డీఎస్సీ శిక్షణ అందజేశారు. వారిలో 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి నుంచి ఆరుగురు, చిత్తూరు నుంచి ఎనిమిది, పల్నాడు నుంచి ముగ్గురు, కడప నుంచి 12 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం,బాపట్ల, నంద్యాల నుంచి ఒక్కొక్కరు, అనంతపురం, ఏలూరు, శ్రీకాకుళం నుంచి ఏడుగురు చొప్పున, అన్నమయ్య, కోనసీమ నుంచి ముగ్గురు చొప్పున టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. గుంటూరు నుంచి 12 మంది, కాకినాడ నుంచి నలుగురు, ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆరుగురు, ప్రకాశం నుంచి ఎనిమిది మంది గురువులుగా ఎంపికయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు, తిరుపతి నుంచి 13 మంది, విశాఖపట్నం నుంచి అయిదుగురు, విజయనగరం నుంచి 14 మంది, వెస్ట్ గోదావరి 12 మంది బీసీ అభ్యర్థులుగా టీచర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు. మెగా డీస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూటమి ప్రభుత్వం అందజేసింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కోచింగ్ వల్ల కూడా బీసీ నిరుద్యోగ యువత ఎంతో లబ్ధిపొందింది. కేవలం అయిదు నెలల పాటు సాగిన ఈ కోచింగ్ వల్ల గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది, ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారు. ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.

# నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు నగరూర్‌లో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 15,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-నాందేడ్-బెంగళూరు మధ్య తిరిగే నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా కర్నూలు జిల్లాలోని నగరూర్ రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయం కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 16593 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18నుంచి ప్రతి రోజు ఉదయం నగరూర్‌కు 06-59/07-00గంటలకు తిరుగు ప్రయాణంలో నాందేడ్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 16594ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19నుంచి ప్రతిరోజు రాత్రి 8-19/20గంటలకు నగరూర్ నుంచి బయలుదేరుతాయి.

గుంతకల్లు, ఆదోని, రైల్వే స్టేషన్లలో ఇరువైపులా రాకపోకల్లో ఎలాంటి మార్పుల్లేవు.

Tera page-8.qxd OK:Tera page-8.qxd 1/1/02 7:19 AM Page 1



# తెర

## కెరీర్ డైలమా



పూజా హెగ్డేకు సరైన హిట్ వచ్చి మూడేళ్లు దాటిపోయింది.. కమిటైన సినిమాలు ఆగిపోవడం.. విడుదలైన సినిమాలు ఆడకపోవడంతో అమ్మడి కెరీర్ డైలమాలో పడింది. టాలీవుడ్ పట్టించుకోకపోవడంతో తమిళం, హిందీపై ఫోకస్ చేస్తున్నారు పూజా. అక్కడ్నుంచి ఆదరణ బాగానే ఉంది. అక్కడ కూడా పూజా నటించిన రెట్రో, కూలీ సినిమాలు అంచనాలు అందుకోలేదు. తమిళంలో బిజీగానే ఉన్నారు పూజా. విజయ్ జన నాయగన్ సినిమాతో పాటు కాంచన 4లో నటిస్తున్నారు. వీటితో కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హిందీలోనూ ఆఫర్స్ పర్లేదు. తెలుగులో మాత్రమే ఈమె కాస్త వెనకబడి ఉన్నారు. తాజాగా ఆ లోటు కూడా తీరిపోయింది. ఇక్కడ దుల్కర్ సల్మాన్ సినిమాలో అవకాశం వచ్చింది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నితిన్ హీరోగా ఓ స్పోర్ట్స్ డ్రామా రెడీ అవుతుంది. ఇందులో కూడా హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇష్క్ తర్వాత విక్రమ్, నితిన్ కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. దాంతో పాటు హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై సినిమాలో నటిస్తున్నారు. వెబ్ సిరీస్‌లకు కూడా ఓకే అంటున్నారు పూజా. ఇష్క్ తర్వాత విక్రమ్, నితిన్ కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. దాంతో పాటు హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై సినిమాలో నటిస్తున్నారు. వెబ్ సిరీస్‌లకు కూడా ఓకే అంటున్నారు పూజా.

## కొత్తగుందే..



కుబేరతో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ ఇడ్లీ కొట్టు సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ కొత్తగుందే సాంగ్ రిలీజ్ చేశారు. జివి ప్రకాష్ కుమార్ ఈ సాంగ్‌ని ఫీల్ గుడ్ మెలోడీ గా కంపోజ్ చేశారు. సింగర్స్ కృష్ణ తేజస్వి, శ్వేతా మోహన్ వోకల్స్ సాంగ్‌కి మరింత మెలోడీ వైబ్‌ని తీసుకొచ్చాయి. సామ్రాట్ నాయుడు ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. సాంగ్‌లో ధనుష్, నిత్యా మీనన్ కెమిస్ట్రీ చాల బ్యూటీఫుల్‌గా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్ లో వుంది. శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.


## మారెమ్మతో తొలి అడుగు

మాస్ మహారాజా రవితేజ బ్రదర్ యాక్టర్ రఘు కుమారుడు యంగ్ చాప్ మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ మారెమ్మతో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ హైఆక్టేన్ ప్రాజెక్ట్‌ను మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మాధవ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్, గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్‌లో మాధవ్ ఇంటెన్స్, రగ్గడ్ లుక్ లో ఆకట్టుకున్నారు. మాధవ్ కబడ్డీ కోర్ట్‌లో అడుగుపెడుతున్నట్లుగా ప్రజెంట్ చేసిన గ్లింప్స్ పవర్ ఫుల్‌గా వుంది. తనని ఫెరోషియస్‌గా ప్రజెంట్ చేసిన తీరు అదిరిపోయింది. విజువల్స్, బ్యాగ్ గ్రౌండ్ స్కోర్ టాప్ నాచ్ వున్నాయి. ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయికగా నటిస్తోంది. వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, వి.ఎస్.రూప లక్ష్మి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ అంకిరెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తున్నారు. దేవ్ రాథోడ్ ఎడిటర్, రాజ్‌కుమార్ మురుగేశన్ ఆర్ట్ డైరెక్టర్.



## నవంబరు 7న జటాధర

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ తాజాగా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. విజువల్ స్పెక్టకిల్ జటాధర నవంబర్ 7, 2025న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ డివైన్ ఎనర్జీతో అదిరిపోయింది. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా తో పాటు దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్ లాంటి అద్భుత తారాగణం స్క్రీన్‌పై కనువిందు చేయనున్నారు. జీ స్టూడియోస్ సీబీఓ ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ.. జటాధర సాధారణ సినిమా కాదు, ఇది ఒక గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. స్కేల్, స్టోరీటెల్లింగ్, విజన్ పరంగా ఆడియన్స్‌ను ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్తాం. ప్రేరణ అరోరా మాట్లడుతూ రుస్తమ్ తర్వాత జీ స్టూడియోస్‌తో మరోసారి కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా గ్లోబల్ లెవెల్‌లో ప్రజెంట్ చేస్తున్నాం. ఇది ఎమోషనల్‌గా, విజువల్‌గా రేర్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డైరెక్టర్స్ అభిషేక్ జైస్వాల్, వెంకట్ కళ్యాణ్ మాట్లాడుతూ.. జటాధర ఒక ఫోక్ టేల్ నుంచి పుట్టిన అద్భుతమైన కథ. డివైన్ పవర్, కాస్మిక్ డెస్టినీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా ప్రెజెంట్ చేస్తున్న జటాధరను ఉమేష్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అకాష్ కేజ్రీవాల్, కుస్సుం అరోరా కోప్రొడ్యూసర్స్. దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్, భావిని గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా



## రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో లెనిన్

అక్కినేని యంగ్ హీరో అఖిల్ ప్రస్తుతం తన లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్ లో చేస్తున్నాడు. అయితే, ఈ సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. తాజాగా మరో రూమర్ వినిపిస్తోంది. ఈ సినిమా కీలక షెడ్యూల్ ను హైదరాబాద్‌లో ప్రారంభించనున్నారు. ఈ షెడ్యూల్ లో అఖిల్ పై ఇంట్రో సన్నివేశాలను షూట్ చేస్తారట. అన్నట్టు ఈ సినిమాలోని కీలక పాత్ర కోసం మరో హీరోయిన్ని తీసుకొవాలని చూస్తున్నారు. కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్ కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం ఈ చిత్రాన్ని నవంబర్ 14న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా అఖిల్ – శ్రీలీల కలయికలో లవ్ సీన్స్ చాలా బాగుంటాయట. అన్నట్టు ఈ సినిమా పై అఖిల్ చాలా హోప్స్ పెట్టుకున్నాడు.

## యక్షగానంతో కొత్త ప్రపంచం సృష్టించా



కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్, ఎస్ జె కే బ్యానర్స్ పై ఎమ్‌వీ రాధాకృష్ణ, జేమ్స్ డబ్ల్యూ కొమ్ము తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం వీర చంద్రహాస. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన రాక్షస చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా వీర చంద్రహాస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రవి బస్రూర్ మాట్లాడుతూ..ఇదొక రేటెడ్ స్టోరీ. యక్షగానం కల్చర్‌ను రిప్రజెంట్ చేసేలా ఉంటుంది. ఈ సినిమా నా 12 సంవత్సరాల కల. విజయం సాధించిన ప్రతి ఒక్కరి స్టోరీ ఇది. జీరో నుంచి హీరోగా ఎలా అవుతారు అనే డెడికేషన్ ఈ కథలో ఉంటుంది. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుంది. ఒక సినిమా చేయడంతో సుమారు 4000 మందికి ఉపాధి కలుగుతుంది. మ్యూజిక్ చేయడంతో వచ్చే డబ్బును సరైన మార్గంలో ఉపయోగించాలనే ఉద్దేశంతో ఏడాదికి ఒక సిని మాను దర్శక నిర్మాతగా చేయాలనుకునే లక్ష్యం పెట్టుకున్నాను. ఇది నా ఆరో సినిమా. దీని ద్వారా కొత్త వాళ్లను ఎంకరేజ్ చేస్తాను. మనం ఏ స్థాయికి వెళ్ళినా అన్న మూలాలను మర్చిపో కూడదని నమ్ముతాను. యక్షగాన కళతో రూపొందిన ఈ చిత్రంతో ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించాను. మన కల్చర్ ను కాపాడుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఎనిమిదో తరగతి ఫెయిల్ అయిన వాడిని, ..ఉగ్రం.. సినిమా వచ్చేవరకు నా జీవితంలో అన్ని డిజాస్టర్లే. నాకు అవకాశం ఇచ్చిన ప్రశాంత్ నీల్ గారు నాకు దేవుడితో సమానం. నన్ను నమ్మిన ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని అన్నారు. నిర్మాత ఎమ్.వీ.రాధాకృష్ణ మాట్లాడుతూ..“ఇటీవల కన్నడలో విడుదలై అఖండ విజయం సాధించిన వీర చంద్రహాస వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ మధ్య కాలంలో 100 డేస్ రన్ అయిన సిని మాగా ..వీర చంద్రహాస.. మంచి గుర్తింపును అందుకుంది. ఈ చిత్రాన్ని మేము తెలుగులో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇదొక భారతీయ నాగరికత సంస్కృతికి సంబంధించిన.. యక్షగానం అనే కాన్సెప్ట్ తో ఈ చిత్రం రూపొందిదని అన్నారు.

## పీపుల్స్ పాలిటిక్స్‌తో భద్రకాళి



హీరో విజయ్ ఆంటోనీ మార్గన్ విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ భద్రకాళితో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. భద్రకాళి సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ ఆంటోనీ మాట్లా డుతూ.. భద్రకాళి అద్భుతమైన సినిమా. రచయిత భాష శ్రీ గారు తెలుగు సంబంధించి అన్ని బాధ్యతలు తీసుకు న్నారు. చాలా అద్భుతమైన మాటలు రాశారు.

హీరోయిన్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు అని పేర్కొన్నారు. డైరెక్టర్ అరుణ్ ప్రభువు మాట్లాడుతూ.. ఇది మంచి పొలిటికల్ థ్రిల్లర్. ఇది ఏ రాష్ట్రానికో దేశానికి సంబంధించిన పాలిటిక్స్ కాదు. ఇదో ప్యూపుల్ పాలిటిక్స్. అందరికీ రిలేట్ అయ్యేలా ఉంటుంది అన్నారు. నిర్మాత సురేష్ బాబు, ప్రొడ్యూసర్ రామాంజనేయులు, హీరోయిన్‌లు తృప్తి రవీంద్ర, రియా రైటర్ భాష శ్రీ మాట్లాడారు.

## ప్రతి పాత్ర ఇన్‌స్పైర్ చేసింది



సూపర్ హీరో తేజ సజ్జా బ్రహ్మాండం బ్లాక్ బస్టర్ మిరాయ్.. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్‌ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. సెప్టెంబర్ 12న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం బ్రహ్మాండం బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకుని అద్భుతమైన కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ హరి గౌర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

హనుమాన్, మిరాయ్ రెండు బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా హిట్స్ అందుకోవటం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సక్సెస్ వచ్చినప్పుడు సినిమా కోసం పడ్డ కష్టం మర్చిపోతాం. కార్తీక్ చాలా అద్భుతమైన పిక్చర్ తీశారు. ఆ పిక్చర్ నన్ను మ్యూజిక్ ఇవ్వడానికి ఇన్‌స్పైర్ చేసింది. సినిమా చూస్తున్నప్పుడే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌కి దగ్గరగా ఉందనిపించింది. ఈ సినిమా కోసం చాలా కాంప్లిమెంట్స్ వచ్చాయి. ఫోన్ కంటిన్యూగా రింగ్ అవుతూనే ఉంది. ఈ సినిమాలో మ్యూజిక్ చేయడానికి బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనిపించిన క్యారెక్టర్ అంటూ ఏమీ లేదు. ప్రతి పాత్రకి వెయిటేజ్ ఉంది. ప్రతి పాత్ర గొప్ప మ్యూజిక్ ఇవ్వడానికి ఇన్‌స్పైర్ చేసింది. ఇందులో మిరాయ్ ఆయుధానికి లార్డ్ శివ్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ (బిజి) ఉపయోగించాం. శ్రీ రాములవారి ఆయుధం అయినప్పటికీ దానికి పినాక అనే పేరు ఉంది. ఆస్ఫూర్తితో బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చేశాం. స్టోరీని దృష్టిలో పెట్టుకుని మ్యూజిక్ స్కోర్ కూడా రాశారు. ఈ సినిమా రాములవారి పోర్షన్ చేయడానికి దాదాపు 10 డేస్ పట్టింది. అందులో చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. అవన్నీ కూడా పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేయడానికి టైమ్ పట్టింది. నిజానికి చాలా పెద్ద కథ ఇది. ఒక పార్ట్‌గా చెప్పడం చాలా చాలెంజ్. కానీ కార్తీక్ చాలా అద్భుతంగా సినిమాని ప్రెజెంట్ చేశారు. ఆ సాంగ్ ఎడిటింగ్ టేబుల్ దగ్గర చూసుకుంటే ఫ్లోకి ఇబ్బంది కలిగిస్తుందేమో అనే ఫీలింగ్ కలిగింది. దీంతో ఆ నిర్ణయం తీసుకున్నాం. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత మమ్మల్ని కీరవాణి గారు లాంటి లెజెండరీ కంపోజర్‌తో పోల్చడం ఒక భయాన్ని తీసుకొచ్చింది. భవిష్యత్తులో తెలిసో తెలియక ఏదో ఒక చిన్న తప్పు చేసిన అది నాకు పెద్ద అపవాదాన్ని తీసుకొచ్చి పెడుతుంది. రాబోయే రోజుల్లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీలోనే నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. వర్క్ చేస్తున్నారు. మ్యూజిక్‌ని జీ మ్యూజిక్ కో అందిస్తోంది.

## గన్స్ అండ్ రోజెస్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ ఓజీ సెప్టెంబర్ 25న థియేటర్స్‌లో విడుదల కానుంది. రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రబృందం. ఈమేరకు తాజాగా మూవీ మరో సాంగ్ విడుదల చేసింది. గన్స్ అండ్ రోజెస్ టైటిల్‌తో విడుదల చేసిన ఈ పాట పవన్ ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పిస్తోంది. పాటలోని రిథమ్స్, తమన్ పవర్ ఫుల్ బీట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ర్యాప్ స్టైల్లో ఆంగ్లం, తెలుగు పదాలతో కలిపిన లిరిక్స్ రిఫ్రెషింగ్‌గా కొత్తగా ఉన్నాయి. గన్స్ అండ్ రోజెస్ పాట సినిమాలోని కథాంశానికి అనుగుణంగా సాగుతుంది. గ్యాంగ్ స్టార్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో పవన్ యాక్షన్ సైడ్ తో పాటు రొమాంటిక్ యాంగిల్ కూడా చూపించారు డైరెక్టర్. అందుకే గన్స్ అండ్ రోజెస్ పేరుతో పాటను విడుదల చేసినట్లు అర్థమవుతోంది. తమన్ సంగీతం అందించిన ఈ పాటను సింగర్ హర్ష ఆలపించారు. అద్వితీయ లిరిక్స్ రాశారు. ఊచకోత..చావు మోత అంటూ ఓజాస్ గంభీర పాత్రను ఎలివేట్ చేస్తూ సాగిన ఈ ర్యాప్ సాంగ్ అభిమానులను ఆకట్టుకుంటోంది.

ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి విడుదలైన ప్రతీ పాట సూపర్ హిట్ రెస్పాన్స్ సొంతం చేసుకుంది.

సువ్వి.. సువ్వి, ఇప్పుడు గన్స్ అండ్ రోజెస్ అన్నీ పాటలు కూడా విడుదలైన గంటల్లోనే మిలియన్ల వ్యూస్ సాధించాయి. ఇతర సినిమాల కంటే ఓజీ మ్యూజిక్ కాస్త బిన్నంగా ఉండబోతుందని తెలుస్తోంది. అంతేకాదు ఈ సినిమా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కోసం మ్యూజిక్ డైరెక్టర్ తమన్ చాలా కష్టపడుతున్నారు. ఆడియన్స్‌కి ఒక కొత్త అనుభవాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. బీజీఎం కోసం జపాన్ సాంప్రదాయ వాద్య పరికరం కోటాను కూడా ఉపయోగించారట. ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఫీల్ ఇస్తుందని చెబుతున్నారు. ఇటీవలే తమన్ ఒక ఓజీ బీజీఎం కి సంబంధించి ఒక జాపనీస్ బీట్ వినిపించగా.. సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అయ్యింది. లండన్ లోని ఓ ప్రముఖ స్టూడియోలో ఓజీ మ్యూజిక్ రికార్డింగ్స్ జరుగుతున్నాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 117 మంది సంగీత కళాకారులు ఈ సినిమా మ్యూజిక్ కోసం పనిచేస్తున్నారు.

## ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అనేవారు

సీనియర్ హీరోయిన్ మీనా స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. తాజాగా ఆమె జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పింది. జగపతి బాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో జీ 5 లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇంతకీ, మీనా ఏం చెప్పింది అంటే.. చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లలో ఉన్నామని తక్కువ అమోంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను అడిగేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్‌హిట్ అయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేద్ది అంటూ మీనా చెప్పుకొచ్చింది. మీనా ఇంకా మాట్లాడుతూ.. కెరీర్‌లో నాకు వరుస అవకాశాలు వస్తున్నప్పుడే, నేను పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్కరించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలోపెట్టుకున్నట్లు చెప్పారు. వేరే వారితో సినిమా చేయలేమన్నారు. దీంతో అంగీకరించాను. ఇక ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేది అంటూ మీనా చెప్పుకొచ్చింది.



## డ్రాగన్ కోసం కొత్త ప్రయత్నం

ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం ఎన్టీఆర్ కొత్త గెటప్ ట్రై చేస్తోందని తెలుస్తోంది. ఈ సీక్వెన్స్ లో ఎన్టీఆర్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. పైగా ఈ సీక్వెన్స్ ఈ సినిమా మొత్తానికే మెయిన్ హైలెట్ గా నిలిచిపోతుందని తెలుస్తోంది. ఇక ఈ మూవీ టైటిల్ డ్రాగన్ అని ప్రచారంలో ఉంది. ఐతే, డ్రాగన్ సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.





## బ్యూటీ.. ఓ మధ్యతరగతి అమ్మాయి జీవితం

అంకిత్ కొయ్య, నీల హీరో హీరోయిన్లుగా విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం బ్యూటీ. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా బ్యూటీ మూవీని నిర్మించారు. ఈ సినిమాకు గీతా సుబ్రమణ్యం. హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో నేడు సినిమా దర్శకుడు జె.ఎస్.ఎస్. వర్ధన్ మీడియాతో ముచ్చటించి మీడియా ప్రతినిధులు అడిగిన వాటికి సమాధానాలు తెలిపారు. ఈ కథ మారుతీ పిలిచి నాకు ఇచ్చారు. దీన్ని సుబ్రహ్మణ్యం అనే జర్నలిస్ట్ రాసారు. ఆయనే డైరెక్ట్ చేయాలి కానీ వేరే వాళ్లకు ఇమ్మనడంతో జీ వాళ్ళు నన్ను ప్రపోజ్ చేశారు నా వర్క్ నచ్చి. మొదటిసారి నేను వేరే వాళ్ళ కథకు పనిచేసాను. దాంతో నేను వారం రోజులు కథని అర్థం చేసుకున్నాను. హీరో హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది. గీతా సుబ్రహ్మణ్యం లాగే. సినిమాలో ఒక మంచి డ్రామా నడుస్తుంది. బోర్ కొట్టదు. హీరోయిన్‌ని చూస్తే పక్కింటి అమ్మాయి అనిపిస్తుంది. మొదట వేరే అమ్మాయి అనుకున్నాం కానీ ఆమె హీరోయిన్ లాగా కనిపిస్తుంది పక్కింటి అమ్మాయిలా లేదని మార్చేసాము. ఒక లైన్ లో ఈ సినిమా కథ చెప్పాలంటే ఒక మధ్య తరగతి అమ్మాయి గురించి చెప్పాలి. ఇప్పుడు అందరూ మన జీవితం కాకుండా పక్కనోళ్ళ జీవితం చూసి కంపారిజన్ చేసుకుంటున్నారు. మా అమ్మాయి కూడా వాళ్ళు కొంటున్నారు నాకు కావాలి అని కంపేర్ చేస్తుంది. ఇందులో హీరోయిన్ కూడా టీనేజర్స్ లాగా పక్కనోళ్ళతో కంపేర్ చేసుకొని తన కుటుంబ స్థితి మర్చిపోయి అది కావాలి ఇది కావాలి అంటారు. మనం స్థితికి మించి వాళ్ళని చదివిస్తాం అయినా వాళ్ళు పక్కనోళ్ళతో కంపేర్ చేసుకుంటారు. మనం ఎంత చేసినా చిన్న లోటు కనిపిస్తే దాన్ని హైలెట్ చేస్తారు పిల్లలు. అదే కథాంశంతో ఉంటుంది.



## రౌడీ మంచివాడుగా మారితే....

టాలెంటెడ్ హీరో శ్రీ రామ్ నటిస్తున్న సినిమా యంగ్ అండ్ డైనమిక్. ఈ సినిమాలో మిథున ప్రియ హీరోయిన్‌గా నటిస్తోంది. పి.రత్నమ్మ సమర్పణలో శ్రీరామ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీరామరాజు, లక్ష్మణరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కిషోర్ శ్రీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న యంగ్ అండ్ డైనమిక్ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకులు వీరశంకర్, వీఎన్ ఆదిత్య, సముద్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ట్రైలర్‌ను లాంఛ్ చేసి చిత్ర యూనిట్‌కు తమ బెస్ట్ విశెస్ అందించారు. ఈ కార్యక్రమంలో ..దర్శకుడు కిషోర్ శ్రీ కృష్ణ మాట్లాడుతూ .. నేను దాసరి గారి శిష్యుడిని. నా మొదటి సినిమా మైండ్ గేమ్. ఆ సినిమా హీరో శ్రీరామ్ తోనే చేశాను. ఇప్పుడు యంగ్ అండ్ డైనమిక్ రూపొందిస్తున్నాను. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే చిత్రమిది. ఒక రౌడీ ఊరిని ఎలా నియంత్రిస్తాడు. ఆ రౌడీ మంచివాడుగా మారితే ఊరికి కలిగే లాభమేంటి అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా తెరకెక్కించాం. ఈ సినిమా ఇంత బాగా రూపొందడానికి బ్రదర్ హీరో శ్రీరామ్ కారణం. త్వరలోనే చిత్రాన్ని విడుదలకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. మా మూవీని మీరంతా ఆదరిస్తారని కోరుకుం టున్నా అన్నారు. అతిథిగా వచ్చిన డైరెక్టర్ వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ .. చిన్న సినిమాకు మంచి జరగాలి, వాళ్ల కోసం రెండు మంచి మాటలు చెప్పాలనే ఇక్కడికి వచ్చాను. “యంగ్ అండ్ డైనమిక్“ ట్రైలర్ బాగుంది. ఇందులో మాస్ డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. హీరో శ్రీరామ్ గారు ఫైట్స్ బాగా చేశారు. ఇలాంటి మాస్ చిత్రాలు ప్రేక్షకాదరణ పొందిన చరిత్ర టాలీవుడ్ కు ఎంతో ఉంది. ఈ సినిమాకు కూడా విజయం సాధించాలి. హీరో శ్రీరామ్ గారు పది చిత్రాల్లో నటించారు. “యంగ్ అండ్ డైనమిక్“ సినిమాతో హీరోగా ఆయన మరింత పేరు తెచ్చుకుంటారని ఆశిస్తున్నా అన్నారు.

16-09pg10exHMNWJQEBC.qxd:16-09pg10exHMNWJQEBC.qxd 1/1/02 6:58 AM Page 1



ఆట

## ఫిడే గ్రాండ్ స్విస్..

# ఆధిక్యంలో వైశాలి

### అమెరికా చేతిలో ప్రజ్ఞానంద ఓటమి


**న్యూఢిల్లీ:** ఫిడే గ్రాండ్ స్విస్ 2025, మహిళల విభాగంలో వైశాలి తిరిగి ఉమ్మడి ఆధిక్యంలోకి వచ్చింది. అలాగే రౌండ్ 10లో ప్రజ్ఞానంద అవకాశాలు దెబ్బతిన్నాయి. ఉజ్బెకిస్తాన్‌లోని సమర్‌కండ్‌లో జరిగిన గ్రాండ్ స్విస్ మహిళల విభాగంలో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ వైశాలి మాజీ ప్రపంచ ఛాంపియన్ ఉక్రెయిన్‌కు చెందిన మరియా ముజిచుక్‌ను ఓడించి ఉమ్మడి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.



డిఫెండింగ్ ఛాంపియన్ సిసిలియన్ డిఫెన్స్‌తో తలపడింది. వైశాలి 42 ఎత్తుగడలలో గెలిచి, ఉక్రెయిన్‌కు చెందిన ఓవర్‌నైట్ లీడర్ కాటెరినా లాగ్నోతో కలిసి 10 పాయింట్లలో 7.5 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచింది. ఈ ఇద్దరు అగ్రగాముల తర్వాత ఇప్పుడు మాజీ మహిళా ప్రపంచ ఛాంపియన్‌లు చైనాకు చెందిన జోంగీ టాన్ మరియు యుక్సిన్ సాంగ్ మరియు కజకిస్తాన్‌కు చెందిన బిబిసారా అస్సాబయేవా ఏడు పాయింట్లతో ఉన్నారు.



ఇక ఓపెన్ విభాగంలో ఎరిగైసి అర్జున్ చైనాకు చెందిన యు యాంగీతో డ్రాగా ఆడగా, మాజీ జాయింట్ లీడర్ నిహాల్ సరిన్ కూడా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌ను మాత్రమే ఓడించగలిగాడు, దీంతో క్యాండిడేట్స్‌లో బెర్త్ కోసం భారత సవాలు దాదాపుగా ఆవిరైపోయింది. కాగా ఈ టోర్నమెంట్ నుండి క్యాండిడేట్స్‌లో చోటు దక్కించుకోవాలనే ఆర్ ప్రజ్ఞానంద లక్ష్యం అమెరికాకు చెందిన హాన్స్ మోక్ నీమాన్ చేతిలో ఓడిపోవడంతో ముగిసింది.



## యుఎఇ రేసు అతికా కైవసం

**న్యూఢిల్లీ:** భారత రేసింగ్‌లో 10 ఏళ్ల ప్రాడిజీ అతికా మీర్ యుఎఇ కార్టింగ్‌లో మినీమాక్స్ విభాగంలో రేసును గెలుచుకున్న మొదటి మహిళగా చరిత్ర సృష్టించింది. అనుభవజ్ఞులైన యూరోపియన్ రేస్ విజేతలతో సహా 14 మంది డ్రైవర్లతో కూడిన ఈ పోటీలో అతికా ఒంటరి మహిళ. అయినా పట్టుదలతో సోమవారం దుబాయ్ కార్ట్‌డ్రోమ్‌లో జరిగిన ప్రతిష్టాత్మక డిఎఎమ్‌సి ఛాంపియన్‌షిప్ ఓపెనర్‌లో పోల్ పొజిషన్ నుండి కమాండింగ్ విజయాన్ని పూర్తి చేసింది. ఫైనల్స్‌లో, అతికా తన స్థానాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో సఫలమై ట్రాక్ పరిమితుల్లో అందరికంటే ముందుగా నిర్ధారించిన లక్ష్యాన్ని అధిగమించింది. ఈ విజయం ఆమె పోల్ తీసుకున్న మొట్టమొదటి మహిళగా మరియు మినీమాక్స్ విభాగంలో తుది విజయాన్ని సాధించింది. ఇది ఆమె మిడిల్ ఈస్టర్న్ కార్టింగ్ లెగ్‌కు పరిపూర్ణ ప్రారంభాన్ని సూచిస్తుంది. ఆమె అరుదైన ప్రతిభను గుర్తించి, ఫార్ములా 1 ఈ సంవత్సరం ప్రారంభంలో తన ఎఫ్1 అకాడమీ డిస్కవర్ ప్రోగ్రామ్ కోసం ఆమెను ఒప్పందం కుదుర్చుకుంది. ఇలా ఒక భారతీయ మహిళా డ్రైవర్‌కు ఇదే మొదటి అవకాశం.

# సూపర్ 4కి భారత్

**న్యూఢిల్లీ:** భారత జట్టు చేతిలో ఓడిపోయినప్పటికీ, పాకిస్తాన్ జట్టు గ్రూప్ ఏ పట్టికలో రెండవ స్థానంలో ఉంది. కానీ, ఈ ఓటమి ప్రభావం ఆ జట్టు నెట్ రన్ రేట్‌పై స్పష్టంగా కనిపిస్తుంది. ఆసియా కప్ 2025 పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఒక మ్యాచ్‌లో గెలిచింది. మెన్ ఇన్ గ్రీన్ ఒక మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొంది. ఆరో మ్యాచ్‌లో, టీమిండియా పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి, ఆసియా కప్‌లో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. ఈ విజయంతో, గ్రూప్ ఏ పాయింట్ల పట్టికలో టీమిండియా బలమైన స్థానానికి చేరుకుంది. పాకిస్థాన్‌ను ఓడించడం ద్వారా టీమిండియా ఇప్పటికే సూపర్ ఫోర్ లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. అంతకుముందు, ఈ నెల 10న యూఏఈపై



## రన్ రేట్ మారిన పరిణామాలు

## ఆసియా కప్ నుంచి పాక్ ఔట్?

టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించింది. పాకిస్థాన్‌పై ఇది వారి రెండవ విజయం. దీంతో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో మొదటి స్థానంలో నిలిచిన భారత జట్టు నెట్ రన్ రేట్ విషయంలోనూ (+4.793) దూకుడుగా ఉంది. ఇప్పుడు టీమిండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది. ఇది కేవలం లాంఛనప్రాయ మ్యాచ్ మాత్రమే. కానీ, సూపర్ ఫోర్ కి వెళ్లే ముందు, భారత జట్టు ఇక్కడ కూడా తన బలాన్ని చూపించాలనుకుంటుంది. ఇక భారత జట్టు చేతిలో ఓడిపోయినప్పటికీ, పాకిస్తాన్ జట్టు గ్రూప్ ఏ పట్టికలో రెండవ స్థానంలో ఉంది. కానీ, ఈ ఓటమి ప్రభావం ఆ జట్టు నెట్ రన్ రేట్‌పై స్పష్టంగా కనిపిస్తుంది. ఆసియా కప్ 2025 పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఒక మ్యాచ్‌లో గెలిచింది. మెన్ ఇన్ గ్రీన్ ఒక మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొంది. ఇప్పుడు పాకిస్తాన్ తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 17న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో జరుగుతుంది. పాకిస్తాన్ సూపర్ ఫోర్‌కు చేరుకోవాలంటే, కచ్చితంగా గెలవాల్సిందే. అదే సమయంలో, పాకిస్తాన్ ముందున్న ఇబ్బందులు మరింత కఠినంగా మారాయి. ఆసియా కప్ 2025 గ్రూప్ బీని పరిశీలిస్తే, ఇక్కడ ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఆధిపత్యం కనిపిస్తుంది. ఇప్పటివరకు ఒక మ్యాచ్



ఆడిన ఆఫ్ఘనిస్తాన్ నెట్ రన్ రేట్ ప్లస్ 4.700 ఉండగా, శ్రీలంక ఒక మ్యాచ్‌లో ఒక విజయంతో రెండవ స్థానంలో ఉంది. ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడిన బంగ్లాదేశ్ ఒక మ్యాచ్ గెలిచి ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. గ్రూప్ బి పట్టికలో ఇది మూడవ స్థానంలో కొనసాగుతోంది. హాంకాంగ్ రెండు ఓటములతో నాల్గవ స్థానంలో పట్టికలో దిగువన ఉంది.




## స్కేటింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో..

# ఆనంద్‌కుమార్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్-2025లో ఆనంద్‌కుమార్ వెల్‌కుమార్ చారిత్రాత్మక కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. స్పీడ్ స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 500 మీటర్లు+డి స్ప్రింట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా ఆనంద్‌కుమార్ వెల్‌కుమార్ భారత క్రీడా చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో దేశంలో మొట్టమొదటి సీనియర్ పతక విజేతగా నిలిచాడు. చైనాలోని చెంగ్డులో జరిగిన ప్రపంచ క్రీడల్లో ఇన్‌లైన్ స్పీడ్ స్కేటింగ్ ట్రాక్ 1000 మీటర్ల స్ప్రింట్‌లో వెల్‌కుమార్ కాంస్యం సాధించిన మరో మైలురాయి క్షణాన్ని నమోదు చేసిన కొన్ని వారాల తర్వాత ఈ ఘనత సాధించడం గమనార్హం. ఈ క్రీడల్లో ఆయన 1:22.482 సెకన్ల సమయంతో తొలి పతకాన్ని సాధించాడు. అంతర్జాతీయ స్కేటింగ్‌లో వెల్‌కుమార్ 2021లో, జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకోవడం ద్వారా గుర్తింపు పొందాడు, ఒక నెల వ్యవధిలో రెండు చారిత్రాత్మక కాంస్య పతకాలు మరియు అంతర్జాతీయ ప్రదర్శనల బలమైన రికార్డుతో, వెల్‌కుమార్ విజయం ప్రపంచ స్పీడ్ స్కేటింగ్‌లో భారతదేశం యొక్క పెరుగుతున్న ఉనికిని హైలైట్ చేస్తుంది.



## వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

# పరుల్, అంకిత పరాజయం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025, మహిళల స్టీపుల్‌చేజ్‌లో పరుల్, అంకిత ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు. మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో 35 మంది అథ్లెట్లలో పరుల్ 20వ స్థానంలో నిలవగా, అంకిత చివరి స్థానంలో నిలిచింది. టోక్యోలో సోమవారం జరిగిన ఈ స్టీపుల్‌చేజ్‌లో భారత్‌కు చెందిన పరుల్ చౌదరి, అంకితా ధ్యాని పురోగతి సాధించడంలో విఫలమయ్యారు. హీట్ 2లో పోటీ పడుతున్న జాతీయ రికార్డు హోల్డర్ పారుల్ ఈ రేసులో 9:22.24 సెకన్ల సమయంతో మొత్తం మీద 20వ స్థానంలో నిలిచింది. అలాగే అంకితా ధ్యాని హీట్ 1లో 10:03.22 సెకన్లలో 11వ స్థానంలో నిలిచింది. అంకితా సమయం మొత్తం 35 మంది అథ్లెట్లలో అత్యంత వెనకబడి ఉండటంతో ఆమె తదుపరి రౌండ్‌కు చేరుకోలేకపోయింది. మునుపటి ఎడిషన్‌లో, పరుల్ ఫైనల్‌కు చేరుకోగా, అప్పటి జాతీయ రికార్డు సమయంతో మొత్తం మీద 11వ స్థానంలో నిలిచింది. ప్రతి మూడు హీట్స్ నుండి మొదటి ఐదుగురు రన్నర్లు ఫైనల్‌కు చేరుకున్నారు. ఉగాండాకు చెందిన పెరుత్ చెముటై 9:07.68 సెకన్లతో అగ్రస్థానంలో నిలిచింది. అమెరికాకు చెందిన ఏంజెలీనా నెపోలియన్ 9:18.03 సెకన్లతో పురోగతి సాధించిన చివరి రన్నర్‌గా నిలిచింది. ఇక ఫైనల్ ఈ నెల 17న జరుగనుంది.

# ఇకపై గడువు పొడిగింపులేదు

### పన్ను రిటర్నులు పూర్తిచేయాలి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) 2024-25కుగాను దాఖలు చేసేందుకు గడువు సోమవారంతో ముగిసిందని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. గడువు పొడిగించారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని పేర్కొంది. ఐటీఆర్ గడువు సెప్టెంబర్ 30 వరకు పెంచారు అంటూ కొంతమంది సోషల్ మీడియా వేదికలపై ప్రచారం చేస్తుండగా, ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా ఈ విషయాన్ని ఖండించింది. జులై 31 చివరి తేదీగా ఉన్న గడువును ఇప్పటికే సెప్టెంబర్ 15 వరకు పొడిగించాం. ఇప్పుడు మరోసారి పొడిగించినట్టు వస్తున్న ప్రచారం అబద్ధం. ఐటీఆర్ దాఖలుకు సెప్టెంబర్ 15నే చివరి తేదీ. 24నా7 హెల్ప్‌డెస్క్ సపోర్ట్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు సహాయంగా కాల్స్, లైవ్ చాట్స్, వెబ్ సెషన్స్ వంటి సేవలతో రౌండ్ ది క్లాక్ హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులో ఉంచినట్లు ఐటీ శాఖ వెల్లడించింది. ఐటీఆర్ దాఖలుపై సందేహాల నివృత్తికి ఇది ఉపయోగపడనుంది. దాదాపు 6 కోట్లకు పైగా పన్ను చెల్లింపుదారులు ఇప్పటికే ఐటీఆర్‌ను దాఖలు చేశారని ఐటీ విభాగం పేర్కొంది. వీటిలో 5.51 కోట్ల రిటర్నులు ఈవెరిఫై అయ్యాయని, ఇందులో 3.78 కోట్ల రిటర్నుల పరిశీలన పూర్తయిందని వెల్లడించింది. ఆదాయపు పన్ను శాఖ మరో ముఖ్య హెచ్చరికను చేసింది. తప్పుడు సమాచారం లేదా మోసపూరిత మినహాయింపులు చూపించి రిఫండ్ తీసుకునే ప్రయత్నాలు నేరంగా పరిగణించబడతాయని, దీనివల్ల శిక్ష, జరిమానాలు మరియు పన్ను నోటీసులు వచ్చే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. రూ. 3 లక్షలకు పైగా ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరూ ఐటీఆర్ ఫైలింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించింది. కొత్త, పాత పన్ను విధానాల్లో ఏది మీకు అనుకూలమో చూసుకుని ఫైల్ చేయాలని తెలిపింది.




వాణిజ్యం




### రూ.10లక్షల యుపిఐ పరిమితులు

# నేటినుంచే అమల్లోకి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** యూపీఐ ద్వారా పెద్ద మొత్తంలో చెల్లింపులు చేసేవారికి శుభవార్త. తరచూ లావాదేవీల పరిమితి సమస్యను ఎదుర్కొనే వారికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ఊరట కల్పించింది. ఎంపిక చేసిన కొన్ని కీలక రంగాల్లో రోజువారీ లావాదేవీల పరిమితిని ఏకంగా రూ.10 లక్షల వరకు పెంచిన నిర్ణయాలు సోమవారంనుంచే అమలులోకి వచ్చాయి. గతంలో పెద్ద మొత్తంలో బీమా ప్రీమియంలు, పెట్టుబడులు, లేదా ఇతర ఖర్చులు చెల్లించాలంటే లావాదేవీలను విభజించాల్సి రావడం లేదా చెక్కులు, బ్యాంకు బదిలీల వంటి పాత పద్ధతులను ఆశ్రయించాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులను తొలగించి, అధిక విలువైన లావాదేవీలను డిజిటల్ బాట పట్టించేందుకే ఈ మార్పులు చేసినట్లు ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. అయితే, ఈ పెంచిన పరిమితులు కేవలం వ్యక్తుల నుంచి వ్యాపారులకు (పి2బి) చేసే చెల్లింపులకు మాత్రమే వర్తిస్తాయి. తాజా మార్పుల ప్రకారం, క్యాపిటల్ మార్కెట్లు, బీమా ప్రీమియంల చెల్లింపుల కోసం ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఈ విభాగాల్లో ఒక రోజులో గరిష్టంగా రూ.10 లక్షల వరకు చెల్లించవచ్చు. అలాగే, రుణ వాయిదాలు (ఈఎంఐ), ప్రయాణ బుకింగ్‌లు, ప్రభుత్వ ఈమార్కెట్‌ప్లేస్ లావాదేవీల కోసం కూడా ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.5 లక్షలకు పెంచారు. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులకు ఒక్కో లావాదేవీకి రూ.5 లక్షల వరకు అవకాశం కల్పించగా, రోజువారీ పరిమితిని రూ.6 లక్షలుగా నిర్ణయించారు. నగల కొనుగోళ్లకు లావాదేవీ పరిమితిని రూ.2 లక్షలకు, రోజువారీ పరిమితిని రూ.6 లక్షలకు పెంచడం ద్వారా వినియోగదారులకు కొంత వెసులుబాటు కల్పించారు. అయితే, వ్యక్తుల మధ్య (పి2పి) రోజువారీ లావాదేవీల పరిమితిలో ఎలాంటి మార్పు చేయలేదని, అది యథాతథంగా రూ.1 లక్షగానే కొనసాగుతుందని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. ఈ పెంచిన పరిమితులు కేవలం ధృవీకరించబడిన వ్యాపారులకు (వెరిఫైడ్ మర్చంట్స్) చేసే చెల్లింపులకు మాత్రమే వర్తిస్తాయని, ఇది లావాదేవీల భద్రతను మరింత పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నిర్ణయాన్ని ఫిన్‌టెక్ సంస్థలు, పారిశ్రామిక వర్గాలు స్వాగతించాయి.

# సూచీలకు ఫెడ్ రిజర్వ్ భయాలు

### సెన్సెక్స్ నిఫ్టీ లాభాల జోరుకు బ్రేక్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న లాభాల పరంపరకు సోమవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో సూచీలు స్వల్ప నష్టాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశీయంగా వినియోగం బలంగా ఉండటంతో మార్కెట్లు పెద్దగా పడిపోకుండా నిలదొక్కుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 118.96 పాయింట్లు నష్టపోయి 81,785.74 వద్ద స్థిరపడింది. ఉదయం 81,925.51 వద్ద దాదాపు ఫ్లాట్‌గా ప్రారంభమైన ఈ సూచీ, రోజంతా 81,744.70 నుంచి 81,998.51 మధ్య పరిమిత శ్రేణిలో కదలాడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద ముగిసింది. యూఎస్ ఫెడ్ సమావేశం నేపథ్యంలో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. గత వారం భారీగా పెరిగిన ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు ఇప్పటికే అంచనా వేశాయి. అయితే, భవిష్యత్ వడ్డీ రేట్ల తీరుపై ఫెడ్ ఎలాంటి సంకేతాలు ఇస్తుందోనని ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. దేశీయంగా బలమైన వినియోగం, వాణిజ్య ఒప్పందాలపై




కొత్త ఆశలు, 2026 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో కంపెనీల ఆదాయాలు మెరుగుపడతాయన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతుగా నిలుస్తున్నాయని వారు వివరించారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. మరోవైపు, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఎల్అండ్‌టీ, అదానీ పోర్ట్స్ లాభాల్లో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో సూచీలు నష్టాల్లో ముగిశాయి. అయితే, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ స్వల్ప లాభాలను నమోదు చేశాయి. ప్రధాన సూచీలు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ, బ్రాడర్ మార్కెట్లలో కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.44శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.76శాతం మేర లాభపడ్డాయి. మార్కెట్లలో కొంత లాభాల స్వీకరణ సాధారణమేనని, నిఫ్టీ 25,150 స్థాయిని దాటితే 25,300 వరకు వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి మార్కెట్ పడిపోయినప్పుడు కొనుగోలు చేయడం మంచి వ్యూహమని వారు సూచిస్తున్నారు.

## హోంలోన్ కస్టమర్లకు

# ఎస్బీఐ ఊరట

**ముంబయి, సెప్టెంబరు 15:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తమ ఖాతాదారులకు ఊరటనిచ్చే ప్రకటన చేసింది. సెప్టెంబర్ నెలకు సంబంధించి కీలక రుణ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్లు ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. వడ్డీ రేట్లలో మార్పు లేకపోవడంతో, ఇప్పటికే రుణాలు తీసుకున్న వారిపై అదనపు ఈఎంఐ భారం పడదు. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను (ఎంసీఎల్ఆర్) స్థిరంగా ఉంచారు. దీని ప్రకారం, ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.90 శాతంగా ఉంది. మూడు నెలల కాలపరిమితికి 8.30 శాతం, ఆరు నెలలకు 8.65 శాతం వడ్డీ రేటు కొనసాగుతుంది. చాలా వరకు వినియోగదారుల రుణాలు ఆధారపడి ఉండే ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75 శాతంగా ఉంది. ఇక రెండు, మూడు సంవత్సరాల ఎంసీఎల్ఆర్ వరుసగా 8.8 శాతం, 8.85 శాతంగా కొనసాగుతున్నట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ రేట్ల మార్పు అనేది ఇప్పటికే ఫ్లోటింగ్ రేటుపై రుణాలు తీసుకున్న వారిపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం హోమ్ లోన్ వడ్డీ రేట్లు కనీసం 7.50 శాతం నుంచి గరిష్ఠంగా 8.70 శాతం మధ్య ఉన్నాయి. అయితే, కస్టమర్ల సిబిల్ స్కోర్‌ను బట్టి ఈ వడ్డీ రేట్లలో మార్పులు ఉంటాయని గమనించాలి. అదేవిధంగా, టాప్‌అప్ హోమ్ లోన్‌పై 8 శాతం నుంచి 10.75 శాతం వరకు వడ్డీ వర్తిస్తుందని బ్యాంక్ పేర్కొంది.




# మార్కెట్ ధరకంటే ఎక్కువకు ఇన్ఫీ బైబాక్!

**ముంబయి, సెప్టెంబరు 15:** ఇన్ఫోసిస్ కంపెనీ షేర్ల బైబ్యాక్ ప్రణాళికలో భాగంగా ఒక్కో షేరుకు రూ.1800 చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపింది. ప్రస్తుతం ఉన్న ధర రూ.1524తో పోలిస్తే రూ.276 అదనంగా చెల్లిస్తామని తెలిపింది. ఇన్ఫోసిస్ ఐదో అతిపెద్ద షేర్ బైబ్యాక్‌గా చెప్పవచ్చు. దీంతో ఈ స్టాక్ ఫోకస్ లోకి వచ్చింది. ఈ షేర్లు కొనేందుకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు. అయితే, ఈ షేర్ల బైబ్యాక్ సంబంధించిన రికార్డ్ తేదీని కంపెనీ ఇప్పటి వరకు వెల్లడించలేదు. రికార్డ్ తేదీలోపు ఈ షేర్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే బైబ్యాక్‌లో పాల్గొని అదనపు లాభం పొందే అవకాశం ఉంటుంది. షేర్ల బైబ్యాక్ అంటే ఒక కంపెనీ తమ సొంత షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కోనుగోలు చేస్తుంది. సాధారణంగా కంపెనీ వద్ద అదనపు నిధులు ఉన్నప్పుడో లేదా షేర్ విలువ తక్కువగా ఉన్నప్పుడో ఇలా బైబ్యాక్ చేసి కంపెనీ ప్రమోటర్ల వాటా పెంచుతారు. బైబ్యాక్ చేయడం వల్ల మార్కెట్లో షేర్ల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో షేర్ విలువ పెరుగుతుంది. ఇన్ఫోసిస్ టెండర్ ఆఫర్ ద్వారా ఒక షేరుకు రూ.1800 పెట్టి బైబ్యాక్ చేస్తోంది. ఇది ప్రస్తుత మార్కెట్ ధర రూ.1524 కంటే 18 శాతం అధికం. 10 కోట్ల షేర్లను రూ.18000 కోట్లు పెట్టి తిరిగి కొనుగోలు చేస్తోంది. ఇది కంపెనీ ఈక్విటీ మూలధనంలో 2.41 శాతంగా ఉంటుంది. ఈ షేర్ల బైబ్యాక్‌లో ఎక్కువ మంది ఇన్వెస్టర్లు పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో యాక్సెప్టెన్స్ రేషియో (అనుమతి నిష్పత్తి) తక్కువగా ఉండవచ్చంటున్నారు. అయితే, స్వల్ప కాలంలో ఇన్ఫోసిస్ షేరు రూ.1810కి చేరవచ్చనే అంచనాలూ ఉన్నాయి. అనుమతి నిష్పత్తి 620 శాతం వరకు ఉండవచ్చంటున్నారు. ఆఫర్ చేసిన షేర్లలో కొంత భాగమే తిరిగి కొనవచ్చని దీని అర్థం. ఈ బైబ్యాక్ ద్వారా విక్రయించిన షేర్లపై మూలధన లాభాల పన్ను వర్తిస్తుంది. పెట్టుబడిదారుల ఆదాయ స్లాబ్ ఆధారంగా ఇది ఉంటుంది.

# కొత్తపన్నులతో ప్రతిషాపులో బోర్డులు ఉండాలి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**చెన్నై, సెప్టెంబరు 15:** వినియోగదారులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 350కి పైగా వస్తువులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా చేరేలా చూడటానికి, ఇకపై ప్రతి దుకాణంలోనూ కొత్త పన్ను రేట్ల వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆమె స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా పన్నుల సంస్కరణలు' అనే సదస్సులో నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల అనేక వస్తువుల ధరలు దిగివస్తాయని అన్నారు. గతంలో ఉన్న నాలుగు (5%), 12%, 18%, 28%) పన్ను శ్లాబులను ఇప్పుడు రెండు కేటగిరీలకు (5%, 18%) సరళీకరించినట్లు ఆమె వివరించారు. ఈ సంస్కరణ ద్వారా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై పన్ను భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపును క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, దీనిపై ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేశామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26
మంగళవారం 16, సెప్టెంబర్ 2025





# గీతంలో ఘనంగా ఇంజనీర్స్ డే

విశాఖపట్నం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ 165వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం ఆయనకు ఘన నివాళులర్పించింది. విశ్వవిద్యాలయంలోని విశ్వేశ్వరాయ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, కంప్యూటర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అరుణ్‌కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ముకుంద్, సీనియర్ ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ నేటితరం యువ ఇంజినీర్‌లు జాతి నిర్మాణంలో పాలు పంచుకోవాలని, 11వ పేజీలో

# ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ రాక

విశాఖపట్నం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో ఒకరోజు పర్యటన నిమిత్తం ఈ నెల 17న ( బుధవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ రానున్నారు. ఉదయం 10-00 గంటలకు గుంటూరు జిల్లా, తాడేపల్లి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి 11-15 గంటలకు బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడినుండి ఉదయం 11-25 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో గల ఏ.యు. సాగరిక ఫంక్షన్ హాల్ చేరుకుని, ఉమన్ అండ్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం 12 గంటల నుండి ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభించే స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సభలో 11వ పేజీలో



## సంక్షేమం అంటే దానం కాదు..

# సాధికారతకు మార్గం

**హాస్టళ్లకు కొత్త లుక్ రావాలి... హాస్టళ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులిస్తాం -యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు నిర్వహించండి -త్వరలో శాశ్వత కుల ధృవపత్రాలు -విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గించేలా త్వరలో కొత్త పథకం -ప్రాంతాల మధ్య అభివృద్ధిలో పోటీ -తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు... వారి అభివృద్ధికి, సాధికారతకు మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ”ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమం - అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం. మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు 16వ పేజీలో





## ఉత్తరాంధ్రాకి తలమానికంగా

# అనంతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కోరుకున్న కోర్కెలు తీరు స్తున్న వైకుంఠగిరి అనంత వెంకటేశ్వర స్వామి ఆల యానికి భక్తులు పోటె త్తారు. కలియుగ 16వ పేజీలో






# బీచ్‌లో వ్యర్థాలను తొలగించండి

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సిబ్బందికి ఆదేశం**

విశాఖపట్నం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త




విశాఖ సాగర తీరం వెంబడి బీచ్‌లో వ్యర్థాలు లేకుండా నిత్యం పరిశుభ్ర పరచడంతో పాటు బీచ్ స్వీపింగ్ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమ వారం ఆయన విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన నూతన బీచ్ స్వీపింగ్ యం త్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ సాగర తీరానికి పర్యాటకులు, సందర్శకులు ఎంతోమంది వస్తారని వారికి ఆహ్లాదం, ఆనందాన్ని అందించవలసిన బాధ్యత జీవీఎంసీ పై ఉందన్నారు. కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు ఎక్కడ వ్యర్థాలు కనిపించకూడదని నిత్యం జోనల్ కమిషనర్ల పరిధిలో సాగర తీరంలోని బీచ్ లో వ్యర్థాలు లేకుండా బీచ్ స్వీపింగ్ యంత్రాలు విధులు నిర్వహించేలా ఆయా జోనల్ కమిషనర్లు పూర్తిగా సూక్ష్మ పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్వీపింగ్ యంత్రాల పనితీరును నిత్యం పరిశీలించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్. వి.నరేష్ కుమార్‌ను ఆదేశించారు. బీచ్‌లో సందర్శకులు అధికంగా ఉన్న ప్రదేశాలలో వ్యర్థాలు అధికంగా ఉంటున్నందున ప్రస్తుతం ఉన్న 7 బీచ్ స్వీపింగ్ మిషన్లను కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్ వరకు వ్యర్థాలను వెలికి తీసేందుకు విధులకు వినియోగించాలని, అందులో 3 యంత్రాలు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించాలని, మిగిలిన 4 యంత్రాలు సింగిల్ షిఫ్ట్‌లో పని చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ స్వీపింగ్ యంత్రాల పనితీరు, సిబ్బంది విధులు వారి హాజరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌లో ఎక్కడా పరిశుభ్రత కనిపించడం లేదని, విధి నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని బీచ్ స్వీపింగ్ యంత్రాల నిర్వాహక ఏజెన్సీ ఫామ్ టెక్ ప్రతినిధిపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌర్ణమి, అమావాస్య రోజులలో ఆటుపోట్లు అధికంగా వచ్చిన సమయాలలో వ్యర్థాలు సముద్ర తీరం అధికంగా వెంబడి వస్తాయని , ఆయా సమయాలను గమనించి ముందస్తు ప్రణాళికలతో వ్యర్థాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఫామ్ టెక్ ప్రతినిధులను ఆదేశించారు. బీచ్ స్వీపింగ్ సమయాలలో అడ్డంకులు 16వ పేజీలో











# డిసిసిబి చైర్మన్ కోన తాతారావుకు జనసేన నేతల ఘన సత్కారం



పాయకరావుపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ కోన తాతారావును రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్‌లు ఉచిత రీతన శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక డిసిసిబి బ్రాంచ్‌ను పరిశీలించడానికి సోమవారం ఇక్కడకు వచ్చిన డిసిసిబి చైర్మన్ కోన తాతారావు తేనీటి విందు కార్యక్రమంలో భాగంగా జనసేన నేత తోట నగేష్ ఇంటికి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనసేన నాయకులు తోట నగేష్, శివ దత్తులతో కొద్దిసేపు పిచ్చాపాటి ముచ్చటించిన తర్వాత జనసేన పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు తెన్నులు గురించి చర్చించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు శివ దత్తు, తోట నగేష్ లు డిసిసిబి చైర్మన్, ఆత్మీయ అభిమాని కోన తాతారావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువార్త ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# జీవీఎంసీ ఇంజనీర్లను ఘనంగా సన్మానించిన మేయర్ పీలా

విశాఖపట్నం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ఇంజనీర్లు దేశ ప్రగతికి పునాది వారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన



కార్యాలయంలోని ఆయన చాంబర్లో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ఇంజనీర్లను డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరావుతో కలిసి ఘనంగా సన్మానించారు. జీవీఎంసీ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్, మురళీకృష్ణలతోపాటు పలువురు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.




## జీవీఎంసీ 71వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 71వ వార్డు శ్రీరామ్ నగర్,శివసాయి నగర్,గ్రీన్ లైఫ్ అపార్ట్మెంట్ ప్రాంతాల్లో సుమారు రూ.72.07 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్,కాంపౌండ్ వాల్, బీటీ రోడ్లకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలలో తాను ఇచ్చిన ప్రతి హామీని నేర్వెర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతీ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. శ్రీనగర్ కూడలి నుంచి సుందరయ్య కోలనీ మీదుగా దుర్గా నగర్ వరకు రోడ్డును ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పప్పు రాజారావు, గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ రాజాన రామారావు, జోనల్ కమిషనర్ శేషాద్రి జనసేన నాయకులు కరణం కనకారావు, క్లస్టర్ ఇంచార్జి ప్రతాపరావు శ్రీనివాస్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పద్మనాభం మండలంలో ప్రారంభమైన గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం

పద్మనాభం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త



మండలంలో తునివలస, పద్మనాభం గ్రామాలలో సోమవారం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పశువుల గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 15 నుండి వచ్చేనెల 15 వరకు కొనసాగుతుందని అన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకి వేసి, దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ ఈటీకాలను పశువులకు ఉపయోగించాలని ఆయన కోరారు. అలాగే డ్వాక్రా మహిళలు శ్రీనిధి ద్వారా రుణాలను తీసుకొని పశువులను కొనుగోలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు మహేష్, అనూష పాల్గొన్నారు.




## గొల్లలపాలెం గ్రామంలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలి



పద్మనాభం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త

మండలంలో గొల్లలపాలెం గ్రామంలో నెల కొన్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామ ప్రజలు మండల పరిషత్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఎంపిడిఒ విజయకుమార్, డిప్యూటీ తహాశీల్దారు చంద్రశేఖర్ లకు వినతిపత్రం అందజేసారు. గ్రామంలో ఈ మురుగునీటి సమస్య తీవ్రంగా ఉండడం వల్ల గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా కార్యాలయానికి తరలివచ్చామని వారు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ మురుగునీరు, వర్షపునీరు గ్రామం నుండి బయటకి పోవడానికి వేరేదారి లేక వీధులలో నిల్వ ఉండిపోతుంది. ఈ మురుగునీటి సమస్య భరించలేక కొందరు గ్రామం నుండి వలసపోయారని ప్రజలు వాపోయారు. గ్రామంలో పూర్వం నుండి డ్రెయినేజీ కూడా లేదని, ఈ మురుగునీటి వల్ల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని వారు చెప్పారు. గ్రామ అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా పరిష్కరించలేదని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి సాయి,కె.శివ,ఎ.ఎర్రినాయుడు, బి.రాము, పైడన్న, ప్రజలు పాల్గొన్నారు.







# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

94,95 మధ్యకాలంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపంలో సందడి చేసారు. 30 వసంతం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 90 శాతం మంది విద్యార్థులు అందరూ ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని ఆనందంగా గడిపారు. గడిచిన కాలాన్ని, మధుర స్మృతులను ఒకసారి నెమరు వేసుకున్నారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులను కూడా ప్రత్యేక అతిధులుగా ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకుని గురువుల ఆశీస్సులు పొందారు.

# ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును కలిసిన సనపల వరప్రసాద్



మాధవధార, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ సోమవారం ఆయన కార్యాలయంలో కలిశారు. రెండోసారి 50వ వార్డు టిడిపి అధ్యక్షునిగా వరప్రసాద్ ఎన్నికైన సందర్భంగా విష్ణుకుమార్ రాజుని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తన వద్దకు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడంలో వరప్రసాద్ నియోజకవర్గంలో ముందు ఉంటారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని వరప్రసాద్ కు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సహకారంతో 50వ వార్డులో అభివృద్ధి పనులు చాలా వరకు జరిగాయని, భవిష్యత్తులో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యేను వరప్రసాద్ కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.వి.రమణ ఉన్నారు.















# కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు : ఆలయ ధర్మకర్త సనపల కీర్తి

మాధవధార, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక 51వ వార్డు సీతాన గార్డెన్స్‌లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో ఈనెల 22 నుంచి కనకదుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి క్షీరాభిషేకం, గణపతి హోమం, సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 30న మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 5000 మందికి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కీర్తి తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల పౌర్ణమి రోజున గాయత్రి దేవి అమ్మవారికి ఉదయం నుంచి క్షీరాభిషేకం భక్తుల స్వహస్తాలతో నిర్వహించడం జరుగునని పేర్కొన్నారు.



భక్తులు పెద్ద ఎత్తున శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కీర్తి కోరారు.

# బిజెపి సభను విజయవంతం చేసిన పద్మనాభం ప్రజలకి కృతజ్ఞతలు



పద్మనాభం, సెప్టెంబరు 15, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఇటీవల జరిగిన బి.జె.పి. సారద్య సభను విజయవంతం చేసిన పద్మనా భం మండలంలో పలుగ్రామాల ప్రజలకి మం డల బిజెపి అధ్యక్షరాలు తమటపు నాగమణి, మండల ఇనచార్జి రూపాకుల రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చాలా గ్రామాల నుండి బస్సులపై స్వచ్ఛందంగా తరలివచ్చిన నాయకులకు, ప్రజలకు అభినందనలు తెలిపారు.

# జాతీయ అవార్డు గ్రహీత ప్రధాన ఉపాధ్యాయురాలను అభినందించిన 'గ్రేటర్' కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రథమ స్థానం ఉపాధ్యాయులదేనని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా భీమిలి జీవీఎంసీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాదాబత్తుల తిరుమల శ్రీదేవికి ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఆమెను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దేవారు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. అలాగే భీమిలి జీవీఎంసీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కాబడి ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకోవడంతో విశాఖ నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు దక్కాయని అందుకు ఆమెను అభినందించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు ఉన్నతికి నిరంతరం కృషి చేయాలని కమీషనర్ ఆమెకు సూచించారు.







# గీతంలో ఘనంగా ఇంజనీర్స్ డే

9వ పేజీ తరువాయి ..


ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని, సమకాలీన సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను పెంచు కోవాలన్నారు. దేశానికి ఇంజనీరింగ్ నిపుణులు వెన్నెముక లాంటి వారని యువత అంకితభావంతో ఈ రంగంలో నిపుణత సాధించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె. నాగేంద్ర ప్రసాద్ మాట్లా డుతూ స్వలాభపేక్షలేకుండా దేశ ప్రగతిని కోరి సర్ మోక్ష గుండం విశ్వే శ్వరాయ పలు ఆనకట్టలను నిర్మించారని కొనియాడారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు స్పూర్తిగా తీసు కోవాలన్నారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అ రుణ్ కుమార్ మాట్లాడుతూ గణితశాస్త్రం, సైన్స్ ఆధారంగా ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలను సృష్టించ వచ్చునని పేర్కొ న్నారు. విద్యార్థులకు ఈ విజయాలు స్పూర్తిని కలిగిస్తాయన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా విద్యా ర్థులకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందిం చారు.










Main tab page 1 1_Main tab page 1 1.qxd 9/15/2025 11:08 PM Page 1






# మానవీయ కోణంలో పనిచేయండి

- కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజల తరపున అభినందనలు తెలిపిన సీఎం



**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**

కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసుల్లో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా పక్కగా ఉంటుంది.. నవ్వంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ సోమవారం జరిగింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయనే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి,జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో డ్రైనేజీ పూడికతీత పనులు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గ్రామంలో సోమవారం పంచాయితీ సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి సుధారాణి పర్యవేక్షణలో డ్రైనేజీలో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయి. గొల్లపల్లివీధి, బి. సి. కాలనీ, కొంగర వారివీధి, కమ్మరపేట, దుర్గానగర్ ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా సర్పంచ్ రమణి మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు, అనారోగ్యాలు పట్ల నిర్లక్ష్యం చే యవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, వార్డు మెంబర్ పాల్గొన్నారు

## రాజేంద్రపాలెం, చింతలపూడిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**కొయ్యూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం, చింతలపూడి పంచాయతీలలో స్థానిక సర్పంచులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జిసిసి సేల్స్మన్లు కలిసి వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, వీఆర్వో సత్యనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ దాసు, కూటమినేతలు సాగిన బుజ్జిబాబు, కాకర చిన్నారావు, సేల్స్ మాన్ సత్తిబాబు పాల్గొనగా, చింతలపూడిలో సర్పంచ్ సెగ్గే రమాదేవి వీఆర్వో వెంకాయమ్మ, కూటమి నేతలు కొర్రు రామమూర్తి, పోటుకూరి సన్యాసిరావు, మాజీ ఎంపీటీసీ కిలే బాలరాజు, కొర్రు పుల్లయ్య, బొంకుల గడ్డయ్య, చవల ప్రసాద్ తదితరులు పాల్గొని రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

## పారిశుధ్యంపై ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలి

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**



పాడేరు పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు రోజు రోజుకి సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఒకవైపు పట్టణ జనాభా పెరగడమే కాకుండా ఇబ్బడి ముబ్బడిగా వాడే ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్వహణ చేసే కార్మికులకు పనిభారం ఎక్కువవుతున్నది.మున్సిపల్ కార్పొరేషన్ స్థాయికి తక్కువ అయినప్పటికీ ప్రజా వినియోగానికనుగుణంగా ఎక్కువగా ఉన్న పట్టణం కావడం కూడా చెత్త వేగంగా పెరిగిపోవడానికి కారణం అవుతున్నది.పారిశు ధ్యంపై విద్యార్థి దశలోనే ఒక సామాజిక బాధ్యత గా బోధించే విధానం కూడా ప్రస్తుతం అవసరం.సోమవారం పాడేరు పట్టణంలో చెత్త నిర్వహణకు కొత్త డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రధాన కూడలి లో గల ప్రాంతాలను గుర్తించి వేగంగా చెత్త నిర్వహణకు కొత్త డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని పట్టణ అధ్యక్షులు మజ్జి నాగేష్ తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సేవలు మరువలేనిది

**జీ.కే వీధి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలోని దేవరపల్లి సచివాలయంలో వదేళ్లుగా సేవలందించి ప్రజల మన్ననలను పొందిన సచివాలయ సిబ్బందికి దుస్సాలతో సన్మానం కార్యక్రమం ఘనంగా చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ పెద్దలు సిబ్బందిని ఉద్దేశించి మీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. పంచాయతీ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న భారత ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మచ్చల మత్స్యరాజు,ఎంపీటీసీ పోతురాజు క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచ్ గడుతూరి బాబూరావు,పీసా కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షులు కుమ్మరి రామలింగం, మచ్చల బాబూరావు,బీజేపి మండల అధ్యక్షుడు కారాకు శేఖర్ తదితరులు మాట్లాడుతూ గత ఐదున్నర ఏళ్లలో కరోనా సమయంలో కూడా సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్ల సేవలు అమోఘమని,పథకాల అమలులో బాగా పనిచేసారని,బదిలీపై వెళ్ళిన మీరు చక్కగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ స్వామి నాయుడు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మామిడి గణపతి,సన్మాన గ్రహీతలు జాన్ బాబు,మహేశ్వర్,మొట్టడం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట టీకాలు తప్పనిసరి

- పశు వైద్యాధికారి డాక్టర్ లోకుల రమేష్

**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ లోకుల రమేష్ తెలిపారు. ప్రధానంగా గాలికుంట వ్యాధి నివారణ టీకాలు పశువులకు నాలుగు నెలల పైబడిన లేగ దూడలకు వేయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతియేట ఉచితంగా 33,500 డోసులు వేయడం జరుగుతుందని, ఈ వ్యాధి వలన పశువులలో 104 ఎఫ్ జ్వరం రావటం ,పెదవులపై, దంతాలపై ,కాళ్ళ గిట్టలలో వాపు, పాలు తీసే ప్రాంతంలో పుల్లు రావడం జరుగుతుందని దీనివలన పశువుల మేత మేయకపోవడం వలన నీరసపడి చనిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ లోకుల రమేష్, ముఖ్యఅతిథిగా పంచాయతీ సర్పంచ్ వంతల కృష్ణ మరియు వైస్ ఎంపీటీసీ సప్పర్ల ఆనందరావు, పంచాయతీ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, ఎంపీటీసీ మొట్టడం రాజు బాబు ,చేతుల మీదుగా మినరల్ మిక్సర్ ప్యాకెట్స్ ,పాముల మందులు సరఫరా చేయడం జరిగిందనీ, మరియు 120 మంది రైతు సోదరులు ,350 పశువులకు టీకాలు వేయటం జరిగిందని తెలియజేశారు.

## పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

- పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**



రాబోయే పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ విద్యార్థినిలకు సూచించారు. సోమవారం పాడేరు మండలం కందమామిడి బాలికల గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో పీ ఓ మాట్లాడుతూ గతంలో కంటే ఈ సంవత్సరం అందరూ మంచి మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సబ్జెక్ట్ పరంగా డౌట్ ఉన్న విద్యార్థులు వాటిని ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.



పదవ తరగతి ప్రతీ విద్యార్థి జీవితంలోను భవిష్యత్తుకు మొదటి మెట్టని, దానిని సక్రమంగా ఉపయో గించుకుంటే ఉజ్వల భవిష్యత్ మీ సొంతం అవుతుందని పిఓ విద్యార్థులకు హితవు పలికారు. ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమేం కాదని అన్నారు. లక్ష్యాన్ని సాధించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు అందరూ సమష్టిగా పనిచేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం ఆహారం అందుతున్నది లేనిది ఆరా తీశారు. అనంతరం కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, సిక్ రూమ్ పరిశీలించారు. వార్డెన్ తో మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.

## 51జీఓ రద్దుచేయాలని కాదంక్కిన గిరిజనం

**హుకుంపేట, ఆగస్టు 15,ప్రభాతవార్త**



బూర్జ పంచాయతీలో నవయుగ కంపెనీ కోసం నిర్మించే హైడ్రో పవర్ ప్రాజెక్టుకి వేతిరేకంగా పోరాట కమిటీ మరియు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. కార్పొరేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన 51జీ ఓ రద్దు చేయాలని, కేంద్ర అటవీశాఖ పర్యావరణ అనుమతులు వెనక్కి తీసుకోవాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.సర్వేలు రాళ్ళు పాతిన వారిపై కేసులు పెట్టలని డ్రోన్లు గస్తీ తిప్పేవారిని గుర్తించి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గావెళ్లి అక్కడ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏ ఏ ఆర్ ఎం జాతీయనాయకులు అప్పలనరస మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్చేశారు.రాష్ట్ర ప్రభుత్వం భుర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఆగస్టు 28 తేదీన గ్రామ సభ ఏర్పాటు చెయ్యాలనీ నోటీస్ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా మండల కార్యదర్శి బలదేవ్,కృష్ణారావు,సర్పంచ్ మొత్తీ పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్.కృష్ణంరాజు, వరుణ్, భుర్జ ఎంపీటీసీ మజ్జి హరి టకమిటి సభ్యులు మజ్జి కృష్ణ మూర్తి హుకుంపేట మండల సిపిఎం పార్టీకార్యదర్శి వి.లక్మన్,గిరిజన సంఘం నాయకులు అప్పాలకొండపదాల్ గిరిజనులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి బాలయ్యను పరామర్శించిన వైసిపి నేతలు

**కొయ్యూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామమైన మండలంలోని మమత పంచాయతీ, గంగవరం లో ఉంటున్న చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్యను సోమవారం చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాలకు చెందిన వైసీపీ నేతలు పరామర్శించారు. జడ్పిటిసి పోతురాజు బాలయ్యకు కలిగిన అనారోగ్యం, దానికి అందుతున్న చికిత్స తదితర విషయాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, వైసిపి స్టేట్ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణ మూర్తి, సీనియర్ నేత సాగిన గంగన్న పడాల్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుమర్ల సూరిబాబు పాల్గొన్నారు.

## భూమి ఇచ్చేవారికి అధిక దర చెల్లింపు.. తహసీల్దారు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



పోలవరం ముంపు బాధితులకు భూసేకరణలో ఎకరానికి రూ. 12.50 లక్షలు ఇవ్వడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల తహసీల్దారు అల్లు సత్యనారాయణ రైతులకు సూచించారు. సోమవారం జడ్డంగి రైతు సేవా కేంద్రంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ భూములు అమ్మాలనే ఆశక్తి ఉన్న గిరిజనేతర రైతులు, గిరిజన ఉద్యోగులు తమ పేర్లను తెలియ జేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములకు సంభందించిన సమగ్ర రికార్డులు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు సంభందిత వీఆర్వోను కాని తహసీల్దారు కార్యాలయం పని చేసే వేళల్లో సంప్రదించవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్ శాంతకుమారి, వీఆర్వో సీతారపు నానాజీ, సర్వేయర్ అప్పన్నరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కిల్కారి ప్రోగ్రాం అమలు తీరుపై డిల్లీ టీమ్ పరిశీలన

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**



మాత శిశు మరణాలు తగ్గించటానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి కాల్ ప్రవేశ పెట్టటం జరిగిందని, గ్రామ స్థాయిలో అందిస్తున్న కిల్కారి సేవలపై పరిశీలన కొరకు కేంద్ర కిల్కారి అరమ్మాన్ పర్యవేక్షణ మరియు మూల్యంకనం (ఎం అండ్ఈ) డిల్లీ టీమ్ ఖీ సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం తనిఖీ చేసారని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు తెలిపారు. ముందుగా కేంద్ర కిల్కారి టీమ్ వారు జిల్లా కిల్కారి టీమ్తో మాట్లాడుతూ, కిల్కారి ప్రోగ్రాం ద్వార జిల్లా పరిధి గ్రామ స్థాయిలో ఉన్న గర్భిణీలకు, బాలింతలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. జిల్లా టీమ్ ఏ విధంగా కిల్కారి ప్రోగ్రాం ని మెరుగుపరచడానికి ఏఏ కార్యక్రమాలు చేస్తున్నారని అడిగి తెలుసుకొన్నారు. అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామ స్థాయిలో కిల్కారి ప్రోగ్రాం ద్వార అందిస్తున్న మాతా శిశు సేవలపై కేంద్ర టీమ్ వారికి వివరించారు.కిల్కారి కాల్స్ ద్వార గర్భిణీ నాలుగో నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు కిల్కారి కాల్స్ రావడం, ఏ వారంలో ఎలాంటి జాగ్రత్తులు తీసుకోవాలో అవన్నీ వాయిస్ కాల్స్ ద్వారా అందిస్తారని, 911600103660 అనే నెంబర్ నుంచి కిల్కారి కాల్ వస్తుందని, గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే వచ్చినపుడు ఎత్తి వినగలుగుతారని, మరల తిరిగే వినాలి అంటే 14423 నెంబర్ కి ఫోన్ చేసి వినవచ్చునని వివరంగా కేంద్ర కిల్కారి టీమ్ కు తెలియజేసారు. అనంతరం పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మినుములూరు, కిండంగి గుతులపుట్టు, దేవరాపల్లి గ్రామాలలో సందర్శించి గర్భిణీలను, బాలింతలను కలసి కిల్కారి కాల్స్ ద్వార ఏ విధంగా ఉపయోగ పడుతున్నాయని అడిగి తెలుసు కున్నారు. కేంద్ర కిల్కారి టీమ్ సభ్యులు అమిత్, భుషన్, పి.ఓ రాజు మరియు అల్లూరి జిల్లా డి.పి.హెచ్.యన్.ఓ జి. భూలోకమ్మ పాల్గొన్నారు.

## కింద్రలో దోమలు మందు పిచికారీ..

750 దోమతెరలు సిద్ధం.. డా. శరత్ చంద్ర

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**




కింద్ర గ్రామంలో సోమవారం ఏ. సి. యం.5 శాతం దోమలు మందుని ప్రతీ యింటి లోపల పిచికారీని ప్రారంభించడం జరిగిందని లాగరాయి పి హెచ్. సి డా. శరత్ చంద్ర తెలిపారు. ఈగ్రామంలో 182 గృహాలు ఉండగా వాటిలో 64 గృహాల్లో పిచికారీ పూర్తి అయ్యిందని అన్నారు. కింద్ర గ్రామంలో 19 చికెన్ గున్యా కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. 750 దోమతెరలు వచ్చాయని డా.శరత్ చంద్ర అన్నారు. ప్రతీ ఇంటి లోపల భాగంలో పిచికారీ తప్పనిసరిగా చేయిస్తున్నామని అన్నారు. లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు కొనసాగుతున్నాయని వైద్యాధికారి అన్నారు. ఇంటింటా ఫీవర్ సర్వే, ఏడీస్ సర్వే, లారా సర్వే లు జరుగుతున్నాయని అన్నారు ఈకార్యక్రమంలో డా. శరత్ చంద్ర, యం. టి. ఎస్. సోమరాజురెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ పి. సత్యవతి, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, యం. ఎల్. హెచ్. పి. బాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ రామిరెడ్డి, అధికారి సత్యనారాయణ, ఆశ వర్కర్ సత్యవతి పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి:పిడి స్మరణ్రాజ్

**రంపచోడవరం, సెప్టెంబర్ 15. ప్రభాతవార్త**



ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఏపీఓ జనరల్ డిఎన్వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, సబ్ కలెక్టర్ పరిపాలన అధికారి ఎం సావిత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈవారం సుమారు 70 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలం ఇజ్జులూరు మారుమూల గ్రామములో ఉన్నటువంటి 12 కుటుంబాల 40 మందికి భద్రాచలం వెళ్లే మెయిన్ రోడ్ లో రెండు ఎకరాల భూమి మంజూరు చేసి ఇండ్లు ఏర్పాటు చేసిన యెడల గ్రామస్తులందరూ తరలి రావడం జరుగుతుందని జిఎంవలస సర్పంచ్ కారం లక్ష్మి, సాధల భీమిరెడ్డి, సాధల రామిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీలోని రబ్బర్ రైతులకు 20 రబ్బర్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయాలని రేవుల జానకి రెడ్డి దరఖాస్తు సమర్పించారు.

## ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడం ఆనందంగా ఉంది

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం

**అరకులోయ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా, నాయకుడిగా తాను చేసిన సేవలను అధిష్టానం గుర్తించి తనకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని నూతన ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం తెలిపారు. సోమవారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయిరాం మాట్లాడుతూ సేవలను గుర్తించి తనకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని, తనకీ పదవినిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, చైర్మన్ లు కిడారి శ్రావణ్ కుమార్, దొన్ను దొర, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సాయిరాం చెప్పారు. తనపై నమ్మకాన్ని ఉంచి ఎస్టీ కమిషన్ సభ్యునిగా నియమించడంతో బాధ్యత మరింత పెరిగిందని, గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని సాయిరాం స్పష్టం చేశారు. గతంలో ఎంపీటీసీగా చేసిన అనుభవం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు కుమార్, టిడిపి యువ నాయకులు మోహన్ దాస్, పెదలబుడు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి మండల యువ మోర్చా అధ్యక్షులు కొర్ర దేవ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భగవాన్, వార్డు సభ్యులు లోకోయి గంగరాజు, పీసా కమిటీ అధ్యక్షులు సీతారాం , టిడిపి నాయకులు రమణ, ఉమా, రమేష్ సోన్ను పాల్గొన్నారు.

## ఐద్వా రెండవ మహాసభ జయప్రదం చేయండి

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



ఆదివాసి గిరిజన మహిళల ఆర్థిక సహాయ సహకారాల అభివృద్ధికి చైతన్య పరిచే రెండవ మహాసభను అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 17వ తేదీ బుధవారం నిర్వహించే మహాసభలను విజయవంతంగా జయప్రదం చేయాలని మండల ఆదివాసి గిరిజన మహిళలకు ఐద్వా సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ విజయ, కార్యదర్శి సోనియా ఈశ్వరిలు సోమవారం పత్రిక ప్రకటనలో పిలుపునిస్తూ పేర్కొన్నారు. ఈ సందర్భంగ ఐద్వా మండల అధ్యక్షురాలు ఎస్ విజయ మాట్లాడుతూ మహిళల హింసను అరికట్టాలని రోజు సగటుగా 49 నేరాలు, 86 అత్యాచారాలు జరుగుతున్న బాహ్య ప్రపంచంలో మహిళలకు సామాజికంగా , ఆర్థికంగా, రాజకీయంగా పురుషులతో సమానం అవకాశం కల్పించే విధంగా చైతన్య పరచడమే ధ్యేయంగా జిల్లా మహాసభలను చేపడుతున్నామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో మండల నలుమూలల నుండి తరలివచ్చి ఆదివాసి గిరిజన మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి అధ్యక్షతన ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈగల్ సి. ఐ. మాట్లాడుతూ మనదేశం అభివృద్ధిలో యువత ముఖ్య పాత్రపై వివరించారు. డ్రగ్స్ వాడకంతో వచ్చే దుష్పరిణామాలు, చదువు మీద ప్రభావం, కుటుంబ సమస్యలపై వివరించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, ఈగల్ క్లబ్స్ పనితీరుపై అవగాహన కల్పించారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 వినియోగం ఏ సందర్భంలో చేయాలో వివరించారు. విద్యార్థులుతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్. యం. ఆదిలక్ష్మి, ఈగల్ టీమ్ సి. ఐ. సూర్య మోహనరావు, ఎస్. ఐ నరేష్ కుమార్, 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేస్ లైన్ టెస్ట్ గ్రేడ్ ఆధారంగా విద్యార్థులు అత్యుత్తమ స్థాయికి

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**



పాడేరు మండలంలో సోమ,మంగళవారాల్లో జిల్లాస్థాయిలో డిఆర్ పి లకు టీఏఅర్ఎల్ మీద రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో డీఈఓ ఎపిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ గ్రేడ్ ఆధారంగా విద్యార్థులు అత్యుత్తమ స్థాయికి వెళ్లడానికి జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇవ్వడం నిమిత్తం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయిలో డిఆర్పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ అనంతరం డిఆర్పిలు మండలాలకు వెళ్లి మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.భాస్కర్ రావు, సిఎంఓ జ్ఞాన ప్రకాష్, ఏ పీఓ ఎం ఎస్ ఎల్ పాత్రుడు, మండల విద్యాశాఖ అధికారులు జాన్ సరస్వతి,డీ అర్ పీ ఎస్ లు నాగరాజు, కిరణ్ కుమార్ హాజరయ్యారు.

## టీకాలతోనే నట్టల నివారణ సాధ్యం

**అరకులోయ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



టీకాలతోనే నట్టల నివారణ సాధ్యపడుతుందని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి సీనయ్య అన్నారు. సోమవారం మండలంలోని గన్నెల రైతు సేవ కేంద్రం పరిధిలోని అమల గూడ, ఆర్కే నగర్ , గన్నెల గ్రామాల్లోని 800 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి సీనయ్య మాట్లాడుతూ ఈనెల 15నుంచి అక్టోబర్ 15 వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ వేసినట్లు తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రతి పశువుకు వేయాలని ఆయన అన్నారు. వ్యాధి లక్షణాలు తీవ్రమైతే జ్వరం, నీరసం, నోటి నుండి తీగల వల్లే చంగ, నోరు కాలి గిట్టల మధ్య పండ్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని , ఈ లక్షణాలతో ఉన్న వాటికి వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కార్యక్రమం లో వి ఎల్ ఓ సాంబశివరావు, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/15/2025 11:08 PM Page 1






## ఏటి గైరంపేటలో ఎరువుల సీజ్ 6 కేసు నమోదు చేసిన విజిలెన్స్

**గొలుగొండ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**




మండలంలో ఏటిగైరంపేట లో శ్రీ వెంకటరాజా ఎరువులు దుకాణంపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో ఎరువుల దుకాణం నిల్వల్లో వ్యత్యాసాలు గుర్తించి కేసు నమోదు చేశారని ఏవో సుధారాణి తెలిపారు. ఈ దాడుల్లో గ్రామంలో ఉన్న శ్రీ వెంకటరాజా ఎరువులు దుకాణంపై కేసు నమోదు అయిందని, స్టాక్ రిజిస్టర్ కంటే 18 బస్తాలు అదనంగా ఉన్నట్లు గుర్తించారన్నారు. దీంతో 6 ఏ కేసు నమోదు చేసి మొత్తం ఎరువులను 1, 14, 000 విలువ చేసే ఎరువులను సీజ్ చేశారని తెలిపారు. డీలర్లు అక్రమాలకు పాల్పడవద్దని ప్రస్తుతం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికే మండలంలో ఉన్న ప్రైవేట్ డీలర్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూ, తనిఖీలు చేసినప్పటికీ ఏటి గైరం పేటలో నమోదులో తేడాలు గుర్తించారని అన్నారు.

## నక్కపల్లి పాత తాలూకా కేంద్రంలో ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏపీటీఎఫ్ నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు వై. కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిలర్ డి. కొండల రావు మాట్లాడుతూ తక్షణమే పెండింగ్లో ఉన్న 4 డి ఏ లను, పి ఆర్సీ కమీషన్ ను నియమించి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేసారు. జిల్లా కార్యదర్శి విజయశ్రీ మాట్లాడుతూ అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ప్రధాన కార్యదర్శి సి హెచ్. అప్పలరాజు మాట్లాడుతూ సిపిఎస్ విధానం ను రద్దు చేసి మెమో 57ను వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎస్. రాయవరం మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు జీ సునీల్, కె శ్రీనివాసరావు. కార్యకర్తలు కె. శ్రీనివాసరావు, పి. నాగేశ్వరావు, కె రంగబాబు, పి. వెంకటరావు, కాళ్ళ శ్రీనివాసరావు, డి నాగేశ్వరరావు, బి సురేష్, బి రవి, జి సురేష్, బి శ్రీనివారరావు, సత్తిబాబు మరియు చంద్రరావు మహిళా ఉపాధ్యాయులు మైమున్ బీబీ, అనురాధ తదితరలు పాల్గొన్నారు.

## నాగపురంలో ఎరువులు కోసం రైతులు ఆందోళన

**గొలుగొండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



సిహెచ్ నాగపురం గ్రామంలో రైతులు ఎరువులు కోసం వద్ద ఆందోళన నిర్వహించారు. గ్రామానికి ఎరువులు సరఫరా జరగలేదని తక్షణమే ఎరువులు సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతులకు అవసరమయ్యే ఎరువులను అందుబాటులో ఉంచలేదని రైతు సేవా కేంద్రంలో ఎరువుల అందుబాటులో ఉంచాలని రైతులు ఈ సందర్భంగా అధికారులను కోరారు. క్లస్టర్ పరిధిలో కాకుండా నాగాపురం రైతు సేవ కేంద్రానికి ఎరువులు స్టాక్ పాయింట్ గా ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు యూరియా సరఫరా చేస్తామంటూ వివరాలను నమోదు చేసుకున్నారని అయినప్పటికీ తమకు ఎరువులు అందలేదని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రజాప్రయోజనం కోసమే స్మార్ట్ కార్డులు పంపిణీ

**చోడవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. సోమవారం ఆయన చోడవరంలో రేవళ్లు, ఎడ్ల వీధిలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే నియోజక వర్గ పరిధిలో గల రావికమతం, బుచ్చయ్య పేట, రోలుగుంట మండలాలలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం రేషన్ కార్డులు వలె ఈ స్మార్ట్ కార్డులు కూడా పనిచేస్తాయని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని సూచించారు అలాగే స్మార్ట్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో షుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జీ వి సత్యనారాయణ (పెదబాబు), జనసేన సీనియర్ నాయకులు సిరిపురం రమేష్, బిసిఎస్ అధ్యక్షులు మూలి నాయుడు, మాజీ పిఎస్పిఎస్ అధ్యక్షులు బొంతు దేవుడి బాబు, పప్పు శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, గొర్లె కృష్ణవేణి, గండి నాయుడు, ఈర్ల శ్రీనివాసరావు, గొర్లె సుధాకర్, పార్థు, మాదిరెడ్డి జోగి నాయుడు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

**చోడవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగ్నమ ఆధ్వర్యంలో సోమవారం "జాతీయ హిందీ సమారోహ" దినోత్సవాన్ని ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించారు. కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ సూర్యవతి మాట్లాడుతూ హిందీ జాతీయ భాషగా గుర్తించబడిందని, గాంధీ కారు చెప్పిన మాటను ఇక్కడ ఉటంకిస్తూ" జాతీయ భాషలేని దేశం మూగ బోయినటువంటిదని"తెలియజేశారన్నారు. విద్యార్థులుగా ప్రతి ఒక్కరు భాషాభిమానంతో హిందీ అభ్యసించినట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా బ్రతుకువచ్చని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హిందీ నీ జాతీయ భాషగా 1949లో రాజ్యాంగం ప్రకారం ప్రకటించారని, విద్యార్థులుగా తెలుగుతోపాటు హిందీ నేర్చుకోవడం వల్ల భాషా నైపుణ్యం అలవడుతుందని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ,ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ జ్యోతి అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నక్కపల్లి లో విజన్ సెంటర్ ఏర్పాటు.. చురుగ్గా పనులు.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో విజన్ 2047 సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంపై ఉన్న అంతస్తులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు అందుకు సంబంధించిన పనులు చురుగ్గా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ప్రభుత్వం రూ 10 లక్షలు నిధులతో ఏసీ, ఫర్నిచర్, కంప్యూటర్లు అందజేసింది. ఇవి నక్కపల్లి కార్యాలయానికి చేరుకున్నాయి. నలుగురు సచివాలయ సిబ్బందిని ఈ సెంటర్లో నియమించారు. ఈ సెంటర్కు సంబంధించిన వివరాలుపై ఎంపీడీవో మాట్లా డుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే /మంత్రి చైర్మన్ గా , నియోజకవర్గ ప్రత్యేకాధికారి కో ఆర్డినే టర్గా, ఎంపీడీవో కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని ఎంపీడీవో సీతారామరాజు చెప్పారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పది సూత్రాల అమలు ద్వారా విజన్ లక్ష్యం సాధించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ కేంద్రం ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందుకోసం బాపట్లకు చెందిన యంగ్ ప్రొఫెషనర్ను నియమించారు.

## డిసిసిబి చైర్మన్కి సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లాల డిసిసిబి చైర్మన్గా కోన తాతారావు ఎన్నికై నక్కపల్లి మండలం వేంపాడు వచ్చిన సందర్భంగా మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కమర్షియల్ బ్యాంకు లకు దీటుగా సహకార బ్యాంకుల పని చేయాలని, అందుకు సహకారం అందించాలని రమణ కోరారు. ఆయనతోపాటు సత్కరించిన వారిలో అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు, కమ్మెళ్ల శివరామకృష్ణరాజు, పళ్ళ రాంబాబు లు ఉన్నారు.

# ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా కృషిచేస్తున్నాం

- ఇక్కడ ఉన్న ఆసుపత్రిని మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న పాత ఆసుపత్రికి తరలించే విషయంపై ఆరోగ్య మంత్రితో చర్చిస్తాను
- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్







**ఎలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో ఆసుపత్రి పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఆసుపత్రి రావాలన్న ఇక్కడ నుండి మెయిన్ రోడ్డు మీదకి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలంటే ఎన్నో కోట్లు ఖర్చు అవుతుందని గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఏ ఆలోచన లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం 100 పనులకు 25 మాత్రమే పనులను పూర్తి చేసిందని ఇంకా ఇక్కడ చాలా నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. పాత ఆసుపత్రిని అభివృద్ధి చేయాలంటే దానిని పూర్తిగా తొలగించి అక్కడ క్రొత్తగా నిర్మాణం చేపట్టాలని లేదా ఇక్కడే అభివృద్ధి చేయాలా అన్నదానిపై ఆరోగ్యశాఖ మంత్రితో చర్చిస్తానని అన్నారు. గత ప్రభుత్వంలోని ఇక్కడ పూర్తిస్థాయిలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టకుండా కొంత భాగాన్ని ఇళ్ల స్థలాలకు కేటాయించడంతో ఆసుపత్రి పై ప్రభావం పడిందని అన్నారు. ఏది ఏమైనా ఇక్కడ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మెరుగుపరచడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలోని చైర్మన్ గా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సభ్యులుగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ,గుర్రాల శేఖర్, పిట్టా దాసుబాబు, గొర్లె రత్నాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఎంపీడీవో, కన్వీనర్గా డాక్టర్ నిరాహారిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవడు లవ రాజు, జనసేన నాయకులు కొట్టారు శ్రీనివాసరావు, కర్రీ ఝూన్సీ, లాలం సోమనాయుడు, గంధం శివ, రాజు, ఉదయ్, చిట్టిబాబుతదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాధవ్ దంపతులు

**అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ దంపతులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాధవ్ దంపతులను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్లబాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో. సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడు పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కుమారుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ ప్రపంచంలో చెస్ ఛాంపియన్షు రికార్డు సాధించిన సందర్భంగా లండన్లో సత్కారం పొంది చిన్నారుల్లో సంతోషం నింపిన సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కమిడి శివరామకృష్ణ రాజు నాయకత్వంలో పాఠశాలలో చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. తాతయ్య పేరు ప్రపంచంలో మారు మ్రోగుతుంటే భారతదేశంలో తండ్రి లోకేష్ ఉత్తమ రాజకీయవేత్తగా అడుగులేస్తుంటే మా దేవాన్ష్ చిన్నతనంలోనే ప్రపంచ రికార్డు సాధించడం మా అందరికీ గర్వకారణం అని శివరామకృష్ణంరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, లతోపాటు పార్టీ నాయకులు పల్లా రాంబాబు, అయినంపూడి రవిరాజు, కల్లేపల్లి వరహాల రాజు (బుజ్జి), బ్యాంకు డైరెక్టర్ దారబాల బుజ్జి తదితరులు ఉన్నారు.

## హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్కి సత్కారం

**చోడవరం,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



చోడవరం ఆర్క్ కార్యాలయంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబునీ గణాంగా సత్కరించారు. చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆర్క్ కేంద్ర కార్యాలయం సందర్శించడంతో ఆర్క్ ఈడీడి ఎస్ ప్రసాద్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేత్కర్ భవన్ అధ్యక్షులు న్.దేముడు, విశ్రాంత ఉద్యోగి నూకరాజు, గోసమాంబ వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు వద్దే రాజ్ కుమార్ తదితరులు తాతయ్య బాబు నీ సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ హౌసింగ్ కాలనీ కి సంభందించిన పలు సమస్యలను కూడా చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



జిల్లాలో పశుసంపద, పువ్వులు, కూరగాయలు సాగు రంగాల అభివృద్ధికి ప్రోత్సాహాన్నందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొని జిల్లా అభివృద్ధి నివేదికను తెలియజేసారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ప్రతి ఇంటికి ఒకటి కంటే ఎక్కువ పశువులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. అందుకుగాను ఉత్తమ జాతి జీవాలను ఇతర రాష్ట్రాలనుండి కొనుగోలుకు లబ్దిదారులకు ఋణములతోపాటు, సబ్సిడీలను అందించాలని కోరారు. విశాఖనగరం దగ్గరలో ఉన్నందున కూరగాయలు, పువ్వులకు విపరీతమైన డిమాండు ఉందని వాటి సాగుకు ఉత్సాహవంతులైన రైతులను గుర్తించడం జరిగిందని తెలిపారు. కూరగాయలు సాగు విస్తీర్ణం పెంచుటకు జిల్లాలో బిందుసేద్యం లక్ష్యాలు పెంచాలని, పువ్వులు (ఫ్లోరికల్చర్) సాగు పెంపొందించుటకు అవసరమైన ప్రోత్సాహకాలు, మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పశుసంవర్ధక, ఉద్యాన పంటలకు అధిక ప్రాధ్యానమివ్వాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో గ్రౌండింగు జరిగినప్పుడే వాటి ఫలితాలు వస్తాయని కావున పథకాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా, గ్రౌండింగు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ మంది పథకాలు ద్వారా లబ్దిపొందేలా చూడాలన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధినిరోధక టీకా వేయించాలి

- జాయింటు కలెక్టర్ ఎం. జాహ్నవి

**అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



4నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా తప్పని సరిగా వేయించాలని జాయింటు కలక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను జాయింటు కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం క్రింద ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు నిర్వహించే గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంను ప్రతి రైతు వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టరు రామమోహనరావు మాట్లాడుతూ జిల్లాకు 3,54,200 డోసుల టీకాలు అందుబాటులో ఉన్నాయని, సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు, నెల రోజులు పాటు టీకా కార్యక్రమం రైతు సేవా కేంద్రాలు ద్వారా ప్రతీ గ్రామంలో నిర్వహించబడునని తెలియజేశారు. జిల్లాలోని రైతులందరూ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మిపాల్గొన్నారు.

## వయోజన విద్యా కేంద్రం ఏర్పాటు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ .రాయవరం మండలం పెనుగొల్లు గ్రామం ఎస్సీ కాలనీ కమ్యూనిటీ సెంటర్ వద్ద నిర్వాహకరాలు సిహెచ్ .భారతి ఆధ్వర్యంలో వయోజన విద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం మహిళలు నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దుటకు ఈ యొక్క కార్యక్రమం తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూలపల్లి నాగేశ్వరరావు సారధ్యంలో గ్రామంలో ఎస్సీ కాలనీ ఏర్పాటు చేశామని మాజీ పీహెచ్ చైర్మన్, మాజీ సర్పంచ్ గోరంట్ల ఆశ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు గట్టం నానాజీ , కర్రి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలో రెండు ఉద్యోగాలకు ఎంపికైన లంక స్వాతి

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ ఉపాధ్యాయుల ఎంపిక చేస్తామని మాట ఇచ్చి ప్రకారం డీఎస్సీ ఎంపిక చేశారు. తొలి ప్రయత్నం లోనే రెండు ఉద్యోగాలకు అర్హత సాధించడం ఎంతో ఆనందంగా ఉందని పట్టణానికి చెందిన లంక స్వాతి అన్నారు. విశాఖ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్టుకి సంబంధించి 14వ ర్యాంకు, టీజీటీ సోషల్ లో 32వ జయంకు సాధించానని తెలిపింది. ఈ సందర్భంగా పోస్ట్ ప్రిఫరెన్స్ ప్రకారం స్కూల్ అసిస్టెంట్కి ఇచ్చినందున తనకి సోమవారం ప్రకటించిన డీఎస్సీ సెలక్షన్ లిస్ట్ లో తనకు స్కూల్ అసిస్టెంట్గా సెలెక్ట్ అయ్యానని తెలిపారు. డీఎస్సీ ని ఇంత పారదర్శకంగా నిర్వహించి ఇంత త్వరగా నియామకాలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కి, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్

**ఎలమంచిలి సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



పట్టణంలోనే గుర్రప్ప కళ్యాణ మండపంలోని రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులుగా మార్చారని దీనిలోని ఎవరి బొమ్మలో ఉండవని గతంలో ప్రభుత్వం ఏది ప్రవేశపెట్టిన దాంట్లోనే బొమ్మలకే ప్రాధాన్యత ఇచ్చేదని కూటమీ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోరుకునే ప్రభుత్వమని అన్నారు. రేషన్ డిపోల ద్వారా మరిన్ని వస్తువులను వినియోగదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ తెలిపారని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్వో వరహాలు, ఎంపీడీవో శ్రీనివాసరావు (ఇంచార్జ్)రెవెన్యూ సిబ్బంది, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపి, కర్రీ ఝూన్సీ, గుర్రాల శేఖర్, కొటారు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, గంధం శివ, ఉదయ్, పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఎలమంచిలి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని 23 మంది లబ్ధిదారులకు 15 లక్షలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాస్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీపీ బోదుపు గోవింద్ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బోదెపు గోవింద్ జన్మదిన సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, పిట్టా సత్తిబాబు, పిల్లా త్రినాధరావు, కోఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, స్వామి, లక్ష్మణ్, మోహన్ రాధ, ఎడ్ల వాసు, వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించండి సార్

**అనకాపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



ఏఎంసీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. సోమవారం కాలనీకి చెందిన రెల్లి కులస్తులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. అలాగే కమిటీ హాల్, త్రాగునీటి సమస్యలపై పై వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, 83వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బొద్దపు ప్రసాద్, నియోజకవర్గం టీడీపీ మీడియా కన్వీనర్ భానుచందర్ (అఖిల్) చెప్పిన సమస్యలపై కొణతాల సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి తన అధికార బృందం తో కాలనీ ప్రాంతానికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. దీంతో కాలనీ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిట్ల రాజు, మళ్ళ సూరి బాబు, పొలిమేర ఆనంద్ కుమార్, పైలా గోపి, మనో శీను, షేక్ రియాజ్, కాలనీ వాసులు నీలాపు పండు, సోమధుల సంతోష్, సింగంపల్లి ఉమామహేష్, సింగంపల్లి వర్మ, కిరణ్, శేఖర్, లోకేష్, పుష్ప రాజ్ పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శినికి కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ సత్కారం

**అగనంపూడి ప్రభాతవార్త**



జీవీఎంసీ 85 వార్డు అగనంపూడి బీసీ కాలనీ ఎంపీపీ పాఠశాల దూంగల ఇందిరా ప్రియదర్శిని జెల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రముఖుల చేతిపై అవార్డు తీసుకున్న సందర్భంగా బీసీ కాలనీ గ్రామ పెద్దలు ఎస్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మీ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల మనుషుల్లో చెరగని ముద్ర వేసుకొని విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఇందిరా ప్రియదర్శిని అవార్డు రావడం అభినందనీయమని హెచ్యంగా పనిచేస్తూ అందరి మనలో భవిష్యత్తులో అత్యున్నతమా స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అతిథులు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో విద్యార్థుల్ని కూర్చోబెట్టి ఉపాధ్యాయులుగా నిలబడి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడమే ఉపాధ్యాయుల ధ్యేయమని వారి సేవలో ఎనలేని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరి 27 సంవత్సరాల సర్వీసులో నాకు అన్ని విధాలుగా సహకరించిన పేరెంట్స్ కి గ్రామ పెద్దలకు విద్యాశాఖ అధికా రులకు నా సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జనసేన నాయకులు గవర సోమశేఖర్, దూంగల ఇందిరా ప్రియదర్శిని, టిడిపి నాయకులు కొర్రాయి జగదీష్ సభ పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/15/2025 11:09 PM Page 1



## అన్ని వసతులు కల్పించండి.. మాకు అభ్యంతరం లేదు.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మా గ్రామానికి సంబంధించి భూములు కోల్పోయిన నిర్వాసితులకు అన్ని వసతులు కల్పించి అప్పుడు మీరు ప్రజాభిప్రాయ సేకరణ చేసుకున్న మాకు అభ్యంతరం లేదంటూ సోమవారం ఆర్డిఓ వివి రమణకు ఆ గ్రామానికి చెందిన పలువురు వినతి పత్రం అందజేశారు. మండలంలోని అమలాపురం గ్రామ శివారు పాటిమీదకి చెందిన రోకళ్ల శ్రీనివాసరావు, రావి చిన్ని, నాగేశ్వరరావు ,చినబాబు, వెంకటేష్, కనకారావు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ కి ఇచ్చిన వినతిపత్రంలో ప్రజాభిప్రాయ సేకరణకు మా గ్రామం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ ప్రధాన కారణం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చాలామందికి వర్తింప చేయకపోవడం భూములు కోల్పోయిన ప్రతి రైతుకి ఆర్ కార్డు ద్వారా ఉద్యోగం అవకాశం కల్పించేటట్లు ప్రయత్నిస్తే మాకు అభ్యంతరం లేదంటూ ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అయ్యన్న చొరవతోనే మెడికల్ కళాశాల అభివృద్ధి - పి,పి,పి విధానం బేస్

**మాకవరపాలెం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**





ప్రభుత్వ,ప్రైవేటు, భాగస్వామ్యంతోనే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అభివృద్ధి సాధ్యమని, వైసీపీ వాళ్ళ ది అనవసర రాద్ధాంతమని పిఏసిఎస్ అధ్యక్షులు శిరంరెడ్డి వెంకట చినబాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని భీమబోయినపాలెం రెవెన్యూ పరిధిలో నిర్మాణ దశలో ఆగిపోయిన ఆసుపత్రి ప్రాంగణాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో తరలివచ్చి పరిశీలించారు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు శిరంరెడ్డి చినబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాల నిర్మాణంతో సామాన్య ప్రజలకు ఎంత లాభ సాటిగా ఉంటుందో ఈసందర్భంగా వివరించారు. ప్రైవేటు భాగస్వామ్యంతో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణం వేగం పెంచడంతోపాటు, సత్వరమే మెడికల్ కళాశాల వినియోగం రావడానికి పి పి పి విధానం ఎంతో మేలని రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. పి పి పి విధానంపై పూర్తిస్థాయి అవగాహన రాహిత్యంతో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మండల వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రైవేటు భాగస్వాముతో ప్రభుత్వ విధానము ప్రతిష్టాత్మకంగా గత 20 సంవత్సరాల నుంచి దేశమంతటా ఇదే పద్ధతి కొనసాగుతున్న విషయం వైసీపీ నాయకులు తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు గత ఎన్నో సంవత్సరాలుగా పిపిపి విధానంతోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం ప్రతిపక్ష నాయకులు కళ్ళు తెరవి చూడాలన్నారు. ఆర్టీసీ సంస్థలో ఎయిర్ బస్సులు(అద్దె), జాతీయ రహదారి నిర్మాణంలోనూ, టోల్ గేట్లు నిర్మించిన విషయం ప్రతిపక్ష వాళ్ళు తెలుసుకోవాలన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరిపాలనను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలు చేస్తున్న మాపై నిందారోపణ చేయడం సరికాదన్నారు. శెట్టిపాలెం సర్పంచ్ గా ప్రజలకు అందుబాటులో అంబులెన్స్ ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా హాజరు శాతం పెంచడంలోనూ, గ్రామంలో ఏ కుటుంబంలోనైనా పుట్టుకైనా, చావైనా, వివాహాలు జరిగిన తన వంతుగా సొంత నిధులతో సహాయం అందించడం జరుగుతుందన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ఆదర్శంగా తీసుకొని గ్రామాలు అభివృద్ధి చేయడంలో సొంత నిధులు ఖర్చు చేస్తున్న తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ మండల తెలుగు మహిళలు రుత్తల రమణమ్మ, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, మండలంలోని అన్ని పంచాయతీల నుంచి టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నిర్బంధాలుతో ఉద్యమాలు ఆపలేరు: సిపిఎం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం రాజయ్య పేట ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామం నుండి సోమవారం ఉదయం రాజయ్య పేట బయలుదేరుతుండగా పోలీసులు అడ్డగించి రాజయ్య పేట వెళ్ళడానికి కుదరదని ధర్మవరం అగ్రహారం లో గృహ నిర్బంధం చేసారు. ఆదివారం రాత్రి పోలీసులు నోటీసు ఇవ్వడం జరిగింది.ఆదివారం మత్స్యకారుల నిరసన లో పాల్గొన్నందుకు పలు సెక్షన్ల కింద కేసు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ గృహ నిర్బంధాలు, పోలీసు అక్రమ కేసులతో ఉద్యమాలు ఆపలేరని అప్పలరాజు అన్నారు.

## ఎరువులకు కొరత లేదు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎటువంటి కొరత లేదని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు చెప్పారు. సోమవారం అయ నబుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు యూరియా అందజేశారు. ప్రతి రైతుకు యూరియా సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. ఈ విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సత్యనారాయణ, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గ్రంథాలయ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట పట్టణంలో చందప్ప చెరువు పుంత సమగ్ర సర్వే

**పాయకరావుపేట,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



పట్టణంలో చందప్ప చెరువు పుంత రోడ్డు ను సమగ్ర సర్వే చేయనున్నట్లు తహశీల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు సోమవారం ఆయన నలుగురు సర్వే సిబ్బంది సహా మరో నలుగురు వీఆర్వోలతో పట్టణంలోని ఆక్రమితచందప్ప చెరువు పుంత రోడ్డు సహా మ్యాప్ ను సుదీర్ఘ సమయం సేపు పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన పట్టణంలోని రాజుగారి బీడులో గల బీడీవో రాజు లే అవుట్ నుంచి చంటి స్వామి ఇంటి ఆవలి వరకు ఉన్న ఆక్రమిత పుంత స్థలాలను పరిశీలించిన మీదట పూర్తిస్థాయి సర్వే జరిపి నివేదిక సమర్పించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వర రావు పుంత రోడ్డు ఆక్రమిత స్థలాలను పరిశీలించిన మీదట పుంతు రోడ్డు అక్రమణలను గుర్తించాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్మశాన వాటిక నుంచి చందప్ప చెరువు పుంతకు వెళ్లే సర్వే నెంబర్ 162,169,179,180,181,194 నంబర్ల మధ్యస్థలంలో రాజుగారి బీడులో ఉన్న పుంత రోడ్డుకు దురాక్రమణదారులు గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితులలోనూ పుంత రహదారుల ఆక్రమణలను సహించేది లేదని అంటూ ఆయన సమగ్ర సర్వే అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆక్రమణదారులకు నోటీసులు పంపించినట్లు తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు.

## సచివాలయాలను పరిశీలించిన తహసిల్దార్ మహేశ్వరరావు

**పాయకరావుపేట,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలోని అరట్లకోట తదితర గ్రామాల్లోని నెంబర్ 1,2,3,సచివాలయాలను స్థానిక తహసిల్దార్ ఎస్ ఏ మహేశ్వరరావు సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన సచివాలయంలో గల రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. విధుల నిర్వహణ విషయమై అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి తహసిల్దార్ మహేశ్వరరావు సూచించారు.

## పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ బదిలీ

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**

పాడేరు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సౌర్యమాన్ పటేల్ ఐఎస్ ను డిస్పోజల్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ శాఖ,డ్రోన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు సబ్ కలెక్టర్ గా సౌర్యమాన్ పటేల్ దాదాపుగా ఏడాది వరకూ విధులు నిర్వహించారు.పాడేరు సబ్ కలెక్టర్ గా ప్రభుత్వం ఇంకా ఎవరినీ నియమించలేదు.

## రైతు ఇంటి వద్దకే సహకార బ్యాంకులు..

**- త్వరలో చైర్మన్‌లకు శిక్షణ: డిసిసిబి చైర్మన్ "కోన తాతారావు"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**






రానున్న కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రైతులు ఇంటి వద్ద సహకార బ్యాంకులో సేవలు అందించేటట్లు ఒక కొత్త నినాదాలు తీసుకొని ముందడుగు వేయడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు అన్నారు. మండలంలోని వేంపాడు పీఏసీఎస్ వద్దకు రైతులతో ముఖాముఖిగా చైర్మన్ వెలగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు రైతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే సొసైటీలు కీలక పాత్ర పోషిస్తాయని ,అందుకు అనుగుణంగా పలు సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని, వెనుకబడిన సొసైటీలను లాభాల బాటలో నడిపించేందుకు నూతన పద్ధతుల్లో పలు విధానాలు సిద్ధం చేసేందుకు ఆ విధానాలు రైతులకు అనుకూలంగా ఉండేటట్లు చైర్మన్లు, సొసైటీ సిబ్బందికి త్వరలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సొసైటీలో జరిగిన ఇబ్బందులు సొసైటీకి నష్టం కలిగించేటట్లు వ్యవహరించిన పరిస్థితులపై పూర్తిస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు .ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గంలో సొసైటీల బలోపేతానికి రైతులకు ఏ మేరకు సహకారం అందించగలమనేదానిపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక దృష్టి పెట్టారని ,ఆ విధంగా ఆలోచించే మంత్రిని చూడడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గానికి ఏదో చేయాలనే తపన ఆమెలో కనిపించిందని అన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం తో పాటు హౌసింగ్ రుణాలు, తమలపాకు రైతులకు ఎకరాకు లక్ష రుణాలు ఇవ్వనున్నామని, ప్రధానంగా భూములకు సంబంధించిన రుణాలు ప్రస్తుత భూముల ధరలకు దగ్గర్లో ఇచ్చేటట్లు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెలగ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకులో రుణాలు తీసుకున్న కొంత మంది రైతులు భూములు ఏపీఐసి ద్వారా పోయిన వారు బ్యాంకుకు చెల్లించాల్సిన లోన్లు కట్టడం లేదని, దీనిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని కమర్షియల్ బ్యాంకులతో పోటీపడే విధంగా సహకార బ్యాంకులో పనిచేయాలని అందుకు నూతన పద్ధతులను అవలంబించాలని, శిథిలావస్తులున్న వేంపాడు భవనాన్ని రూపురేఖలు మార్చాలని బంగారానికి సంబంధించిన రుణాలు వడ్డీ తగ్గించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన బ్యాంకు మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని ,హామీ ఇచ్చారు. అనంతరం పలు రైతులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీఈఓ వర్మ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న సొసైటీలను మోడల్ సొసైటీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చైర్మన్ ముందడుగు వేస్తున్నారని ,దానికి అనుగుణంగా రుణాలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు దారబాల బుజ్జి ,అడపా గణేష్ ,ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జనసేన నాయకులు గబ్బర్ సింగ్, బ్యాంక్ కార్యదర్శి సత్యనారాయణ లతోపాటు కల్లేపల్లి వెంకటపతి రాజు, రవిరాజు మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మేళ శివరామకృష్ణంరాజు, పళ్ళ రాంబాబు, గింజల వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## డిసిసిబి చైర్మన్ కోన తాతారావుకు జనసేన నేతల ఘన సత్కారం

**పాయకరావుపేట,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ( డిసిసిబి) చైర్మన్ కోన తాతారావును రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్‌లు ఉచిత రీత నశాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక డిసిసిబి బ్రాంచ్ ను పరిశీలించడానికి సోమవారం ఇక్కడకు వచ్చిన డిసిసిబి చైర్మన్ కోన తాతారావు తేనీటి విందు కార్యక్రమంలో భాగంగా జనసేన నేత తోట నగేష్ ఇంటికి విచ్చేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనసేన నాయకులు తోట నగేష్, శివ దత్తులతో కొద్దిసేపు పిచ్చాపాటి ముచ్చటించిన తర్వాత జనసేన పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు తెన్నులు గురించి చర్చించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు శివ దత్తు, తోట నగేష్ లు డిసిసిబి చైర్మన్, ఆత్మీయ అభిమాని కోన తాతారావుకు పుష్పగుచ్చం అందజేసి శాలువార్త ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## రైతులు ఎరువుల కోసం ఎదురుచూపులు

**చింతపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



చింతపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల వద్ద సోమవారం ఉదయం నుండి రైతులు బారులు తీరి నిలబడ్డారు. వరి సాగు ప్రారంభమైన యూరియా, డి.ఏ.పీ, పొటాష్, గులకలు వంటి ఎరువుల కోసం రైతులు పోటీ పడటంతో ఒక దశలో తొక్కిసలాట పరిస్థితి నెలకొంది. దుకాణదారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సహకారంతో రైతులను వరుస క్రమంలో నిలబెట్టి ఆధార్ నంబర్ నమోదు చేసి ఎరువులు పంపిణీ చేశారు. అయితే డిమాండ్‌కు తగ్గట్టుగా యూరియా నిల్వలు లేకపోవడంతో వందలాది మంది రైతులు ఖాళీ చేతులే మళ్లి వెనుదిరగాల్సి వచ్చింది. మా పొలాల్లో పంటలు వేగంగా పెరుగుతున్నాయి. సమయానికి ఎరువులు అందకపోతే దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం నుంచే యూరియా కొరతపై పునరావృతంగా అధికా రులు దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రైతుల వేదనపై స్పందించిన వ్యవసాయశాఖ అధికారులు త్వరలోనే యూరియా అదనపు సరఫరాపంపిణీ జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వం విఫలం

**చింతపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



ఉపాధ్యాయుఉద్యోగులు పెద్ద సంఖ్యలో చింతపల్లి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు కాకరి చంద్రావు విమర్శించారు. సోమవారం ఆయన నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రావు మాట్లాడుతూ ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం విస్మరిస్తోందని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఏలు వెంటనే విడుదల చేయాలని, జీవో 57ను అమలు చేసి పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి, ఉద్యోగుల భవిష్యత్ భద్రతను కాపాడాలని, 12వ పిఆర్సి కమిషన్ నియమించి వేతన సవరణలను తక్షణమే చేపట్టాలని, అలాగే ఐఆర్ ప్రకటించి ఆర్థిక భారాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా అన్ని బకాయిలు త్వరగా విడుదల చేయడంతో పాటు, ఈ హెచ్ ఎస్ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, గంగరాజు, శశికుమార్, చిట్టినాయుడు తదితరులు పాల్గొని ఉద్యోగుల హక్కుల కోసం బలమైన ఉద్యమానికి సంకేతాలు ఇచ్చారు.

## వాతంగిలో ప్రభుత్వ వైద్యశిబిరం: 70 మందికి వైద్య సేవలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



వాతంగి గ్రామంలో సోమవారం సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ అధ్యక్షతన ప్రభుత్వ వైద్యశిభిరాన్ని నిర్వహించారు. జడ్డంగి పి.హెచ్.సి డా. నాగార్జున 70 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. వారిలో 11 మంది జ్వరం, రొంపతో బాధపడుతున్న రీత్యా మలేరియా నిర్ధారణ పరీక్షలను చేయగా, వైరల్ ఫివర్ గా తేలిందని డా. నాగార్జున అన్నారు. పంచాయతీ వారు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను చేసి బ్లీచింగ్ జల్లించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ, వైస్ ఎంపిపి జర్రా రాజేశ్వరి, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, యం.ఎల్.హెచ్.పి. భవాని, ఎ. ఎన్. యం.లు కుమారి,కొండమ్మ, ఆశ వర్కర్స్ మల్లేశ్వరి, ఏసమ్మ,అక్కయ్యమ్మ,చంద్రకళ,కోన్ల మల్లేశ్వరి పాల్గొన్నారు.

## తక్షణమే పిఆర్సి ప్రకటించాలి ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ఏపీ టీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని,మండలంలో గల వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసన వారంలో భాగంగా నేడు సోమవారం పాఠశాలలను సందర్శించి ఉపా ధ్యాయులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధర్మారావు పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, 12 పి.ఆర్.సి కమిషన్ నియామకం చేయాలని, పిహెచ్ఎస్ పరిమితి 25 లక్షల పెంచాలని యాప్లను అసెస్మెంట్ బుక్ లాంటి విధానాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ అథ్లెట్స్‌కు చైర్మన్ దొన్ను దొర అభినందనలు

**అరకు రూరల్, సెప్టెంబర్ 15; ప్రభాతవార్త**



స్పోర్ట్స్ మీట్ లో వివిధ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగుల పై ఆ సంస్థ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ప్రశంసలు కురిపిస్తూ అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజిత, కాంస్య పథకాలు సాధించిన ఆర్టీసీ ఉద్యోగులు సోమవారం అరకులోయ లోయ కు చేరుకుని చైర్మన్ దొన్ను దొర ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ మీట్ లో ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులు బి గోవింద, కే రాంబాబు, ఎస్ వేణి, చిట్టిబాబు, సరోజిలను ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా నేషనల్ ఏబి టిఆర్ఎస్ మీట్‌లో ప్రతిభ కనబరిచి సంస్థ పేరు ప్రతిష్టలు పెంచేందుకు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ సాధిస్తున్న తమకు ప్రోత్సాహం కావాలని ఆ దిశగా సంస్థకు ఆదేశాలు జారీ చేయాలని ఉద్యోగులు చైర్మన్ ను కోరారు. దీనికి చైర్మన్ దొన్నుదొర సానుకూలంగా స్పందించి ప్రతిభావంతులకు ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు బాబురావు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలి

**- కోరుకొండ పి హెచ్ సి వైద్యాధికారి జగదీష్**

**చింతపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



ప్రతి ఏటా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల గిరిజన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్ ఎన్ వి జగదీష్ అన్నారు . సోమవారం ఒడిస్సా సరిహద్దుల్లోనున్న శివారు దిగజనభ గ్రామంలో ఆదివాసీలు వ్యాధులతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో వైద్యాధికారులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాలలో ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలను చేశారు . పి. హెచ్. సి . నుండి పది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి ఆయా గ్రామాలకు చేరుకున్నారు. గ్రామంలో 96 మంది ఆదివాసీలకు సాధారణ ఆరోగ్య తనిఖీ నిర్వహించారు. 15 మంది జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జగదీష్ మాట్లాడుతూ కలిగిన మార్పుల వలన గ్రామంలో అతిసారా జ్వరాలు ప్రబలుతున్నాయి అన్నారు ఆదివాసీలు వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు జ్వరాలను నిర్లక్ష్యం చేస్తే ఎక్కువ పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఏదైనా జ్వర సంబంధిత సమస్యలు ఎదురైన వెంటనే ఆసుపత్రికి వచ్చి తగు పరీక్షలు చేసుకుని వ్యాధిని నిర్ధారించుకోవాలన్నారు. మలేరియా ,టైఫాయి వంటి వ్యాధుల బారిన పడితే రోగులు క్రమంగా మందులు వాడవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్క రోగులు రక్త పరీక్షలు చేయించుకుంటేనే తప్ప వ్యాధి నిర్ధారణ కాదని, వ్యాధి నిర్ధారణ అయినప్పుడే చికిత్సను అందించడానికి వైద్యులకు సులభతరం అవుతుందన్నారు. నాటు వైద్యం పసర మందులకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యం . సాయిష, హెచ్ వి అమ్మాజీ, సర్పంచ్ రమేష్ నాయుడు ఏఎన్ఎం పారామెడికల్ ఉద్యోగులు సోములమ్మ రమణ పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ ఆధ్వర్యంలో నీటిగుంటలో గంబూషియ చేపల విడుదల

**చింతూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



చింతూరు ఐ టీ డి ఏ పరిధిలోని చెరువులు, నీటి గుంటల్లో గుంభూ షియా చేప పిల్లను చింతూరు ఐ టీ డి ఏ పి ఓ శుభం నొక్వాల్ చేతులమీదుగా సోమవారం సాయంత్రం చేప పిల్లలను నీటి గుంటల్లో వదిలారు. మొత్తం 33 ప్రాంతాల్లో 33000 చేప పిల్లలను వదలనున్నారు. కార్యక్రమంలో పి ఓతో పాటు డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త**



జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక మాసోత్సవ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమైనదని రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా.తరుణ్ కుమార్ తెలిపారు. బడద నాంపల్లి పంచాయితీ 210 తెల్ల, నల్ల జాతి పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. మండలంలో వచ్చే నెల 15 తేదీ నాటికి 12 వేల పశువులకు టీకాలను వేయడం పూర్తి అవుతుందని డా. తరుణ్ కుమార్ వెల్లడించారు. ఈ వ్యాధి బారినపడిన పశువులు కాళ్ళు, నోరు పుండ్లు ఏర్పడి జ్వరంసోకి మేత మేయవని అన్నారు ఈకార్యక్రమంలో తరుణ్ కుమార్, సచివాలయ పశు వైద్య సహాయకులు పండు, రైతులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ కింద మంజూరైన పథకాలను గడువులోగా పూర్తిచేయాలి

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ**

**పాడేరు,సెప్టెంబర్15, ప్రభాతవార్త**



పీఎం జన్మన్ కింద మంజూరైన పథకాలను గడువు లోగా పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సోమవారం ఉదయం హౌసింగ్, డుమా, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఈపి డీసీఎల్ శాఖ వారిగా సంబంధిత అధికారులతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో వారాంతపు సమీక్ష నిర్వహించారు. నేటికీ జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి మాట్మాట్లాడుతూఎం జన్మన్ కింద మంజూరైన పథకాలను గడువు తేదీలో టార్గెట్లను పూర్తి చెయ్యాలని, ఫీల్డ్ విజిట్ కి వెళ్లి సమస్యలను పరిష్కరించి ప్రోగ్రస్ చూపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, హౌసింగ్, డుమా, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఈపి డీసీఎల్ శాఖల సంబంధిత అధికారులు ఉన్నారు.

## రంగురాళ్ల క్వారీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- సబ్ ఇన్స్పెక్టర్ కె సురేష్**

**చింతపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**




రంగురాళ్ల క్వారీలు తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గూడెం కొత్త వీధి సబ్ ఇన్స్పెక్టర్ కె సురేష్ హెచ్చరించారు. సోమవారం పెదవలస అటవీ రేంజ్ పరిధిలో సిగినాపల్లి రంగురాళ్ల వారిని అటవీ రెవెన్యూ శాఖ ఉద్యోగులతో కలిసి సబ్ ఇన్స్పెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్వారీలు మూడు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలో ఈ క్వారీలో తవ్వకాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన పై ఆయన గుర్తు చేశారు. అప్పటినుండి ఈ క్వారీని పూర్తిగా నిషేధించడం జరిగింది అన్నారు. రంగురాళ్ల తవ్వకాలు నిర్వహించి వ్యక్తులు ప్రోత్సహించే వ్యాపారులపై గతంలో కేసులు పెట్టామన్నారు ప్రస్తుతం రంగురాళ్ల వ్యాపారులు కూలీల కదలికలపై నిఘా పెట్టమన్నాడు. రంగురాళ్ల క్వారీ వద్ద తవ్వకాలు ఎవరు ప్రోత్సహించిన లేదా ప్రయత్నించిన కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. రంగురాళ్ల తవ్వకాల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. రంగురాళ్ల తవ్వకాల వల్ల నష్టమే తప్ప ఉపయోగం ఏమీ లేదని ఆయన హెచ్చరించారు. రంగురాళ్ల వ్యాపారం చేసే వాళ్ళపై అనునిత్యం దాడులు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. క్వారీ పరుశురాలు అనుమానితంగా తిరిగే వారిపై కేసులను నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌పి నూకరాజు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆందోళనకారులపై కేసులు నమోదు ..

**- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు: సీఐ "కుమార్ స్వామి"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పోలీసులు అధికారులు చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా సమావేశాలు సభలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐకే. కుమారస్వామి తెలిపారు. సోమవారం మండలంలోని రాజయ్యపేట వద్ద బల్క్ పార్క్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ భూముల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా అక్రమంగా సమావేశాలు పెట్టి నిర్వహించిన 21 మందిపై కేసులు నమోదు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని ఉద్దేశంతో ముందస్తు చర్యలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కేసులు నమోదు చేశామని సోమవారం రాత్రి స్థానిక విలేకరులకు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## అన్నిరంగాల్లో పద్మశాలీ సామాజిక వర్గీయులు రాణించాలి : మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవులు



గరివిడి సెప్టెంబర్,15 ప్రభాత వార్త

పద్మశాలి సామాజిక వర్గీయులు అన్నిరంగాల్లో రాణించాలని మాజీ రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవులు అన్నారు. సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాల్లో వెనుకబడిన పద్మశాలీ లు ఐక్యత తో పురోగమించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ సంఘం, గరివిడి పద్మశాలీ సంఘం,పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఒక ఫంక్షన్ హాలులో పద్మశాలీలు ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న చిరంజీవులు మాట్లాడుతూ పద్మశాలీలు విద్యలో పురోగమించాలని కోరారు. సమాజ సేవలో తరించాలని ఆయన సూచించారు. ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని సూచించారు. కాగా కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గరివిడి కి చెందిన దొడ్డి వెంకట రమణ కు పద్మ శాలి యువజన సంఘం తరపున 66 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఈ సందర్భంగా అందించి చేయూత నిచ్చారు. కార్యక్రమంలో మాజీ సింహాచలం బోర్డ్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు వంక ఉదయ్ కుమార్, పద్మశాలీ సంఘ ప్రతినిధులు బడిగంటి సీతారాం, బడిగంటి బంగార్రాజు, కల్లూరి సీతా శ్రీరాములు,బట్టా జగదీష్,సీరపు శ్రీను, కాదూరి రామారావు,తీడ రమణ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్ అండ్ కంపెనీ

### చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు



చీపురుపల్లి సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

దేశ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ జగన్ అండ్ పార్టీ ప్రజల విశ్వాసాలను దెబ్బతీస్తున్నారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 151 స్థానాలు గెలుచుకున్న జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ప్రజా వ్యతిరేక పాలన, రాక్షస పరిపాలన కొనసాగించడం వల్లనే ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేశారని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు వ్యతిరేకించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని 11 స్థానాలకే పరిమితం చేసినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కనీస పరిపక్వత కలగలేదని ఆయన అన్నారు. ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి హాజరు కావడానికి కూడా వైసిపి నాయకులు ఎందుకు భయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతరిస్తున్నప్పటికీ చూసి ఓర్వలేక పెట్టుబడులు పెట్టే కంపెనీలు సైతం జగన్మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి అండ్ కంపెనీ బొత్స సత్యనారాయణ తదితరులు జగన్కు వత్తాసు పలుకుతూ పెట్టుబడిదారులను భయపెడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నారని ఆయన అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మాజీ ఎంపీపీ పైల బలరాం, పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..



చీపురుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలని ప్రతి ఒక్క పాడి రైతు సద్వినోగం చేసుకోవాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల రోజులు పాటు నిర్వహించనున్న పశువైద్య శిబిరాల గోడ పత్రికను కళా వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి వచ్చే నెల 15 వరకు గ్రామాల వారీగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను ప్రతి ఒక్క పాడే రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పశువైద్యాధికారి సిహెచ్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పక్షాన వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ..



చీపురుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తుందని ఆ పార్టీ నాయకులు జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు అన్నారు. సోమవారం చీపురుపల్లి పంచాయితీ జి అగ్రహారం సమీపంలో ముత్యాలమ్మ తల్లి కోవెల పక్కన నిర్మాణంలో నిలిచిపోయినఅయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణ పనులను స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని నాయకుల ద్వారా రైతులు కోరారు. స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, వైస్సార్ పార్టీ నాయకులు కర్రోతు రమణ, ఎంపీటీసీ కోసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్ వార్డ్ మెంబర్స్ రౌతు పైడిరాజు, బురాడ మహేష్, తలచుట్ల రాము, మజ్జి శంకర్, కంచుపల్లి అశోక్, పతివాడ అఖిల్, డబ్బాడ ఆనంద్, రెడ్డి సురేష్, ప్రభాత్, పిల్ల అప్పలరాజు, చిరంజీవి, రాంప్రసాద్, చిన్నబాల గ్రామ పెద్దలు, యువకులు, రైతులు, పాల్గొన్నారు.

## మెట్టపల్లిలో ఘనంగా హిందీ దివస్



చీపురుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలోని పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల ఉప విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, పాఠశాల హిందీఉపాధ్యాయులు ఎస్ భవాని, జి జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా : ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, సెప్టెంబర్15, ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు, తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించదానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 15వ ఫైనాన్స్ నిధులతో పలు అభివృద్ధి పనులు



బొబ్బిలి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలో 15 ఫైనాన్స్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 12వ వార్డు పది లక్షల 50వేలతో సిసి రోడ్ నిర్మాణం 9వ వార్డు దేవాంగుల వీధి యందు సిసి రోడ్ నిర్మాణం అంచనా వ్యయం 4.17 లక్షలు 11వ వార్డు గొల్లపల్లి సిసి రోడ్డుకు మూడు లక్షలతో శంకుస్థాపన చేశారు పనులన్నీ చరవేగంగా నిర్మాణాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు వీరితో పాటు డి ఈ కిరణ్ కుమార్ గుప్తా వార్డు కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు


## వరిలో నూతన విధానంలో అంతర పంటల ప్రయోగాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు



పాచిపెంట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అంతర పంటలను ఎక్కువగా ఆరుతడి లేదా మెట్టు వ్యవసాయంలో ఎక్కువగా వేస్తారు కానీ ప్రకృతి సేద్య సిఆర్పి కొండేటి సురేష్ అమ్మ వలసలో తన రెండు ఎకరాల వరి పొలంలో సరికొత్తగా అంతర్ పంటల ప్రయోగాన్ని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు పరిశీలించారు. మండలంలో సోమవారం అమ్మ వలస గ్రామంలో అంతర్ పంటలు ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సాధారణంగా అంతర పంటలు అదనపు ఆదాయాన్ని పొందడం కోసం రైతులు వేస్తున్నారని కానీ వరి పంటలో ఎలాంటి రసాయన ఎరువులు వేయకుండా మినుము పెసర ఉలవ గోంగూర తోటకూర విత్తనాలను చల్లి నెల రోజుల తర్వాత కొనోవేడర్ సహాయంతో మట్టిలోనికి కలిపి వేసినట్లయితే పంటకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని తెలిపారు. క్లస్టర్ ఇన్చార్జ్ విజయ్ పాల్గొన్నారు.

## ఎం.వి.జి.ఆర్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



విజయనగరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా "ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ అండ్ ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ" అనే థీమ్తో ఇంటరాక్టివ్ స్పెషల్ గెస్ట్ లెక్చర్ను నిర్వహించారు. మైక్రోసాఫ్ట్ ప్రొడక్ట్ మేనేజర్ మనూ కపూర్ ముఖ్యఅతిథిగా హాజరై "ఫ్యూచర్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్కు ఉత్ప్రేరకంగా ఏఐ "అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు.ఈ సందర్భంగా ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్ ఇంజనీర్లను రేపటి సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో, ఉత్తేజపరిచే సెషన్కు దోహదపడినందుకు స్పీకర్ మనూ కపూర్ కి,పాల్గొన్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్య అతిథిగా హాజరైన మనూ కపూర్ ప్రసంగిస్తూ నేటి వృత్తిపరమైన ప్రకృతి దృశ్యం ఇంజనీర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండటమే కాకుండా మార్పును స్వీకరించాలని, సానుభూతి మేధో నిజాయితీతో కూడిన సమస్య పరిష్కారకులుగా మారాలని కోరుతుందని నొక్కి చెప్పారు. ఏఐ యుగంలో, కెరీర్ వృద్ధికి, ఆవిష్కరణలకు నైపుణ్యాలు అత్యంత ముఖ్యమైనవని ఆయన చెప్పారు. విద్యార్థులు సమస్య పరిష్కారం చూపేవారుగా ఉండాలని, నేర్చుకోవాలనే ఆసక్తితో ఉండాలని ఇంజనీర్లకు ప్రధాన సూత్రాలుగా ఆయన పేర్కొన్న ఏ ఐ ని ఒక సాధనంగా స్వీకరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.క్లీన్ రూట్ (ఓపెన్ స్ట్రీట్) ఫ్రీడమ్ బాక్స్, ఇండోర్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్, గెస్టర్ వోకలైజర్, రియల్ టైమ్ పోత్హోల్ డిటెక్షన్ మొదలైన కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్టులను ప్రశంసించారు. భవిష్యత్తు చెప్పు రా బాబు ప్రాజెక్టులపై పని చేయడానికి వారికి విలువైన సూచన, సలహాలను అందించారు. శిక్షణ, ప్లేస్మెంట్స్ డీన్ డా. ఎం. సునీల్ ప్రకాష్, శిక్షణ %ఛ% ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. ఎం.వి.వి భాను, స్వేచ్ఛ-ఎపి-ఎం.వి.జి.ఆర్ కోఆర్డినేటర్ ఎం. వంశీ కృష్ణ, వివిధ విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన హిందీ దివస్



రామభద్రపురం, సెప్టెంబర్,15 ప్రభాత వార్త

స్థానిక రామభద్రపురం మండలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "హిందీ దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు వి గోపాల్ నాయుడు మాట్లాడుతూ "భారతదేశం పర్యటించడానికి జాతీయ భాష హిందీని నేర్చుకోవాల్సిందేనని"తెలిపారు. జ్యోతి ప్రకాశనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో హిందీ టీచర్స్ వి.విజయలక్ష్మి, బి.నళిని కుమారీలు కార్యక్రమాన్ని చక్కగా రూపొందించారు. వివిధ రాష్ట్రాల ప్రజల వేషధారణను సమైక్య భారతి గీతంగా రూపొందించి ప్రదర్శించారు. ఇది అందరి ఆదరణ పొంగింది. దేశభక్తి గీతాలు, కృష్ణదేవరాయ నాటిక, శ్రీహరికోట స్కిట్, విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. హిందీలో ఎక్కువ బోధనోపకరణల ప్రదర్శనలు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని దమయంతి, స్టాఫ్ సెక్రటరీ, ఆర్ ప్రభాకర్ రావు, శర్మ, సీనియర్ టీచర్ కె దాలి నాయుడు, చలపతి నాయుడు, పిడి డి శ్రీదేవి, పి.ఈ.టి. రామారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో హిందీ కార్యక్రమాలకు సహకరించిన కళ్యాణి టీచర్ ను అభినందించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ దీర్ఘకాలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



కురుపాం, సెప్టెంబర్15 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపిటీఫ్ జిల్లా అధ్యక్షులు మర్రపు మహేష్ డిమాండ్ చేసారు. ఎపిటీఫ్ నిరసన వారంలో భాగంగా సోమవారం కురుపాం మండలంలో ఎపిటీఫ్ బృందం వివిధ పాఠశాలలో పర్యటించింది. ఈ సందర్భంగా మర్రాపు మహేష్ మాట్లాడుతూ నిరసన వారంలో భాగంగా రేపు జిల్లా కేంద్రాలలో ధర్నా నిర్వహించనున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆకుల జగదేశ్వరరావు, శంకరరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కురుపాం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ భూదేవికి పలు డిమాండ్లుతోకూడిన మిమరాండం అందజేశారు.

## ఎరువులు సరఫరాలో ప్రభుత్వం విఫలం:ఎమ్మెల్సీ సురేష్ బాబు

### అభ్యంతరం తెలిపిన ఏఎంసీ చైర్మన్ గోపాల రాజు



గజపతినగరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

రైతులకు ఎరువులు సకాలంలో సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల సర్వసభ్య సమావేశం వేదికగా వైకాపా ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. సోమవారం ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉదాసీన వైఖరి కారణంగానే రైతులు ఎరువులు కోసం పాట్లుపడాల్సి వస్తుందని అన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా రైతులకు ఎటువంటి కొరత లేకుండా ఎరువుల సకాలంలో సరఫరా చేసిందన్నారు. ఈ సమయంలో ఇదే వేదికపై ఉన్న ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు అడ్డు తగిలి అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కారణంగా యూరియా సరఫరా లో కొంత కొరత ఏర్పడిన మాట వాస్తవమేనని, ఇప్పటికే మండలంలో చాలా వరకు యూరియా అందజేయడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో మిగిలిన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపినట్లు చెప్పుకొచ్చారు.

## సుస్థిర అభివృద్ధి ఉన్నది ప్రజా ప్రతినిధుల లక్ష్యం



బొబ్బిలి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రజా ప్రతినిధి లు గ్రామాలను సుస్థిర అభివృద్ధి దిశలో నడిపినందుకు అవగాహన తరగతులు డివిజనల్ స్థాయిలో బొబ్బిలి ఎంపీడీవో ఆఫీస్ లో నిర్వహించారు. అల్లు భాస్కర్ రావు మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేయాలంటే సర్పంచి ఎంపీటీసీ కీలక పాత్ర వహించాలని అన్నారు. మంచినీటి సౌకర్యం కాలువలు రోడ్లు. చెత్త సేకరణ సచివాలయం పనికి మెరుగుపరచడం తదితర కార్యక్రమాలు సర్పంచులు విధిగా నిర్వహించాలని అన్నారు గ్రామాల్లో అయ్యే పనులు పూర్తి చేసి ఇంకా పైనుంచి చేయవలసిన పనులపై అధికారులు దృష్టిలో ప్రజాప్రతిని దృష్టిలో పెట్టి ఆ పనులు చేయించాలని అన్నారు ఎంపీడీవోలు యుఆర్డిలు పాల్గొన్నారు.

## ఆధునిక భారత రూప శిల్పి మోక్షగుండం



గరివిడి సెప్టెంబర్,15 ప్రభాతవార్త

ఆధునిక భారత రూప శిల్పి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాల భాస్కరరావు అన్నారు. విశ్వ విఖ్యాత విజ్ఞాన ఖని,భారత మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ప్రతీ ఇంజనీర్ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత ఇంజనీరింగ్ పితామహుడు విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ విద్యార్థుల కు స్ఫూర్తి దాత అని అన్నారు. భారత దేశ నీటి ప్రోజెక్టులనిర్మాత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫేకర్ ఏజిఎం ఆర్వి కె.దుర్గా ప్రసాద్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ,పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ వివిధ విభాగాధిపతులు పాల్గొని మోక్షగుండం దేశ ప్రగతికి చేసిన సేవలను కీర్తించారు. విద్యార్థులు పెక్కు సంఖ్యలో పాల్గొన్నారు. అతిధులకు కళాశాల యాజమాన్యం దుశ్శాలువ సత్కరించింది.

## డోనేషన్ బాక్సులు ఏర్పాటు



కురుపాం, సెప్టెంబర్15 ప్రభాతవార్త

కురుపాం మండల కేంద్రంలో రావాడ రహదారి కూడలి వద్ద వాయుపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం వ్యాపార స్తులకు డొనేషన్ బాక్సులు పంపిణీ చేశారు.వాయుపుత్ర సేవా సంఘం నిర్వాహకులు బోటు అనిల్ కుమార్ మాట్లాడుతూ డొనేషన్ బాక్స్ ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని కురుపాంతో పాటు పరిసర గ్రామాలకి, ప్రజలకు సేవ చేసినందుకు ఉపయోగిస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు సహకారంతో గత 11 నెలలలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు రెండుసార్లు,వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఒక నెల అంతా చల్లని మజ్జిగ పంపిణీ జరిగిందనిన్నారు.మానవసేవే మాధవసేవ లక్ష్యంగా వాయుపుత్ర సేవా సంఘం పనిచేస్తుందనిన్నారు. వాయుపుత్ర సేవా సంఘం సభ్యులు గుడ్ల సాగర్, ఎన్. లక్ష్మణ్, మణికంఠ, చంద్రమౌళి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక



దత్తి రాజేరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని రామచంద్రపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదివిన బోనెల అఖిల్ కుమార్ 9వ తరగతి విద్యార్థి కొండేటి జోష్న రాష్ట్రస్థాయి జూడో పోటీలుకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు చుక్క మూర్తి నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు మామిడి చంద్రావు తెలిపారు ఆరికతోట జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్థాయి పోటీల్లో యు 14 విభాగంలో అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబరిచి తెంపకయ్యారని అన్నారు పాఠశాల ఉపాధ్యాయులు వీరికి అభినందనలు తెలిపారు.

## యూరియా కొరతపై సభ్యుల ధ్వజం..

### వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం..తప్పాప్పుకున్న ఏవో....



గజపతినగరం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. సర్పంచులు, ఎంపీటీసీలు యూరియా కొరతపై ధ్వజమెత్తారు. అలాగే రెవెన్యూ సమస్యలపై ఎకరువు పెట్టారు. వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, తాసిల్దార్ బి.రత్నకుమార్ లు తొలిత సమావేశం సమయానికి హాజరు కాకపోవడంతో సభ్యులు మండిపడ్డారు. ఆ తర్వాత ఎంపీడీవో పుష్పలత సమావేశం నుంచే ఫోన్ చేసి వారి ఇద్దరిని రప్పించారు. తర్వాత జరిగిన సమీక్ష లో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్పై సభ్యులు కే.పైడుపు నాయుడు, ఇజ్జురోతు పైడిపినాయుడు, గిడిజాల కాము నాయుడు, బెల్లాన త్రినాధ రావులతోపాటు జడ్పిటిసి గార తౌడు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో యూరియా ఆర్ఎస్కె పంచాయతీ భవనాలలో కాకుండా ఓ అనాథరైజ్డ్ రైస్ మిల్లులో నిలువ చేసి నిబంధ నలకు విరుద్ధంగా మీకు నచ్చిన వాళ్ళకి ఎలా సరఫరా చేస్తారని సర్పంచ్ పైడిపినాయుడు వ్యవసాయ అధి కారి కిరణ్ కుమార్ ను ప్రశ్నించారు.ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, ఎంపీడీవో పుష్పలత, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## నవజీవన్ హస్టల్ మేనేజర్ చిన్నమ్మలకు అరుదైన గౌరవం



సాలూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సాలూరు పట్టణ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న నవజీవన్ నిరాశ్రిత విద్యార్థుల వసతిగృహం నిర్వహిస్తున్న మేనేజర్ చిక్కాల. చిన్నమ్మలకు అరుదైన గౌరవం లభించింది .శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ (రి) 37వ వార్షికోత్సవంలో భాగంగా విశాఖరత్నా కళాపర్షిత్ 27వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఎంతో వేడుకగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ యాక్టివిటీస్ చేస్తున్న పలువురు ప్రముఖులను అకాడమి వారు ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా నవజీవన్ హాస్టల్లో ఎన్నో సేవలు అందిస్తున్న మేనేజర్ చిన్నమ్మల కు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అలాగే ఎన్నో ఏళ్లనుండి నవజీవన్ హాస్టల్ లోఉంటున్న పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎంతో సేవ చేస్తున్న మేనేజర్ చిన్నమ్మలు సేవలు అకాడమీ వారు కొనియాడారు. ఐఆర్డీఎస్ ఎన్జీవో ప్రెసిడెంట్ సిహెచ్ స్వాతి శ్రీ ,డాక్టర్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క రైతుకు సరిపడ ఎరువులు అందిస్తాం: ఏవో

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు -రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో యూరియా



మక్కువ సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:

మండల కేంద్రంలో కోరమడల్ గ్రోమోర్ కేంద్రంలో సోమవారం యూరియా పంపిణీ చేపట్టారు. ముందుగా రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది నిల్వ ఉన్నంతవరకు ఆర్డర్ వైజ్ రసీదులు పంపిణీ చేసి రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ భారతి దుకాణం వద్ద పంపిణీ అయ్యేంతవరకు ఆమె పర్యవేక్షించారు. రైతులకు ఆమె యూరియా గురించి ఎటువంటి ఆందోళన అవసరం లేదని మండలంలో గల కొన్ని రైతు సేవా కేంద్రాలకు యూరియా అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రైతులకు నానో యూరియా స్ప్రేయింగ్ ద్వారా యూరియా బస్తా ఇచ్చే బలమే ఇస్తుందని నానో యూరియా వాడకాలను పెంచుకోవాలని ఆమె సూచించారు.

## ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లు వితరణ



నెల్లిమర్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వికె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్, కెనరా బ్యాంకు సంయుక్త సౌజన్యంతో మండలంలోని పారసాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆర్ఫాన్ విద్యార్థినులు బి.దివ్య, పి.మాధవి, ఎస్.రీష్మ లకు సైకిళ్ళు వితరణగా అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధ రావు తెలిపారు. ఈ సందర్భంగా వికె యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్, కెనరా బ్యాంకు ప్రతినిధులకు ప్రధానోపాధ్యాయులు త్రినాధరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు.

## యూరియా కొరతపై సభ్యులు ఆందోళన



రామభద్రపురం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. మండల సర్వసభ్య సమావేశం సోమవారం మండల అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 4 ఎకరాలు విస్తీర్ణం ఉన్న రైతులకు కూడా ఒక్క బస్తా దొరకకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. వ్యవసాయాధికారులు ముందస్తు ప్రణాళికలు చేయ కపోవడంతో యూరియా కొరత రైతులను వేధిస్తోందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరతపై నివారణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై వ్యవసాయాధికారి అమరా శివ మాట్లాడుతూ రైతులు ముందస్తుగా యూరియా నిల్వలు చేయడంతో ఈ సమస్య ఏర్పడిందని, నానో యూరియాపై రైతులు దృష్టిసారించడం వలన ఈ ఇబ్బందులు ఉండవని తెలి పారు. నానో యూరియాపై ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు రొంపల్లి, వంగపండువలస గ్రామాల్లో కూడా విద్యుత్ స్తంభాలు మార్చాలని రొంపల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకరరావు కోరారు.

## విశ్వకర్మ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి



నెల్లిమర్ల, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 17న జరగబోవు శ్రీ విశ్వకర్మ జయంతి, యజ్ఞ మహోత్సవం ను రాష్ట్ర ప్రభుత్వము నేరుగా నిర్వహించాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా ఇన్చార్జి జెసి శ్రీనివాస్ మూర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. యేటా సెప్టెంబర్ 17 నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ పండుగ గా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని,ఈ వేడుకలను అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆ సంఘం నాయకులు కోరారు. రాష్ట్ర పండుగ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని అధికారులకు సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జానా ప్రసాద్ , జిల్లా అధ్యక్షులు మగడ వెంకట రమణ , ప్రధాన కార్యదర్శి ముక్కామల శ్రీనివాసరావు, కార్పొరేటర్ మారోజు శ్రీనివాస రావు, మసినాన సాంబమూర్తి, వీరోజు సుందరరావు, ములగపాటి బంగార్రాజు , గరుగు నాగరాజు,పాల్గొన్నారు

## బాలికల రక్షణకు మ్యారేజ్, వెల్ఫేర్ ప్రొడక్షన్ కమిటీ ఏర్పాటు



గుర్ల సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

బాలికల రక్షణ కోసం మ్యారేజ్, వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆరుద్ర తెలిపారు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గరివిడి,గుర్ల మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ, చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేయడం వలన గ్రామాల్లో బాలికలకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. కమిటీలు ముఖ్య ఉద్దేశం, వాటి పనితీరు, ఇందులో ఉండే సభ్యులు, తద్వారా గ్రామస్థాయిలో కౌన్సిలింగ్ ఇవ్వడం సమస్యను బట్టి బాలికలకు రక్షణ కల్పించడం, వంటి అంశాలపై వివరించారు, .ప్రస్తుతం సమాజంలో బాలికలకు రక్షణ అవసరమని వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వారికి ప్రొటెక్షన్ కమిటీ రక్షణ కవచం లా పనిచేస్తుంది అన్నారు.ఇందుకోసం మీరంతా శ్రమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.సూపర్వైజర్స్ బి.శకుంతల,కె .పద్మావతి,ఎస్ భారతి,ఎం.సుభాలక్ష్మి, ఏం.జ్యోతి, బి. ఉమామహేశ్వరి,గుర్ల, గరివిడి మండలాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**

మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2, అపురూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020, ఫోన్: 0891-2706218

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 (లేదా రూల్ 3) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వైష్ణవి ఎంటర్ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు శ్రీ జనకుల సతీష్**, తండ్రి: లేటు లక్ష్మణరావు, డి.నెం.3-283/1, గాయత్రి నిలయం, 8వ లేన్, పాత డెయిరీ ఫారం, ఆదర్శ్ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530040 మరియు **హామీదారులు: 1. శ్రీమతి కొప్పుల శ్రీలక్ష్మి**, భర్త: సూర్య నారాయణ మూర్తి, నెం.4-56, ఈదరపల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201 మరియు **2. కుమారి కొప్పుల సత్య శ్రీ లక్ష్మి సంతోషి**, తండ్రి : సూర్య నారాయణ మూర్తి, నెం.4-56, ఈదరపల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201 మరియు **3. శ్రీమతి దూడల వెంకట విరీత దేవి**, భర్త: దూడల మనీంద్ర, నెం.9-2-26/1, వెంకటేశ్వర గుడి దగ్గర, విఎమ్ నగర్, అమలాపురం మండలం, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533201 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.24.05.2025 నాటికి రూ.1,01,77,491.82 పై + తేది.25.05.2025** నుండి లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు ఏవైనా ఉంటే వాటితో సహా, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.27-05-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 (లేదా రూల్ 8) ప్రకారము **తేది.15-09-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.24.05.2025 నాటికి రూ.1,01,77,491.82 పై** మరియు **తేది.25.05.2025** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జ్కి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఆస్తి వివరములు

**ఆస్తి-1:** విజయనగరం జిల్లా & భోగాపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, భోగాపురం మండలం, రామచంద్రపేట గ్రామ పంచాయితీ, కొంగవానిపాలెం రెవెన్యూ గ్రామం, సర్వే నెం.89/1 లోని ఎల్.పి.నెం.27/2015 ప్రకారం వుడా ఆమోదం పొందిన "నీలాద్రి టౌన్షిప్ ఫేజ్-1" లోని 200 చ॥గ॥లు లేదా 167.25 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.86 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** 40 అ॥ల లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.81, **దక్షిణం :** ప్లాట్ నెం.85, **ఉత్తరం :** ప్లాట్ నెం.87. **ప్లాట్ కొలతలు : తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపు):** 60 అ॥లు లేదా 18.288 మీ॥లు, **తూర్పు నుండి పడమర (దక్షిణం వైపు):** 60 అ॥లు లేదా 18.288 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణ (తూర్పు వైపు):** 30 అ॥లు లేదా 9.144 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం (పడమర వైపు):** 30 అ॥లు లేదా 9.144 మీ॥లు., సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4938/2015, తేది.26.06.2015 ప్రకారం ఈ ఆస్తి శ్రీ జనకుల సతీష్, తండ్రి: లేటు జనకుల లక్ష్మణరావు గారి పేరున కలదు.

**తేది: 15-09-2025**
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2, అపురూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020, ఫోన్: 0891-2706218

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 (లేదా రూల్ 3) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వైష్ణవి ఎంటర్ ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు శ్రీ జనకుల సతీష్,** తండ్రి: లేటు లక్ష్మణరావు, డి.నెం.3-283/1, గాయత్రి నిలయం, 8వ లేన్, పాత డెయిరీ ఫారం, ఆదర్శ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530040 మరియు **హామీదారులు: 1. శ్రీమతి కొప్పుల శ్రీలక్ష్మి,** భర్త: సూర్య నారాయణ మూర్తి, నెం.4-56, ఈదరపల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 533201 మరియు **2. కుమారి కొప్పుల సత్య శ్రీ లక్ష్మి సంతోషి,** తండ్రి : సూర్య నారాయణ మూర్తి, నెం.4-56, ఈదరపల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 533201 మరియు **3. శ్రీమతి దూడల వెంకట విరీత దేవి,** భర్త: దూడల మునీంద్ర, నెం.9-2-26/1, వెంకటేశ్వర గుడి దగ్గర, విఐపి నగర్, అమలాపురం మండలం, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 533201 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.24.05.2025 నాటికి రూ.1,01,77,491.82 పై + తేది.25.05.2025** నుండి లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు ఏవైనా ఉంటే వాటితో సహా, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.27-05-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 (లేదా రూల్ 8) ప్రకారము **తేది.15-09-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.24.05.2025 నాటికి రూ.1,01,77,491.82 పై** మరియు **తేది.25.05.2025** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తి వివరములు**

**ఆస్తి-1:** విజయనగరం జిల్లా & భోగాపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, భోగాపురం మండలం, రామచంద్రపేట గ్రామ పంచాయితీ, కొంగవానిపాలెం రెవెన్యూ గ్రామం, సర్వే నెం.89/1 లోని ఎల్.పి.నెం.27/2015 ప్రకారం వుడా ఆమోదం పొందిన "నీలాద్రి టౌన్‌షిప్ ఫేజ్-1" లోని 200 చ॥గ॥లు లేదా 167.25 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.86 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : 40 అ॥ల లే అవుట్ రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.81, **దక్షిణం** : ప్లాట్ నెం.85, **ఉత్తరం** : ప్లాట్ నెం.87. **ప్లాట్ కొలతలు : తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపు)**: 60 అ॥లు లేదా 18.288 మీ॥లు, **తూర్పు నుండి పడమర (దక్షిణం వైపు)**: 60 అ॥లు లేదా 18.288 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణ (తూర్పు వైపు)**: 30 అ॥లు లేదా 9.144 మీ॥లు, **ఉత్తరం నుండి దక్షిణం (పడమర వైపు)**: 30 అ॥లు లేదా 9.144 మీ॥లు., సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4938/2015, తేది.26.06.2015 ప్రకారం ఈ ఆస్తి శ్రీ జనకుల సతీష్, తండ్రి: లేటు జనకుల లక్ష్మణరావు గారి పేరున కలదు.

**(పైన తెలిపిన రామచంద్రపేట గ్రామ పంచాయితీ వద్ద గల ఆస్తి తేది.15.09.2025న స్వాధీనత తీసుకోబడినది)**

**ఆస్తి-2:** తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రార్, అమలాపురం మండలం, ఈదరపల్లి గ్రామ పంచాయితీ, ఈదరపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.3-1ఎ లోని జిరాయితీ భూమి వద్ద ఎ.1.75 సెంట్లు మొత్తంలో ఎ.1.00 సెంట్లులోని పడమర వైపున ఎ.0-14.28 సెంట్లు లేదా 691.15 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన డోర్ నెం.4-77తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : డి మార్క్ షేర్ హోల్డర్ అనగా కొప్పుల భాస్కరరావు గారి భూమి, **దక్షిణం** : అడపా కృష్ణమూర్తి గారి భూమి, **పడమర** : బి మార్క్ షేర్ హోల్డర్ అనగా కొప్పుల ధన్వంతరి గారి భూమి, **ఉత్తరం** : పుంత.

పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2595/2010, తేది.18.05.2010 ప్రకారం మరియు 'సి' షేర్‌గా పేర్కొనబడిన ఆస్తి, శ్రీమతి కొప్పుల శ్రీలక్ష్మి, శ్రీమతి కొప్పుల వెంకట విరితా దేవి మరియు శ్రీమతి కొప్పుల సంతోషి పేర్ల లోని మొత్తం ఆస్తిలో, ఆ విభజన దస్తావేజులోని పేజీ నెం.5లో పేర్కొనబడినది.

**(పైన తెలిపిన ఈదరపల్లి గ్రామ పంచాయితీ వద్ద గల ఆస్తి తేది.11.09.2025న స్వాధీనత తీసుకోబడినది)**

తేది: 15-09-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2, అపురూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020, ఫోన్: 0891-2706218

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: మెస్సర్స్ సాయి షణ్ముఖ్ గోల్డ్ మరియు సిల్వర్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ అత్యం దుర్గ ప్రసాద్ మరియు వర్కింగ్ పార్ట్‌నర్ : శ్రీ మదరపు సూరిబాబు,** నివాసం : ప్లాట్ నెం.103, డి.నెం.53-17-56, శివాలయం వీధి, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022 (**మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ అత్యం దుర్గ ప్రసాద్,** తండ్రి : నాగేశ్వరరావు ప్రస్తుత నివాసం : డి.నెం.49-24-13, ఫ్లాట్ నెం.102, సత్యమాణిక్యం నిలయం, మధురా నగర్, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం మరియు **వర్కింగ్ పార్ట్‌నర్ : శ్రీ మదరపు సూరిబాబు,** తండ్రి : వెంకటేశ్వరరావు ప్రస్తుత నివాసం : డి.నెం.5-49, శ్రీరామపురం గ్రామం, దివాన్ చెరువు పంచాయితీ, రాజానగరం మండలం, జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, తూర్పుగోదావరి జిల్లా – 533296) వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.31.08.2024 నాటికి రూ.34,47,872.61 పై** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) + **తేది.01.09.2024** నుండి లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు ఏవైనా ఉంటే వాటితో సహా, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-09-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.11-09-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.07.09.2025 నాటికి రూ.22,19,823.99 పై** (అక్షరాల ఇరవై రెండు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు **తేది.08.09.2025** నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తి వివరములు**

**1. షెడ్యూలు ఆస్తి నెం.1:** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, పాలచర్ల రెవెన్యూ గ్రామం తాలూకా, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, జిరాయితీ మెరక, ఆర్.ఎస్.నెం.823, పూరా 4.04 ఎకరాలు, సబ్ – డివిజన్, ఆర్.ఎస్.నెం.823/2 పురా ప్రకారం 1.80 ఎకరాలలోని పడమర వైపు 0.50 సెంట్లు మా భూమి మరియు కొంత ఇతరుల భూమి ఇంటి ప్లాట్లుగా విభజించబడినది, దీనిలో 277.77 చ॥గ॥ల భూమి మొత్తంలో 66.66 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.32 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు**: 30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **దక్షిణం**: ఈ ప్లాట్ లోని పి. సునీత గారి మిగిలిన భూమి, **పడమర**: ఇతరుల తాలూకా భూమి, **ఉత్తరం**: ఈ ప్లాట్ లోని బి. శ్రీరాములు గారి మిగిలిన భూమి.

**2. షెడ్యూలు ఆస్తి నెం.2:** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, పాలచర్ల గ్రామం తాలూకా, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ అధికార పరిధి, సర్వే నెం.822 లోని 3.17 ఎకరాలు విస్తీర్ణం గల భూమి లే అవుట్ ప్లాట్లుగా విభజించబడినది, దీనిలో 310 చ॥గ॥లు లేదా 259.19 చ॥మీ॥లు, ప్లాట్ నెం.2 లోని 160.5 చ॥గ॥లలో 100 చ॥గ॥ల మిగిలిన భూమి మరియు 283 చ॥గ॥లు గల ప్లాట్ నెం.3 లోని 265 చ॥గ॥ల భూమిలో ఉత్తరం వైపున 210 చ॥గ॥లు గల ఆస్తి. **హద్దులు: తూర్పు**: 68.0 అ॥లు – ప్లాన్ ప్రకారం 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం**: 43.8 అ॥లు – ప్లాట్ నెం.3 లోని గోర్తి నాగరామచంద్ర మూర్తి గారి భూమి, **పడమర**: 67.0 అ॥లు – ప్లాట్ నెం.3 లోని మిగిలిన భూమి, **ఉత్తరం**: 39.0 అ॥లు – ప్లాట్ నెం.2 లోని మిగిలిన భూమి.

**3. షెడ్యూలు ఆస్తి నెం.3:** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, పాలచర్ల రెవెన్యూ గ్రామం తాలూకా, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, రాజానగరం మండలం అధికార పరిధిలో, రాజానగరం మండలం 0.78 భూమి, తదుపరి ఆన్‌లైన్ అప్లికేషన్, రిజిష్టర్డు పట్టాదారు పాస్ బుక్ నెం.604/2D1B ప్రకారం 376.35 చ॥గ॥లు లేదా 0.27 సెంట్లు మా భూమిలోని పడమర వైపున 0.78 సెంట్లు భూమి ప్లాన్ ఫిల్లింగ్ ప్లాట్ ప్రకారం ఇంటి ప్లాట్లుగా విభజించబడినది.

**1వ కాపీ** : ప్లాట్ నెం.1 విస్తీర్ణం 136.26 చ॥గ॥లు లేదా 113.92 చ॥మీ॥లు గల ఖాళీ భూమికి **హద్దులు: తూర్పు**: 44.7 అ॥లు – ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2, **దక్షిణం**: 29.0 అ॥లు – కెనాల్ రోడ్డు, **పడమర**: 40.0 అ॥లు – ఉల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి, **ఉత్తరం**: 29.0 అ॥లు – ఉల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 136.26 చ॥గ॥ల ఖాళీ భూమి.**

**2వ కాపీ** : ప్లాట్ నెం.2 విస్తీర్ణం 150.76 చ॥గ॥లు లేదా 126.05 చ॥మీ॥లు గల ఖాళీ భూమికి **హద్దులు: తూర్పు**: 49.0 అ॥లు – ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.3, **దక్షిణం**: 29.0 అ॥లు – కెనాల్ రోడ్డు, **పడమర**: 44.7 అ॥లు – ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.1, **ఉత్తరం**: 29.0 అ॥లు – ఉల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 150.76 చ॥గ॥ల ఖాళీ భూమి.**

**3వ కాపీ** : ప్లాట్ నెం.3 పడమర వైపు విస్తీర్ణం 89.33 చ॥గ॥లు లేదా 74.68 చ॥మీ॥లు గల ఖాళీ భూమికి **హద్దులు: తూర్పు**: 50.0 అ॥లు – ఈ ప్లాట్ లోని కోనాల భాస్కరరెడ్డి గారి భూమి, **దక్షిణం**: 16.0 అ॥లు – కెనాల్ రోడ్డు, **పడమర**: 49.0 అ॥లు – ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2, **ఉత్తరం**: 16.0 అ॥లు – ఉల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి.

**పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 89.33 చ॥గ॥ల ఖాళీ భూమి. పైన తెలిపిన మూడు ప్లాట్లులోని విస్తీర్ణం 376.35 చ॥గ॥లు.,**

**4. షెడ్యూలు ఆస్తి నెం.4:** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్ రిజిస్ట్రార్, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల రెవెన్యూ (శ్రీరామపురం) గ్రామం తాలూకా, ప్లాట్ నెం.8 లోని 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥లలోని దక్షిణం వైపు 113.77 చ॥గ॥లలోని తూర్పువైపున సర్వే నెం.821/2 లోని జిరాయితీ భూమి యొక్క ఇతరుల భూమితో 6.06 సెంట్లు లోని 0.51 సెంట్లు భూమి నివాస లేఅవుట్ గా మార్చబడినది. **హద్దులు: తూర్పు**: 28.0 అ॥ల – ఇతరుల భూమి, **దక్షిణం**: 32.0 అ॥ల – లే అవుట్ ప్లాన్ ప్రకారం గల 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర**: 28.0 అ॥లు – లే అవుట్ లోని ప్లాట్ నెం.7,8 ఖాళీ భూమి, **ఉత్తరం**: 32.0 అ॥ల భూమి, ఈ రోజున మీకు అమ్మిన భూమి.

తేది: 11-09-2025
ప్రదేశం: మహారాణిపేట, విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## గాజువాకలో "శిష్టకరణ కమ్యూనిటీ భవనం "నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో 10వేలకు పై బడి నివసిస్తున్న శిష్టకరణ కులస్తుల ఉపయోగార్థం గాజువాక శిష్టకరణ కమ్యూనిటీ భవనం నిర్మాణం కు అవసరమైన స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మె ల్యే, పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అంద జేశారు. గాజువాక టీడీపీ కార్యాల యంలో సోమవారం రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు అక్కు మహంతి నాగేశ్వ రావు (రాజా) ఆధ్వర్యంలో గాజువాక శిష్టకరణ సంఘ నాయకులు, గాజువాక నియోజకవర్గ తెలుగు దేశం శిష్ట కరణ సాధికార సమితి సభ్యులు కలసి వినతిపత్రాన్ని అందచేసారు. స్పందించిన పల్లా శ్రీనివాస రావు త్వర లోనే కమ్యూనిటీ భవనానికి కావాల్సిన స్థలాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గాజువాక శిష్టకరణ పెద్దలు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతి రావు, ప్రతాపరావు శ్రీనివాస రావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు పట్నాయక్, కరకవలస గౌరీప్రసాదరావు, మణిపాత్రుని సత్యనారాయణ, దది రావు వర ప్రసాద్, ముంగండ సుబ్రమణ్య ప్రసాద్, కరకవలస ప్రసాద్, గర్బాం విజయలక్ష్మి,సి.ఏం. కవిత పాల్గొన్నారు.

## బీచ్‌లో వ్యర్థాలను తొలగించండి..

9వ పేజీ తరువాయి ..

ఉన్నట్లయితే అవసరమగు చోట ర్యాంపులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి,సహాయక వైద్యాధికారులు బి ప్రసాదరావు, కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీరామ్మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రాకి తలమానికంగా ..

9వ పేజీ తరువాయి ..



దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనంతగిరి కొండలలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతంపై సుమారు1050 మీటర్ల ఎత్తులో వెలిసిన వైకుంటగిరి అనంత వెంకటేశ్వర స్వామి వారు మహిమామృత స్వామిగా వేలాది మంది భక్తుల ఆపద కోర్కెలు నెరవేరుస్తూ నిత్యం వివిధ రూపాలలో దర్శనమిస్తున్నారు. ఉత్తరాంధ్రకి తలమానికంగా ఇటు ఆధ్యాత్మికంగా అటు పర్యాటకంగా కూడా వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఎన్నో దేశాల నుంచి వేలాదిగా తరలిరావడం ఆ ప్రాంత ప్రజలకి భక్తులకి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కోరు కున్న కోర్కెలను తీర్చే ఆపదమొక్కులవాడిగా ఈ స్వామి ఎన్నో ఆపదల నుంచి కాపాడుతున్నారని కోరిను కోర్కెలు వెంటనే తీరిపోతు న్నాయని ఉత్తరాంధ్రలో భక్తులందరూ కూడా అనుకున్నట్లే గత ఎన్నికల్లో స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అందరూ కూడా అసెంబ్లీలో పార్లమెంట్ కి విజయం సాధించడం అలాగే ఈ మధ్యకాలంలో అశోక్ గజపతిరాజు ఆయన ఆశీస్సులు తీసుకున్న మరుసటి రోజే గవర్నర్గా నియామకం అవ్వడం స్వామివారి దివ్య అనుగ్రహానికి ఇదో నిదర్శనం. అని వెళ్లిన ప్రతి ఒక్క భక్తుడికి చెప్పలేనంత ఆనందం మనోధైర్యం సిద్ధిస్తుందని అందరూ చెప్పుకుంటున్నారు. నేరుగా మేఘాలు మనుషులను తాకే ప్రాంతంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఆ వాతావరణానికి ప్రకృతికి పరవశించి పోవడమే కాకుండా తిరుపతి కన్నా మరింత ఎత్తులో ఎంతో కష్టానికి సమస్యలను తట్టుకొని దట్టమైన అరణ్యాలు దాటి అంత ఎత్తులో స్వామివారి క్షేత్రాన్ని తన స్వశక్తితో నిర్మించిన ఆ క్షేత్ర ధర్మకర్త కర్రి సముద్రారెడ్డిని వేనోళ్ల అభినందిస్తున్నారు. అంతేకాకుండా ప్రతిరోజు వెళ్తున్న వందలాది భక్తులకునిత్య అన్న ప్రసాద వితరణ ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు.

## సంక్షేమం అంటే దానం కాదు..

9వ పేజీ తరువాయి ..

వేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం అందరికీ అందించాం. లబ్ధిదారులకు సాయం అందే విషయంలో తలెత్తే చిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి. మెగా డీఎస్సీ ద్వారా యువతకు 16,347 ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పటికే 6 వేలకు పైగా పోలీసు విభాగంలో ఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో-3ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. దీనిపై ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి విజయవంతమైంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1న 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం చేస్తాం." అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ప్రాంతాల మధ్య పోటీ ఉండాలి... అభివృద్ధి పరుగులు పెట్టాలి

"అభివృద్ధిలో ఉత్తరాంధ్ర దూసుకెళ్తోంది. ఉత్తరాంధ్రతో రాయలసీమ పోటీ పడుతోంది. ఉత్తరాంధ్రలో ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయి. రాయలసీమలో లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ పరిశ్రమలు వస్తాయి. శ్రీసిటీతో పాటు తిరుపతి కేంద్రంగానూ పరిశ్రమలు వస్తున్నాయి. టూరిజం సర్క్యూట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక ఎకోసిస్టం ఏర్పాటు అవుతుంది. ఎంఎస్ఎం ఈలను కూడా ప్రోత్సహించేలా పాలసీలను తీసుకువచ్చాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. గ్రీన్ ట్యాక్స్‌ను రద్దు చేశాం. సీ-వీడ్ కల్చర్‌ను లాజికల్‌గా తీసుకెళ్తే పెద్దఎత్తున ఆర్థిక లబ్ది చేరే అవకాశం ఉంటుంది. బయో ఫ్యూయెల్ సహా వివిధ రకాలుగా సీ-వీడ్ వినియోగం పెరిగింది. అవసరమైతే దాని కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేద్దాం." అని సీఎం చెప్పారు.

## ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ రాక

9వ పేజీ తరువాయి ..

ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 3 గంటలకు హొటల్ రాడిసన్ బ్లూలో జరిగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మేట్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 5-20 గంట లకు కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుని గుంటూరు జిల్లా, తాడేపల్లి బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పర్యటించి బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

## అమెరికాలో ఉద్యోగం.. తెలుగు యువతికి ఉన్నత పదవి



విశాఖపట్నం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

విశాఖలో చదువుకుని, క్రీడల్లోనూ ప్రావీణ్యం సంపాదించిన ఓ యువతి, తన కుటుం బంతో సహా హైదరాబాద్‌లో స్థిరపడిరది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఇప్పుడు ఏకంగా అమెరి కాలో ఉద్యోగం సంపాదించి సాఫ్ట్‌వేర్ రంగాన్నే ఏలేస్తోంది. ఆమె పేరు 'ప్రణీత కోట్ల'. తెలుగు యువతి 'ప్రణీత కోట్ల'కు ఒక అద్భుత పదవి దక్కింది. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసీ) మహిళా విభాగ ఎన్‌ఆర్‌ఐ జాయింట్ సెక్రటరీగా ఆమె ఎంపికయ్యారు. ప్రణీత కోట్లకు ఇంటెలిజెంట్ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో దాదాపు 12 ఏళ్ల అనుభవం ఉంది. అంతేకాకుండా ఆమెను డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు కొత్త దారులు చూపించిన ట్రయిల్ బ్లేజర్ అనొచ్చు. ప్రస్తుతం 'ఈఆర్పీ స్మార్ట్ ల్యాబ్'లో ఆమె రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ డెవలపర్‌గా పని చేస్తూ, ఆయా కంపెనీలకు కోట్లాది రూపాయల్ని ఆదా చేస్తోంది. అంతేకాకుండా వ్యాపార విధానాల్ని పూర్తిగా మారుస్తూ పలు విప్లవాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్నారు.

## పరారీలో ఉన్న నిందితుని అరెస్టు
### ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్‌కు ప్రశంసలు



(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

మహారాణిపేట పరిధిలోని ఓ కేసులో పరారీలో ఉన్న నిందితుడిని ఎట్టకేలకు ఎమ్మార్ పేట పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. 2009లో క్రైమ్ నెంబర్ 223 కింద నిందితుడు అడపాక నవీన్ పై కేసు నమోదు అయింది. అయితే కేసు నమోదు అయినట్టు తెలుసుకున్న నిందితుడు అప్పటినుండి పరారీలో ఉన్నాడు. మొబైల్ ఫోన్ కూడా వాడకపోవటంతో నిందితుడు నవీన్ ను పట్టుకోవడం పోలీసులకు సవాల్ గా మారింది. ఈ నేపథ్యంలో నిందితుడు నవీన్ ను పట్టుకోవడం కోసం ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సోమవారం అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం కోర్టులో హాజరపరచగా న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించారు. ఎం ఆర్ పేట సిఐ దివాకర్ యాదవ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితున్ని అరెస్టు చేయడంలో ప్రతిభ కనపర్చిన ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ ను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రశంసించారు.

## ఘనంగా శ్రీ దుర్గమాంబ, శ్రీ కుంచుమాంబ అమ్మవార్ల మహోత్సవం



గాజువాక,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు పెద్ద అక్కిరెడ్డిపాలెంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాంబమ్మ, శ్రీ శ్రీ శ్రీ కుంచాంబమ్మ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ వేడుకలో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, శ్రీ శ్రీ శ్రీ దుర్గాంబమ్మ,శ్రీ శ్రీ శ్రీ కుంచాంబమ్మ అమ్మవార్ల ఘట్టాలును మోసి ఆశీర్వాదాలు పొందారు. గుడివాడ లతీష్ గ్రామ ప్రజలతో కలసి ఉత్సవాలలో పాల్గొని అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్యా యత్నం..! .. రక్షించిన టూ టౌన్ పోలీసులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని టూ టౌన్ పోలీసులు రక్షించారు.. వివరాల్లోకెళ్తే నగరంలో ఎంవీపి కాలనీలో నివాసముంటున్న భైరవపట్ల శ్రీరామ్ (41) హెచ్డిఎఫ్సి బ్యాంకులోని మేనేజర్ గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవ్వడంతో ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. సోమవారం ఉదయం సూర్యబాగ్ లోని ఉన్న హొటల్ శ్రీ రాఘవేంద్రలోని గది తీసుకొని పెస్టిసైడ్ టఫ్గర్ అనే పురుగుల మందు సేవించాడు. కాసేపటికి గది నుంచి పురుగుల మందు వాసన రావడంతో అక్కడి సిబ్బంది టూటౌన్ పోలీసులకు సమాచారం అందించగా, సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ కోల్లి సతీష్, కానిస్టేబుళ్లు నారాయణ, శివ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. శ్రీరామ్ గది తలుపు లోపలి నుంచి లాక్ చేసి ఉండటంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. అపార్మకస్థితిలోకి వెళ్లిన శ్రీరామ్ ను గది నుంచి బయటకు తీసి వెంటనే కేజీహెచ్ కు తరలించడంతో, ప్రాణాలతో బయటపడ్డాడు. శ్రీరామ్ ఆత్మహత్యయత్నంకి సంబంధించి ఓ లేఖ దొరికినట్లు పోలీసులు తెలిపారు. లేఖలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యయత్నంకి పాల్పడుతున్నట్లు శ్రీరామ్ పేర్కొన్నట్లు టూటౌన్ సీఐ ఎర్రం నాయుడు తెలిపారు. ఈ ఘటన విచారణ చేపడుతున్నట్టు సీఐ తెలిపారు.







